




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY — నవతరం తెలుగు దినపత్రిక








Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

Navabhoomi daily fallows..

హైదరాబాద్ | 11 సోమవారం | ఆగస్టు 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 327

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur




## లక్షలు కూడబెట్టి గుడికి దానం చేసిన యాచకురాలు..

- ఆరేళ్ల కష్టార్జిత ధనం రూ. 1.83 లక్షల విరాళం
- హనుమాన్ ఆలయ పునరుద్ధరణకు సమర్పణ

9



## 5 కాదు.. ఒక్క యుద్ధ విమానాన్ని కూడా కూల్చలేదు?

- భారత్ ప్రకటనపై ఖవాజా ఆసిఫ్ సంచలనం
- ఈ వాదనలపై నిలబడటానికి విమానాల జాబితాను పరిశీలించాలని సవాల్

9

# టాప్3 దిశగా భారత్

ప్రధాని మోదీ



- భారత ఆర్థిక వ్యవస్థను డెడ్ ఎకానమీ అంటూ అమెరికా
- అధ్యక్షుడు ట్రంప్ చేసిన విమర్శలకు ప్రధాని మోదీ
- దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా పురోగతి..ట్రంప్‌కు మోదీ కౌంటర్
- ఆపరేషన్ సిందూర్ విజయం వెనుక సాంకేతికత, మేకిన్ ఇండియా
- ప్రపంచంతో పోటీపడడమే కాదు..నాయకత్వం వహించాలి
- బెంగళూరు మెట్రో ఫేజ్-3కు శంకుస్థాపన..ఎల్లోలైన్ సేవలు
- 3వందేభారత్ రైళ్లు జాతికి అంకితంచేసిన ప్రధాని మోదీ

2

**బెంగళూరు-నవభూమిబ్యూరో**

భారత ఆర్థిక వ్యవస్థను 'డెడ్ ఎకానమీ' అంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన విమర్శలకు ప్రధాని మోదీ పరోక్షంగా స్పందించారు. ప్రపంచంలో టాప్-3 ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఎదిగే దిశగా భారత్ వేగంగా అడుగులు వేస్తోందని కౌంటర్ ఇచ్చారు. సంస్కరణ, పనితీరు, పరివర్తన అనే స్ఫూర్తి నుంచి ఈ వేగం వచ్చిందన్నారు. స్పష్టమైన ఉద్దేశం, నిజాయితీ ప్రయత్నాలతో ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. ఆదివారం బెంగళూరులో మెట్రో ఫేజ్-3 పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం బహిరంగ సభలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ విజయం వెనుక భారత సాంకేతిక పరిజ్ఞానం, మేక్ ఇన్ ఇండియా శక్తి దాగున్నాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రపంచం తొలిసారి సరికొత్త భారత్‌ను చూసిందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారత్ పోటీ పడటమే గాక నాయకత్వం కూడా వహించాలని ఆకాంక్షించారు. మన నగరాలు స్మార్ట్‌గా, వేగంగా, సమర్థంగా ఉన్నప్పుడు మాత్రమే మనం అభివృద్ధి చెందుతామని అన్నారు. 21వ శతాబ్దంలో నగర ప్రాజెక్టులు, నగరాల మౌలిక సదుపాయాలు అత్యంత అవసరమని అన్నారు. 11 ఏళ్ల క్రితం ఆర్థిక పరంగా దేశం పదోస్థానంలో ఉండేదని, ప్రస్తుతం నాలుగో స్థానానికి ఎదిగిందని అన్నారు.

2014 నాటికి మన దేశంలో ఐదు నగరాల్లో మాత్రమే మెట్రో రైల్వే సేవలు పరిమితంగా ఉండేవని మోదీ పేర్కొన్నారు. ఇప్పుడు 24 నగరాల్లో 1000 కిలో మీటర్లకు పైగా మెట్రో నెట్‌వర్క్ విస్తరించిందని చెప్పారు. “2014కు ముందు దేశంలో దాదాపు 20,000 కి.మీ. రైలు మార్గాన్ని విద్యుద్దీకరించారు. గత 11 సంవత్సరాల్లో ఎన్డీయే ప్రభుత్వంలో 40,000 కి.మీ.కు పైగా రైలు మార్గాన్ని విద్యుద్దీకరించాం. 2014 నాటికి దేశంలో 74 విమానాశ్రయాలు మాత్రమే ఉండేవి. ఇప్పుడు ఆ సంఖ్య 160కు పైగా పెరిగింది. జలమార్గాలను కూడా ఇదే రీతిలో అభివృద్ధి

# నేడు ఈసీ ఆఫీస్ ముట్టడి

- మళ్లీ మరింత వేడెక్కిన దేశ రాజకీయాలు
- ఎలక్టోరల్ రోల్స్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్
- సరిగా లేదని ఇండియా కూటమి ఆరోపణ
- ఈ మార్చ్‌లో పాల్గొంటున్న ఇండియా కూటమిలోని 25 పార్టీల ఎంపీలు
- కూటమి మార్చ్‌కు అనుమతివ్వని పోలీసులు

2



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

దేశ రాజకీయాల్లో మళ్లీ హీట్ పెరిగింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని, బీహార్‌లో జరుగుతున్న ఎలక్టోరల్ రోల్స్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సరిగా లేదని ఆరోపిస్తూ ఇండియా కూటమి భారీ ఆందోళనకు సిద్ధమైంది. ఈ సోమవారం (ఆగస్టు 11న) ఢిల్లీలోని పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం ఆఫీస్ వరకు 300 మందికి పైగా ఎంపీలు మార్చ్ చేయబోతున్నారు. కానీ, ఈ మార్చ్‌కు ఢిల్లీ పోలీసులు అనుమతి ఇవ్వలేదని చెబుతున్నారు.

**ఎందుకీ ఆందోళన?**

ఇండియా కూటమిలోని 25 పార్టీల ఎంపీలు ఈ మార్చ్‌లో పాల్గొననున్నారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, టీఎంసీ, డీఎంకే, ఆప్, లెఫ్ట్ పార్టీలు, ఆర్జేడీ, ఎన్సీపీ, శివసేన నేషనల్ కాన్ఫరెన్స్ వంటి పార్టీలు ఈ ర్యాలీలో ఉంటాయి. పార్లమెంట్ ఎంట్రెన్స్ నుంచి ఉదయం 11:30 గంటలకు ఈ మార్చ్ ప్రారంభం కానుంది. బీహార్‌లో ప్రక్రియను వ్యతిరేకిస్తూ ఓట్ల చోరీ ఆరోపణలను హైలైట్ చేయనున్నారు.

**అనుమతి లేదు కానీ**

అయితే, ఢిల్లీ పోలీసులు ఈ మార్చ్‌కు అనుమతి లేదన్నారు. ఒక సీనియర్ పోలీస్ అధికారి మాట్లాడుతూ, ఈ మార్చ్‌కు అధికారికంగా అనుమతి కోసం ఎలాంటి రిక్వెస్ట్ రాలేదని చెప్పారు. కానీ, ఇండియా కూటమి ఈ ఆందోళనను ఎలాగైనా చేయాలని ఫిక్స్ అయ్యింది.

ఆసక్తికరమైన విషయం ఏంటంటే, ఆప్ పార్టీ ఇటీవల ఇండియా కూటమి నుంచి బయటకు వచ్చినా, ఈ మార్చ్‌లో 12 మంది ఎంపీలతో పాల్గొంటోంది. టీఎంసీ ఎంపీ సాగరికా ఘోస్ మాట్లాడుతూ, ఇది విపక్షాల కార్యక్రమమని, ఆప్ కూడా రావాలని ఆశిస్తున్నామని చెప్పారు.

# మాట మార్చిన మల్లారెడ్డి

- నేను అలా అనలేదు.. మాజీ మంత్రి వివరణ
- బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని స్పష్టం
- టీడీపీ, బీజేపీ ఊహాగానాలకు తాళం
- వ్యాఖ్యల వెనుక రాజకీయ ఎత్తుగడ
- రాజకీయ భవిష్యత్తుపై ఇంకా అనిశ్చితి



2

**హైదరాబాద్-నవభూమి బ్యూరో**

సమావేశం ఏదైనా.. ఎక్కడా తడబడకుండా.. ఉన్నది ఉన్నట్లు చెప్తూ.. ప్రజల్లో తనదైన శైలిలో గుర్తింపు పొందిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తన రాజకీయ భవిష్యత్తుపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. శనివారం రాఖీ పండుగ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. తనకు 73 సంవత్సరాలు వచ్చాయని.. రాజకీయాల నుంచి తప్పుకోవాలని ఆలోచిస్తున్నానని చెప్పిన మల్లారెడ్డి, ఇప్పుడు మాట మార్చారు. ఆదివారం జవహర్‌నగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. తాను రాజకీయాలకు దూరంగా ఉంటానని అనలేదని స్పష్టం చేశారు. ఈ గందరగోళానికి కారణం ఏమిటనేది ఇప్పుడు అందరిలో ప్రశ్న?

మల్లారెడ్డి ప్రస్తుత వ్యాఖ్యలు ఇవి..తాను రాజకీయాలకు గుడ్‌బై చెబుతానని అనలేదని.. తన మిత్రుడితో జపాన్‌లో ఎలాగైతే ఉద్యోగాలకు రిటైర్మెంట్ ఉండదో, అలాగే రాజకీయాలకు కూడా రిటైర్మెంట్ ఉండదని మాత్రమే చెప్పానని మల్లారెడ్డి వివరణ ఇచ్చారు. చివర్లో తాను చెప్పిన మాట ఏదో అలా ఫ్లోలో వచ్చింది తప్ప.. కావాలని చెప్పింది కాదన్నారు. తాను ప్రస్తుతం బీఆర్ఎస్లోనే కొనసాగుతున్నానని.. ఇతర పార్టీలైన టీడీపీ లేదా బీజేపీలో చేరే ఆలోచన లేదని తేల్చి చెప్పారు. తన పూర్తి దృష్టి విద్యాసంస్థల స్థాపన, వాటి నిర్వహణపైనే ఉంటుందని ఆయన అన్నారు.

# వరద సమస్యకు శాశ్వత పరిష్కారం

- వరద సమస్యకు శాశ్వత పరిష్కారం
- ప్రత్యేక ట్రంక్ లైన్ ఏర్పాటు.. అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం
- హైదరాబాద్‌లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆకస్మిక పర్యటన
- బల్కంపేట, గంగుబాయి బస్తీ, మైత్రీవనం ప్రాంతాల్లో పరిశీలన
- హడావుడి లేకుండా సాదాసీదాగా వెళ్లిన సీఎం
- స్థానికుల్ని అడిగి సమస్యలు తెలుసుకుంటూ అక్కడికక్కడే ఆదేశాలు
- సీఎంతో మంత్రి తుమ్మల భేటీ.. వ్యవసాయ శాఖ అంశాలపై చర్చ

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

రాజధాని నగరంలోని బస్తీల్లో వరద సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రత్యేక ట్రంక్ లైన్ ఏర్పాటుచేసి ఈ సమస్యను పరిష్కరించాలని, అందుకు అవసరమైన ప్రణాళికలను వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇటీవలి భారీ వర్షాలకు నగరంలోని పలు కాలనీలు, ప్రాంతాల్లోకి వరద రావడం, ఇళ్లలోకి నీరు చేరిన నేపథ్యంలో.. ఆదివారం వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఆకస్మికంగా పర్యటించారు.

అమీర్‌పేట ప్రాంతంలోని మైత్రీవనం, గంగుబాయి బస్తీ, బౌద్ధనగర్, బల్కంపేటలోని బస్తీలను పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఇలంబర్తి, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో ముంపు సమస్య ఎన్నేళ్లుగా ఉంది, స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటనేది నేరుగా బస్తీవాసులను ఆరా తీశారు. కాగా, బల్కంపేట నుంచి వచ్చే వరద నీటి ప్రవాహానికి అడ్డుగా కొన్ని ఇళ్లను నిర్మించడం వల్ల సమస్య వస్తోందని అధికారులు సీఎం వివరించారు. ఎస్ఆర్‌నగర్ నుంచి బౌద్ధనగర్ వరకు ఉన్న డ్రైనేజీ కాలువను చూసి సీఎం ఆశ్చర్యం వ్యక్తం చేశారు కాలనీ రోడ్డు కంటే డ్రైనేజీ కాలువ ఎక్కువ ఎత్తులో ఉండటంతో ఇరుకుగా మారి వరద తీవ్రత పెరుగుతోందని గమనించి.. వెంటనే తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

గంగుబాయి బస్తీ కుంట ప్రాంతాన్ని సందర్శించిన సీఎం.. అక్కడి నాలా, డ్రైనేజీ వ్యవస్థలను పరిశీలించారు. ఇళ్లలోకి నీరు రాకుండా రెండు వైపులా గోడలాంటి నిర్మాణం ఏర్పాటు చేయడం వల్ల మధ్యలో నుంచి వరద నీరు వేగంగా రావడాన్ని గమనించారు. అక్కడి కుంటను కొంతమంది పూడ్చివేసి ఓ హాస్పిటల్ పార్కింగ్‌కు వినియోగిస్తున్నారని స్థానికులు సీఎంకు ఫిర్యాదు చేశారు. ఈ కారణంగానే వరదనీరు వెనక్కి వస్తూ బస్తీ మునిగిందని అధికారులు తెలిపారు. దీంతో పూర్వాపరాలను పరిశీలించి చర్యలు చేపట్టాలని

# ఇక రోజా వంతు!

- ఆడుదాం-ఆంధ్ర' స్కాంపై విజిలెన్స్ రిపోర్టు సిద్ధం
- ఆర్కే రోజా అరెస్టు ఊహాగానాలు ఉధృతం
- రూ.119 కోట్ల ఖర్చులో రూ.100 కోట్ల అవినీతి ఆరోపణ
- 45 రోజుల్లోనే కోట్ల వ్యయం - ప్రశ్నలు లేవనెత్తిన ప్రతిపక్షం
- రూ.400 కోట్ల స్కాం ఆరోపణ - కేటాయింపుల కంటే ఖర్చు ఎక్కువ?
- విజిలెన్స్ నివేదికపై ప్రభుత్వ తదుపరి చర్యలపై ఉత్కంఠ

2



**అమరావతి-నవభూమిబ్యూరో**

ఆడుదాం-ఆంధ్ర' రిపోర్టు రెడీ.. రోజా వంతు వచ్చేసిందా? మొత్తానికి మాజీ మంత్రి ఆర్కే రోజాకు వ్యతిరేకంగా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం పావులు కదుపుతోందన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.వైసీపీ నేతల అరెస్టుల పరంపరలో మరో మాజీ మంత్రి వంతు వచ్చిందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వైసీపీ ఫైర్ బ్రాండ్, ఆ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ మంత్రి ఆర్కే రోజా అరెస్టుకు రంగం సిద్ధమవుతోందని అంటున్నారు. 'ఆడుదాం-ఆంధ్ర' స్కాంలో రోజాను అరెస్టు చేసే అవకాశాలు ఉన్నట్లు ప్రభుత్వ వర్గాల సమాచారం ఆధారంగా తెలుస్తోంది. శాప్ చైర్మన్ రవినాయుడు ఫిర్యాదు మేరకు 'ఆడుదాం-ఆంధ్ర' స్కాంపై విచారణ జరిపిన విజిలెన్స్ అధికారులు నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించారని చెబుతున్నారు. నిధుల దుర్వినియోగాన్ని నిర్ధారించడంతో కేసు నమోదుకు ప్రభుత్వం ఆదేశించే అవకాశం ఉందని అంటున్నారు.

రూ. వంద కోట్ల అవినీతి? గత ప్రభుత్వంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం పేరిట సుమారు రూ.119 కోట్లు ఖర్చు చేశారు. ఇందులో దాదాపు రూ.100 కోట్ల మేర అవినీతి జరిగిందని ఫిర్యాదులు వచ్చాయి. విజయవాడకు చెందిన ఓ ప్రైవేటు వ్యక్తితోపాటు శాప్ చైర్మన్ రవినాయుడు కూడా ఇదే ఆరోపణలు చేయడంతో ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. విచారణకు ఆదేశించింది. దీనిపై విజిలెన్స్ అధికారులకు బాధ్యతలు అప్పగించడంతో వారు సుదీర్ఘ విచారణ జరిపి అవకతవకలు నిజమేనంటూ నివేదిక రెడీ చేసినట్లు చెబుతున్నారు. ఒకటి రెండు రోజుల్లో ఈ నివేదిక డీజీపీ ద్వారా ప్రభుత్వానికి అందివ్వనున్నారని అంటున్నారు. 45 రోజుల్లోనే కోట్ల ఖర్చు క్రీడా పోటీలకు సంబంధించి పరికరాల కొనుగోలు, ముగింపు ఉత్సవాల పేరిట భారీగా అవినీతి చేశారని విజిలెన్స్ అధికారులు గుర్తించినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో అప్పటి క్రీడా మంత్రిగా పనిచేసిన వైసీపీ ఫైర్ బ్రాండ్ రోజాపై అభియోగాలు మోపే అవకాశం ఉందంటున్నారు. కేవలం 45 రోజుల్లోనే రూ.119 కోట్లు ఖర్చు చేయడంపై ప్రభుత్వం, టీడీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో ఈ కుంభకోణంలో సుమారు 400 కోట్ల కుంభకోణం జరిగిందని కూడా ఆరోపిస్తున్నారు. అయితే రూ.119

# 'సృష్టి' కేసులో ఈడీ ఎంట్రీ

- మనీల్యాండరింగ్ కోణంలో దర్యాప్తునకు ఈడీ సిద్ధం
- సాక్ష్యాలకై ఇప్పటికే హైదరాబాద్ పోలీసులకు ఈడీ లేఖ
- డాక్టర్ నమ్రత చైల్డ్ ట్రాఫికింగ్ ద్వారా కోట్ల రూపాయలు సంపాదించిందన్న ఆరోపణలు
- విజయవాడలో 4గురు సభ్యులున్న గ్యాంగ్ అరెస్టు

2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**


హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చిన సృష్టి హాస్పిటల్ కేసు రోజురోజుకూ కొత్త మలుపులు తిరుగుతోంది. తాజాగా ఈ కేసులోకి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ప్రవేశించడం సంచలనంగా మారింది. మనీల్యాండ రింగ్ కోణంలో దర్యాప్తు



# హైదరాబాద్‌కు విపత్తు!

- మరోసారి వాతావరణ హెచ్చరిక
- 15 రోజులపాటు భారీ వర్షాల సూచన
- ముంపు సమస్యపై సీఎం రేవంత్ రెడ్డి అత్యవసర సమీక్ష
- హైడ్రా ఎమర్జెన్సీ వార్నింగ్ సిస్టమ్ -ముందస్తు అప్రమత్తం
- హెచ్చరికల కంటే శాశ్వత పరిష్కారాలే ముఖ్యం
- పౌరులకు సూచనలు - వర్షాల్లో జాగ్రత్తలు తప్పనిసరి

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

హైదరాబాద్‌కు మరో హెచ్చరిక ఈ అసాధారణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, వాతావరణ శాఖ మరోసారి హైదరాబాద్‌కి హెచ్చరిక జారీ చేసింది.

హైదరాబాద్ నగరం గత కొన్ని రోజులుగా భారీ వర్షాలతో తడిసిముద్దవుతోంది. పది రోజుల్లోనే మూడుసార్లు వంద మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదవడంతో నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రోడ్లన్నీ నదులను తలపిస్తుండగా, ట్రాఫిక్ నిలిచిపోవడం, వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడం వంటి సమస్యలతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ అసాధారణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, వాతావరణ శాఖ మరోసారి హైదరాబాద్‌కి హెచ్చరిక జారీ చేసింది. రాబోయే పదిహేను రోజుల పాటు కూడా భారీ వర్షాలు కురిసే

## జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డిపై

# చర్యలకు రంగం సిద్ధం..!

- తిరుమలలో రాజకీయాలు మాట్లాడవద్దంటూ టీటీడీ కీలక నిర్ణయం
- దీనిని అతిక్రమిస్తే చర్యలు తప్పవని టీటీడీ హెచ్చరిక
- అయితే టీటీడీ నిర్ణయాన్ని అతిక్రమించిన జగన్ మేనమామ, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి

2



**తిరుమల-నవభూమి:** తిరుమల అంటేనే పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రం. ఈ క్షేత్రంలో.. అది కూడా ఆ దేవదేవుడు శ్రీవేంకటేశ్వర స్వామి వారు కొలువైన ఆనంద నిలయం వెలుపల రాజకీయాలు, రీల్స్ వంటివి చేయవద్దంటూ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఇప్పటికే కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు అతిక్రమిస్తే చర్యలు తప్పవంటూ టీటీడీ క్లియర్‌కట్‌గా హెచ్చరించింది.

అయితే ఈ ఆదేశాలను వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత మేనమామ, ఆ పార్టీ నేత రవీంద్రనాథ్ రెడ్డి అతిక్రమించారు. ఆదివా రం ఉదయం శ్రీవారిని ఆయన దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల పలు రాజకీయ ఆరోప ణలు చేశారు. ఆయన చేసిన రాజకీయ ఆరోపణల వీడియోలు.. మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో తిరుమలలో ఆయన ఇలా చేయడం

## బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



**హైదరాబాద్-నవభూమి:**నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీలో చేరారు. ఆదివారం నాడు హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు బాలరాజుకు కాషాయ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. గువ్వలతో పాటు ఆయన అనుచరులు, నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు కూడా బీజేపీ సభ్యత్వం స్వీకరించారు.కొన్ని రోజుల క్రితం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినప్పటి నుంచి గువ్వల బాలరాజు ఏ పార్టీలో చేరతారనే దానిపై తీవ్రమైన చర్చ నడిచింది. గతంలో తనపై దాడి జరిగినప్పుడు పార్టీ నాయకత్వం అండగా నిలవలేదని, తనకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆయన బీఆర్ఎస్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ఆయన పార్టీని వీడగా, తాజాగా బీజేపీలో చేరడంతో ఊహాగానాలకు తెరపడింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, దేశవ్యాప్తంగా బీజేపీకి పెరుగుతున్న ఆదరణ చూసి గువ్వల బాలరాజు పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. తెలంగాణలో పార్టీ బలోపేతానికి ఆయన సేవలను పూర్తిగా వినియోగించుకుంటామని హామీ ఇచ్చారు.

## నవ వార్త




## ఇక రోజా వంతు!

**(1వపేజీ తరువాయి)**కోట్లు కేటాయిస్తే రూ.400 కోట్లు అవినీతి ఎలా జరిగిందని వైసీపీ ప్రశ్నిస్తోంది. దీనికి సమాధానంగా జిల్లా క్రీడా సంఘాల నుంచి ఖర్చుచేసిన మొత్తం కూడా ఈ స్కాం కిందకే వస్తుందని టీడీపీ చెబుతోంది. దీంతో విజిలెన్స్ నివేదికలో ఎంత మొత్తం అవినీతిని గుర్తించారనేది కూడా ఉత్కంఠ రేపుతోంది.

## జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డిపై చర్యలకు రంగం సిద్ధం..!

**(1వపేజీ తరువాయి)**ఏమిటంటూ రవీంద్రనాథ్ రెడ్డి వ్యవహార శైలిని పలువురు ప్రశ్నించారు.

ఈ మేరకు రవీంద్రనాథ్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలంటూ సోషల్ మీడియా వేదికగా టీటీడీ అధికారులను నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇదే అంశాన్ని టీటీడీ విజిలెన్స్ విభాగం పరిశీలిస్తోంది. కాగా, తిరుమలలో శ్రీవారి ఆలయ పవిత్రతను దృష్టిలో ఉంచుకుని.. ఎవ్వరూ రాజకీయ వ్యాఖ్యలు, రీల్స్ వంటివి చేయవద్దని ఇటీవల టీటీడీ బోర్డు సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అలాంటి వేళ.. మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి.. టీటీడీ నిర్ణయాన్ని అతిక్రమించారని విజిలెన్స్ విభాగం నిర్ణయించింది. ఆ క్రమంలో ఆయనపై చర్యలు తీసుకునే దిశగా విజిలెన్స్ విభాగం అడుగులు వేస్తోంది.

## తెలుగు రాష్ట్రాల్లో దంచికొడుతున్న వర్షాలు..

### జలాశయాలకు భారీగా వరద నీరు

**హైదరాబాద్-నవభూమి:** తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ తెలంగాణలలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జలాశయాలకు భారీగా వరద నీరు చేరుకుంది. వరద చేరుకోవడంతో పలు ప్రాజెక్టుల గేట్లు తెరిచారు. హిమాయత్ సాగర్, తుంగభద్ర డ్యామ్, శ్రీశైలం జలాశయాల్లో భారీగా వరద ప్రవహిస్తోంది. ఈ జలాశయాల దగ్గర ప్రస్తుత నీటి పరిస్థితి ఇలా ఉంది.

హిమాయత్ సాగర్‌కు వరద నీరు మళ్లీ పెరిగింది. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు హిమాయత్ సాగర్‌కు ఇన్‌ఫ్లో పెరిగింది. వరద నీరు పెరగడంతో రెండో గేట్‌ను మూడు ఫీట్ల మేర ఎత్తారు. ఇప్పటి వరకు ఒక్క గేటు మాత్రమే అధికారులు తెరిచి నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం రెండు గేట్ల ద్వారా 1400 క్యూసెక్కుల నీటిని అధికారులు మూసీలోకి వదులుతున్నారు. హిమాయత్ సాగర్ ఫుల్ ట్యాంక్ లెవెల్ చేరువలోకి నీటి మట్టం చేరుకుంది. ఫుల్ ట్యాంక్ లెవెల్ 1763.50 అడుగులు కాగా.. 1762.50 అడుగులకు నీటిమట్టం చేరుకుంది. హిమాయత్ సాగర్ ఇన్‌ఫ్లో 1,700 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 1,400 క్యూసెక్కులుగా ఉంది. మరోవైపు.. నంద్యాల జిల్లాలోని మిద్దూర్‌లో భారీ వర్షం కురిసింది. ఉధృతంగా వాగు ప్రవహిస్తోంది. నందికొట్కూరు నుంచి నంద్యాలకు మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. శ్రీశైలం జలాశయానికి భారీ వరద కొనసాగుతోంది. కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాలల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.

## టర్కీని వణికించిన భూకంపం.. పలు భవనాలు నేలమట్టం..

**ఇస్తాంబుల్-నవభూమి:**టర్కీ ని మరోసారి భూకంపం వణికించింది. ఆదివారం సాయంత్రం బలికెసిర్ ప్రావిన్సులో భూప్రంకపనలు సంభవించాయి. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 6.1గా నమోదైంది. బలికెసిర్ ప్రావిన్సులో భూకంపం సంభవించిన సమయంలో 200 కిలోమీటర్ల దూరంలోని ఇస్తాంబుల్‌లో కూడా భూమి కంపించింది. దీంతో ప్రజలందరూ భయాందోళనలకు గురయ్యారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరుగులు పెట్టారు భూకంపం ధాటికి సిందిర్గి పట్టణంలో దాదాపు 16 భవనాలు నేలమట్టం అయ్యాయి. శిథిలాల కింద చిక్కుకుని 29 మంది తీవ్రంగా గాయపడగా, ఓ యువతి ప్రాణాలు కోల్పోయింది. అధికారులు ప్రస్తుతం శిథిలాలను తొలిగించే పనిలో నిమగ్నమయ్యారు. టర్కీ తరచుగా భూకంపాలకు గురవుతుంటుంది. 2023లో సంభవించిన భారీ భూకంపం కారణంగా దాదాపు 53 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ భూకంపం ధాటికి పురాతన నగరం ఆంటియోక్ సర్వనాశనమైంది.

## పనీర్ కర్రీలో చికెన్ ముక్క..

**చౌబేపూర్-నవభూమి:**గత కొన్నేళ్లుగా చోటు చేసుకుంటున్న సంఘటనలు చూస్తుంటే హెూటల్ ఫుడ్ తినాలన్న కోరికే చచ్చిపోతోంది. హెూటల్ ఆహారంలో పురుగులు, బల్లులు, ఎలుకలు బయటపడ్డ సంఘటనలు చాలానే ఉన్నాయి. తాజాగా, ఉత్తర ప్రదేశ్, చౌబేపూర్‌లోని ఓ హెూటల్‌లో భోజనం చేస్తున్న కస్టమర్‌కు షాక్ తగలింది. అతడు తింటున్న పరాటాలో ఏకంగా బల్లి బయటపడింది. ఈ సంఘటన మరువక ముందే ఉత్తర ప్రదేశ్‌లో మరో సంఘటన చోటుచేసుకుంది. ఈ సారి వెజ్ కర్రీలో చికెన్ ముక్క బయటపడింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. సదర్ కోత్వాలీ ఏరియాలోని మగర్‌వారాకు చెందిన ధీరజ్ స్థానికంగా ఉండే శివాలయంలో నిత్యం సేవలు చేస్తూ ఉన్నాడు. శనివారం అతడు ఆన్‌లైన్ ద్వారా ఓ రెస్టారెంట్ నుంచి పనీర్ కర్రీ, రోటీలు ఆర్డర్ పెట్టాడు. వాటిని తింటున్న అతడికి ఊహించని షాక్ తగిలింది. పనీర్ కర్రీలో చికెన్ ముక్క బయటపడింది. అతడు దాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. పార్సిల్ తన దగ్గరకు వచ్చే సమయానికి ఓపెన్ చేసి ఉందని అన్నాడు.కర్రీ తింటూ ఉండగా మాంసం రావటంతో షాక్ అయ్యానని చెప్పాడు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు వెళ్లింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇక, ధీరజ్ పోస్టు చేసిన వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోపై స్పందిస్తున్న నెటిజన్లు.. 'ఇంకా నయం ఏ ఎలకో.. బల్లోరాలేదు. ఈ హెూటల్ వాళ్లకు కొంచెం కూడా పరిశుభ్రత గురించి తెలియదు. దారుణంగా వంటలు చేస్తారు' అంటూ కామెంట్లు చేస్తున్నారు.

## స్థల వివాదం.. స్టార్ హీరో సమాధి తొలగింపు..

**బెంగళూరు-నవభూమి:** దివంగత స్టార్ హీరో విష్ణువర్ధన్ సమాధి తొలగింపు ఘటన కన్నడ నాట సంచలనానికి తెరతీసింది. స్థలం గొడవ నేపథ్యంలో విష్ణువర్ధన్ సమాధి తొలగించడాన్ని సినీ ప్రముఖులతో పాటు సామాన్య జనం కూడా తప్పుబడుతున్నారు. ఇంతకీ సంగతేంటంటే.. విష్ణువర్ధన్ సమాధి నిర్మించిన స్థలం ప్రముఖ కన్నడ నటుడు బాలకృష్ణది. ఆయన ఆ స్థలాన్ని ప్రభుత్వం నుంచి ఉచితంగా పొందారు. దాదాపు 50 ఏళ్ల క్రితం బాలకృష్ణ స్టూడియో కట్టడానికి స్థలం కావాలని ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేశారు.ప్రభుత్వం బెంగళూరులో 20 ఎకరాల భూమిని కేటాయించింది. ఆ 20 ఎకరాల్లో ఆయన 'అభిమాన్ స్టూడియో' కట్టారు. ప్రస్తుతం ఆ 20 ఎకరాల్లో పది ఎకరాలు మాత్రమే మిగిలి ఉంది. 2009 డిసెంబర్ 30వ తేదీన విష్ణువర్ధన్ చనిపోయారు.

# టాప్3 దిశగా భారత్

**(1వపేజీ తరువాయి)**చేశాం. 2014 నాటికి కేవలం 3 జాతీయ జలమార్గాలు పనిచేస్తుండగా, ఇప్పుడు ఈ సంఖ్య 30కి పెరిగింది" అని మోదీ వివరించారు.

**3 వందే భారత్ రైళ్లు ప్రారంభం**

ఒకరోజు బెంగళూరు పర్యటనలో భాగంగా మూడు వందేభారత్ రైళ్లతో పాటు ఎల్లోలైన్ మెట్రో సేవలను మోదీ జాతికి అంకితం చేశారు. బెంగళూరు నుంచి బెళగావి నగరానికి వందేభారత్ రైలుకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఇదే వేదికగా అమృత్‌సర్ నుంచి మాతా వైష్ణోదేవికత్రాకు, నాగ్‌పూర్ నుంచి పుణెకు వందేభారత్ రైళ్లను వర్చువల్‌గా ప్రారంభించారు. బెంగళూరు నగరానికి తలమానికంగా ప్రధానంగా ఐటీ కంపెనీలు, పారిశ్రామికవాడలకు అనుబంధమైన ఆర్‌వీరోడ్డు-బొమ్మసంద్ర మధ్య ఎల్లోలైన్ మెట్రో సేవలను ప్రధాని ప్రారంభించారు. ఎలక్ట్రానిక్ సిటీలో మెట్రో ఫేజ్-3 జేపీనగర్ 4వ స్టేజ్ నుంచి కనకపుర అవుటర్ రింగ్ రోడ్డు దాకా, మాగడి రోడ్డు హెుసహళ్లి నుంచి కడబగెరె దాకా 44.65 కిలోమీటర్ల మెట్రో నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.

**మెట్రోకు 87% రాష్ట్ర నిధులే: సిద్దరామయ్య**

మెట్రో ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం 87.37% ఖర్చు చేస్తుండగా కేంద్రం వాటా 12.63% మాత్రమేనని కర్ణాటక సీఎం సిద్దరామయ్య తెలిపారు. ఎలక్ట్రానిక్ సిటీలో జరిగిన సమావేశంలో ప్రధాని సమక్షంలోనే ముఖ్యమంత్రి మెట్రో ప్రాజెక్టులకు రాష్ట్ర వాటా పెరుగుతోందని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిష్పత్తిలో ఖర్చు చేయాల్సి ఉందని, 12 శాతం మాత్రమే కేంద్రం భరిస్తోందని అన్నారు. ఈ సమావేశంలో కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 2014కు ముందు కర్ణాటకకు రైల్వే బడ్జెట్‌లో రూ.835 కోట్లు మాత్రమే కేటాయించారని, మోదీ ప్రధాని అయ్యాక ప్రస్తుతం 7500 కోట్లకు పెంచారని తెలిపారు. మరోవైపు, వేగంగా అభివృద్ధి చెందుతున్న బెంగళూరు ప్రగతికి ప్రత్యేక గ్రాంటు ఇవ్వాలని మోదీని, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కోరారు. బెంగళూరులో నీటి సరఫరా, చెత్త సేకరణ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రూ.1.5 లక్షల కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో అత్యధికంగా పన్నులు చెల్లించే రాష్ట్రాల్లో కర్ణాటక రెండో స్థానంలో ఉందని, కేంద్ర ఖజానాకు సుమారు 4.5 లక్షల కోట్లు సమకూరుస్తోందని వివరించారు.

**ఎల్లరిగూ నమస్కార: మోదీ**

ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారిగా బెంగళూరుకు వచ్చానని మోదీ అన్నారు. కన్నడిగులను ఆకట్టుకునేలా కన్నడ భాషలో 'ఎల్లరిగూ నమస్కార' (అందరికీ నమస్కారం) అంటూ ప్రసంగం ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్‌లో బెంగళూరు, ఇక్కడి యువత కీలక పాత్ర పోషించారని అన్నారు. దేశంలో ఐటీ, రక్షణ రంగాల్లో స్వావలంబన సాధించడంలో బెంగళూరు పాత్ర కీలకమని కొనియాడారు. ప్రపంచ ఐటీ రంగంలో బెంగళూరుది ప్రత్యేక స్థానమని అన్నారు.

ప్రస్తుతం బెంగళూరు దేశంలో అతి పెద్ద మెట్రో సంచారం గల రెండో నగరమని అన్నారు. ప్రధాని మోదీ నగరంలోని జయనగర్ రాగిగుడ్డ స్టేషన్ నుంచి ఎలక్ట్రానిక్ సిటీ దాకా మెట్రోలో ప్రయాణించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, కార్మికులు, మెట్రో అధికారులతో ముచ్చటించారు.

# హైదరాబాద్‌కు విపత్తు!

**(1వపేజీ తరువాయి)**అవకాశం ఉందని నివేదించింది. దీంతో పౌరులు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమీక్ష వరదల పరిస్థితిని సమీక్షించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. జీహెచ్ఎంసీ అధికారులతో పాటు ఉన్నతాధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. నగరంలో ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు, డ్రైనేజ్ వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్దేందుకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా నీటి నిల్వ సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి, యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హైడ్రా హెచ్చరిక వ్యవస్థ ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న హైడ్రా ఎమర్జెన్సీ వార్నింగ్ సిస్టమ్ ద్వారా భారీ వర్షాలు కురిసే ముందు పౌరులకు ఫోన్ల ద్వారా హెచ్చరిక సందేశాలు పంపబడుతున్నాయి. ఇది ప్రజలను అప్రమత్తం చేయడంలో సహాయపడుతున్నప్పటికీ, ఈ తరహా సమస్యలకు కేవలం హెచ్చరికలు సరిపోవని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సమర్థవంతమైన డ్రైనేజ్, నీటి నిర్వహణ వ్యవస్థలు లేకపోతే నగరానికి శాశ్వత పరిష్కారం దొరకదని వారు సూచిస్తున్నారు. పౌరులకు సూచనలు వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండటం అత్యవసరం. అధికారులు పౌరుల కోసం కొన్ని సూచనలను జారీ చేశారు. భారీ వర్షాలు కురుస్తున్నప్పుడు అనవసరంగా బయటకు వెళ్లడం మానుకోండి. నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న రోడ్లు, అండర్‌పాస్‌ల గుండా ప్రయాణించకండి. పాత భవనాలు, శిథిలమైన గోడలకు దూరంగా ఉండండి. నీరు నిలిచి ఉన్న ప్రాంతాల్లో జాగ్రత్తగా నడవండి. ప్రభుత్వం మరియు స్థానిక అధికారుల నుండి వచ్చే హెచ్చరికలు మరియు సూచనలను తప్పక పాటించండి. హైదరాబాద్ నగరం ఈ సవాళ్లను ఎలా ఎదుర్కొంటుందో, ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి. ప్రస్తుతం ప్రజలందరూ సురక్షితంగా ఉండటం, తగు జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం.

# తెలంగాణలో భారీ వర్షాలు

- హైదరాబాద్‌లో ముంపు ప్రాంతాల పర్యటన చేసిన సీఎం
- మైత్రివనం, బల్కంపేట, గంగుబాయి బస్తీల్లో సీఎం పర్యటన
- జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు అలర్ట్ మోడ్‌లో
- 7 జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ
- 40 కిమీ వేగంతో ఈదురు గాలులు, భారీ వర్షాల హెచ్చరిక
- ప్రజలకు అధికారుల సూచనలు- బయటకు రాకుండా పమత్తంగా ఉండాలి
- 13న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం
- రాష్ట్రవ్యాప్తంగా రైతులకు వర్షాల ఇబ్బందులు, పిడుగుల ప్రమాద సూచనలు





**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఏర్పడిన పరిస్థితిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. శనివారం.. ఆయన హైదరాబాద్‌లోని పలు ముంపు ప్రాంతాల్లో ఆకస్మిక పర్యటన చేశారు. మైత్రివనం, బల్కంపేట, అమీర్‌పేటలోని గంగుబాయి బస్తీ వంటి ప్రాంతాల్లో నీట మునిగిన కాలనీలను సందర్శించి, ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు.

**వర్షాలు, ట్రాఫిక్ సమస్యలు, ఎల్లో అలర్ట్..**

గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల హైదరాబాద్ నగరంలో చాలా ప్రాంతాలు నీట మునిగాయి. మాదాపూర్, ఉప్పల్, రామంతాపూర్, బోడుప్పల్, పీర్జాదిగూడ, కుత్బుల్లాపూర్ వంటి ప్రాంతాల్లో వర్షం తీవ్రంగా కురిసింది. దీంతో రోడ్లపై నీరు నిలిచిపోయి, వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్ పోలీసులు పలుచోట్ల ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టారు. నగరంలో కారు మబ్బులు కమ్ముకోవడంతో మరో భారీ వర్షం పడటం ఖాయమని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.

**ప్రజలకు సూచనలు, వాతావరణ హెచ్చరికలు..**

వాతావరణ శాఖ సూచనల ప్రకారం.. తెలంగాణలోని 7 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేయబడింది. ఈ ప్రాంతాల్లో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీయడంతో పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మరో గంటలో హైదరాబాద్ నగరంలోనూ వర్షం కురిసే అవకాశం ఉందని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. అత్యవసర పనులు ఉంటే తప్ప ప్రజలు బయటకు రావద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షం కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడవచ్చని, కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు తెలిపారు. ఈ నెల 13న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, దీని వల్ల వర్షాలు కొనసాగవచ్చని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఒక్క హైదరాబాద్‌లోనే కాకుండా.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కూడా వర్షాలు కురుస్తున్నాయి.

రైతన్నలు నాట్లు వేసే పనుల్లో ఉండగా.. ఇబ్బందులకు గురవుతున్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయన్న నేపథ్యంలో అధికారులు కీలక హెచ్చరికలు జారీ చేశారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని రైతులకు సూచించారు. ఎల్లో అలర్ట్ జారీ చేసిన జిల్లాల విషయానికి వస్తే.. ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ములుగు, భద్రాద్రి జిల్లాలు ఉన్నాయి.

# నిండుగర్భిణికి నరకయాతన..

**నారాయణఖేడ్-నవభూమి:** తరాలు మారినా తండాల పరిస్థితి మారలేదనేది మరోసారి రుజువైంది. స్వాతంత్ర్యం సిద్ధించి 78 ఏండ్లు గడుస్తున్నా ఇంకా అంబులెన్స్‌లు సైతం చేరుకోని ఆవాసాలు అత్యవసర పరిస్థితుల్లో ఆపసోపాలు పడుతున్న దైన్యం సంగారెడ్డి జిల్లా నాగల్‌గిద్ద మండలంలో వెలుగుచూసింది. పురిటినొప్పులతో బాధపడుతున్న మహిళను భర్త త న వీపుపై రెండు కిలోమీటర్ల వరకు మోసుకెళ్లిన ఘటన అభివృద్ధి మంత్రం జపించే పాలకుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనంగా మారింది.

పూర్తి వివరాలిలా ఉన్నాయి. నాగల్‌గిద్ద మండలం మూనా తండాకు చెందిన కౌసల్యాబాయికి ఆదివారం పురిటినొప్పులు వచ్చాయి. అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చినప్పటికీ మూనా తండాకు సరైన దారి లేకపోవడంతో అంబులెన్స్ రెండు కిలోమీటర్ల దూరంలో ఆగిపోయిం ది. ఓవైపు వర్షం.. మరోవైపు తండా పొలిమేరలో వాగు ప్రవాహం.. దిక్కుతోచని పరిస్థితిలో చేసేదేమీ లేక కౌసల్యాబాయి భర్త వాసుదేవ్ ఆమెను తన వీపుపై మోసుకుంటూ రెండు కిలోమీటర్ల వరకు వెళ్లాడు. అప్పటికే పురిటి నొప్పులు అధికం కావడంతో అంబులెన్స్ వద్దకు చేరుకోకముందే మార్గమధ్యలోనే ఆడ శిశువుకు జన్మనిచ్చింది. అనంతరం సిబ్బందితో పాటు ఆశ కార్యకర్త ఆమెకు అంబులెన్స్‌లో చికిత్స అం దిస్తూ కరస్‌గుత్తి పీహెచ్‌సీకి తరలించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం మూనా తం డాకు బీటీరోడ్డుకు నిధులు మంజూరు చేసి టెండర్ ప్రక్రియ పూర్తి చేసింది. ప్రభుత్వం మారడంతో మూనా తండావాసుల కష్టాలు అలాగే మిగిలిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు కావస్తున్నా పనులు ముందుకు సాగకపోవడంపై తండావాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మూనా తండావాసుల దుస్థితికి ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మూనా తండాకు బీటీరోడ్డు మంజూరు చేయడంతోపాటు టెండర్ ప్రక్రియ పూర్తి చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా పనులు ప్రారంభించకపోవడం వెనుక ఆంతర్యమేమిటి? ఈ ప్రభుత్వంపై కాంట్రాక్టర్‌కు నమ్మకం లేక పనులు చేపట్టడం లేదా? ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి నిర్లక్ష్యం మూలంగా ఓ గర్భిణికి ఈ దుస్థితి ఏర్పడింది.

## మాట మార్చిన మల్లారెడ్డి

**(1వపేజీ తరువాయి)** అయితే.. శనివారం చెప్పిన "మూడేళ్లు రాజకీయాల్లో ఉంటా, ఆ తర్వాత రాజకీయమే వద్దనుకుంటున్నా" అనే వ్యాఖ్యలకు, నేడు చెప్పిన మాటలకు చాలా వ్యత్యాసం ఉంది.

**వ్యాఖ్యల వెనుక ఉన్న కారణాలు..!**

మల్లారెడ్డి ఇలా మాట మార్చడానికి రాజకీయ వర్గాల్లో పలు కారణాలు వినిపిస్తున్నాయి. మల్లారెడ్డి లాంటి బలమైన ప్రజా నాయకుడు పార్టీ నుంచి తప్పుకుంటానని ప్రకటించడం బీఆర్ఎస్‌కు ఇబ్బందికరమైన పరిస్థితి. దీనివల్ల ఆయనపై పార్టీ అధిష్ఠానం నుంచి ఒత్తిడి వచ్చి ఉంటుందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. తన విద్యా సంస్థలకు సంబంధించిన వ్యాపారాలు సజావుగా కొనసాగడానికి, భవిష్యత్తులో కూడా రాజకీయంగా పట్టు కోల్పోకుండా ఉండేందుకు ఆయన ఈ మాట మార్చి ఉండవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.ఇతర పార్టీల్లో చేరనున్నట్లు వస్తున్న ఊహాగానాలను కట్టడి చేయడానికి, ప్రస్తుతానికి బీఆర్ఎస్‌లో తన స్థానం పదిలం చేసుకోవడానికి ఇది ఒక రాజకీయ ఎత్తుగడ కూడా కావచ్చని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి.. మల్లారెడ్డి వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో గందరగోళానికి దారితీశాయి. ఆయన నిజంగానే రాజకీయాల నుంచి వైదొలుగుతారా లేక కొనసాగుతారా అనేది చూడాలి.

## 'సృష్టి' కేసులో ఈడీ ఎంట్రీ

**(1వపేజీ తరువాయి)** చేపట్టేందుకు ఈడీ సిద్ధమవ్వగా, ఇప్పటికే హైదరాబాద్ పోలీసులకు లేఖ రాసి కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు, సాక్ష్యాలు అందించాలని కోరింది. 8 రాష్ట్రాల్లో కార్యకలాపాలు దర్యాప్తు ప్రారంభ దశలోనే సృష్టి హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ నమ్రత కార్యకలాపాలు కేవలం తెలంగాణ లేదా ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాలేదని బయటపడింది. దేశ వ్యాప్తంగా 8 రాష్ట్రాల్లో ఆమెకు సంబంధాలు, హాస్పిటల్ నెట్‌వర్క్, బ్రాంచ్‌లు లేదా అనుబంధ సంస్థలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీటిలో కొన్ని హాస్పిటల్స్ లేదా క్లినిక్స్ పేరుతో పనిచేసినా, అసలు లక్ష్యం చైల్డ్ ట్రాఫికింగ్ , అక్రమ దత్తతల ద్వారా డబ్బులు సంపాదించడం అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. -చైల్డ్ ట్రాఫికింగ్ ఆరోపణలు తాజాగా వెలుగులోకి వచ్చిన సమాచారం ప్రకారం.. డాక్టర్ నమ్రత చైల్డ్ ట్రాఫికింగ్ ద్వారా కోట్ల రూపాయలు సంపాదించిందన్న ఆరోపణలు ఉన్నాయి. అక్రమంగా జన్మించిన లేదా తల్లిదండ్రులు వదిలేసిన నవజాత శిశువులను గ్యాంగ్‌ల ద్వారా అమ్మడం, అవి దత్తత పేరుతో ప్రైవేట్‌గా ట్రాన్సాక్షన్లు జరపడం వంటి చర్యల్లో పాలుపంచుకున్నట్లు అనుమానిస్తున్నారు. -విజయవాడ గ్యాంగ్ అరెస్టు - లింక్‌లు బహిర్గతం కొన్నిరోజుల క్రితం విజయవాడ పోలీసులు ఒక పెద్ద ఆపరేషన్‌లో నవజాత శిశువును అమ్మే ప్రయత్నంలో ఉన్న గ్యాంగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ గ్యాంగ్‌లో అజితిసింగ్ నగర్ ప్రాంతానికి చెందిన ముగ్గురు మహిళలు ఉన్నారు. విచారణలో ఈ గ్యాంగ్ హైదరాబాద్ నుంచే పనిచేసిందని పోలీసులు గుర్తించారు. విజయవాడలో ఇలాంటి మూడు నుండి నాలుగు గ్యాంగ్‌లు చురుకుగా ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. ఈ గ్యాంగ్‌లకు సృష్టి హాస్పిటల్‌తో సంబంధాలున్నాయన్న అనుమానాలు మరింత బలపడుతున్నాయి. -హైదరాబాద్-విజయవాడ కనెక్షన్ సాక్ష్యాల ప్రకారం, ఆ గ్యాంగ్ సభ్యులు పలు సార్లు సృష్టి హాస్పిటల్ హైదరాబాద్ ఆఫీస్ , విజయవాడ బ్రాంచ్‌లకు వెళ్లినట్లు రికార్డులు చూపుతున్నాయి. ఈ సందర్శనల వెనుక ఉన్న ఉద్దేశ్యం, ఆ గ్యాంగ్ ద్వారా ఎన్ని శిశువులు అమ్ముడయ్యాయన్న అంశంపై ఈడీ, పోలీసులు సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు.

## వరద సమస్యకు శాశ్వత

**(1వపేజీ తరువాయి)**హైడ్రా కమిషనర్‌కు ముఖ్యమంత్రి సూచించారు. అనంతరం మైత్రీవనం వద్ద పరిస్థితిని పరిశీలించారు.

ప్యాచ్‌వర్క్ చేయడం వల్ల సమస్య పరిష్కారం కాదని, శాశ్వత పరిష్కారం కింద మొత్తం రీ డిజైన్ చేసి నీరు బయటకు వెళ్లటానికి ఏర్పాటు చేయాలని హైడ్రా కమిషనర్‌తో అన్నారు. బౌద్ధనగర్‌లో పర్యటిస్తున్న సమయంలో అక్కడ కనిపించిన జశ్వంత్ అనే బాలుడిని సీఎం పిలిచారు. కాలనీలో వరద పరిస్థితిపై అతణ్ని అడిగి ఆరా తీశారు. బాలుడి వివరాలు అడగ్గా.. తాను ఏడో తరగతి చదువుతున్నానని, ఇంట్లోకి వరదనీరు రావడంతో పుస్తకాలు తడిసిపోయాయని చెప్పాడు. దీంతో భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి రాకుండా చర్యలు చేపడతామని సీఎం హామీ ఇచ్చారు. కొంతమంది బస్తీవాసులు తమ సమస్యలను విన్నవించగా శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. ఈ సందర్భంగా ఓ మహిళ సీఎం రేవంత్‌కు రాఖీ కట్టారు. పర్యటనలో పలువురు జీహెచ్ఎంసీ కార్మికులతో ముఖ్యమంత్రి మాట్లాడారు.

**హడావుడి లేకుండా సీఎం పర్యటన**

సీఎం రేవంత్‌రెడ్డి అమీర్‌పేటలోని బస్తీల్లో ఎలాంటి హడావుడి, ముందస్తు సమాచారం కూడా లేకుండానే పర్యటించారు. పోలీసులు భారీ బందోబస్తు కూడా ఏర్పాటు చేయలేదు. సీఎం వెంట మంత్రులు, ఎమ్మెల్యేలు, రాజకీయ నేతలు ఎవరూ లేరు. స్థానిక బీజేపీ కార్పొరేటర్ కేతినేని సరళ ఒక్కరే సీఎం వెంట ఉండి సమస్యలను వివరించారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆదివారం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో భేటీ అయ్యారు. వ్యవసాయశాఖకు సంబంధించిన అంశాలు, శాఖ పురోగతి, సంక్షేమ పథకాలతోపాటు శాఖాపరమైన సమస్యలను కూడా సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తుమ్మల తీసుకెళ్లారు. వ్యవసాయ శాఖపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి అన్ని అంశాలపై సమగ్రంగా చర్చిద్దామని ముఖ్యమంత్రి చెప్పినట్లు సమాచారం. సిద్దిపేటలో పామాయిల్ పరిశ్రమ నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని, అనువైన తేదీని ఇవ్వాలని సీఎంను మంత్రి తుమ్మల కోరారు. దీంతోఈ నెలాఖరులో ప్రారంభోత్సవం చేద్దామని సీఎం హామీ ఇచ్చినట్లు తెలిసింది. సిద్దిపేటలో రిఫైన్డ్ ఆయిల్ యూనిట్ ఏర్పాటు అంశంపైనా చర్చ జరిగింది. ఇక ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఇన్‌చార్జి మంత్రిగా వ్యవహరిస్తున్న తుమ్మల ఆ జిల్లాకు సంబంధించిన అంశాలను కూడా సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

## రాహుల్ గాంధీ ఆరోపణలు

**(1వపేజీ తరువాయి)**లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ ఈ ఆరోపణలకు ముందుండి నడుస్తున్నారు. 2024 ఎన్నికల్లో కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ నియోజకవర్గంలోని మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో దాదాపు 1,00,250 ఓట్లు చోరీ అయ్యాయని ఆయన ఆరోపించారు. ఐదు రకాల మానిపులేషన్ ద్వారా ఈ చోరీ జరిగిందని చెప్పారు. అయితే, ఎన్నికల సంఘం ఈ ఆరోపణలను తప్పు అని కొట్టిపారేసింది. రాహుల్ ఈ ఆరోపణలకు సంబంధించిన డేటాను సమర్పించాలని ఈసీ కోరింది.కాంగ్రెస్ ఒక వెబ్ పోర్టల్‌ను కూడా లాంచ్ చేసింది. ఈ పోర్టల్ ద్వారా ప్రజలు తమ సపో ర్ట్‌ను రిజిస్టర్ చేసుకోవచ్చు. ఎన్నికల సంఘం నుంచి పారదర్శకతను డిమాండ్ చేయవచ్చు. రాహుల్ గాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ ఓటు చోరీ అనేది ఒక మనిషి, ఒక ఓటు అనే పునాది భావనపై దాడి. స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలకు ఓటర్ రోల్ తప్పనిసరి. డిజిటల్ ఓటర్ రోల్స్‌ను విడుదల చేయాలని, ప్రజలు, పార్టీలు వాటిని ఆడిట్ చేసేలా ఈసీ పారదర్శకంగా ఉండాలని మా డిమాండ్ అని పేర్కొన్నారు.

## భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు



శ్రీనగర్-నవభూమి: జమ్మూకశ్మీర్‌లోని కిష్టావర్ జిల్లాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. భారత భద్రతా బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. కిష్టావర్ జిల్లా దూల్ ఏరియాలో ఉగ్రవాదులు సంచరిస్తున్నట్లు బలగాలకు పక్కా సమాచారం అందింది. ఉగ్రవాదుల కదలికలపై నిఘా పెట్టిన భద్రతా బలగాలు.. ఆ ఏరియాలో కూంబింగ్ నిర్వహించాయి.



బలగాల కూంబింగ్‌ను పసిగట్టిన ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో అప్రమత్తమైన భద్రతా బలగాలు కూడా కాల్పులు జరిపాయి. బలగాలు, ఉగ్రవాదుల మధ్య భీకరమైన ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఇద్దరు ఉగ్రవాదులు తలదాచుకున్నట్లు బలగాలు అనుమానిస్తున్నాయి. ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు తమ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు ఆర్మీ అధికారులు పేర్కొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్
సోమవారం
11 । ఆగస్టు । 2025

## ఇస్లామ్‌పూర్ ఇకపై ఇషావర్‌పూర్.. మరో ఊరికీ మారిన పేరు




ముంబై- నవభూమి: బీజేపీ పాలిత మహారాష్ట్రలో మరో మారు ఊర్ల పేర్లు మారనున్నాయి. ఇప్పటికే ఔరంగాబాద్‌ను ఛత్రపతి శంభాజీ నగర్‌గా, ఉస్మానాబాద్‌ను ధారాశివ్‌గా మార్చిన ప్రభుత్వం తాజాగా మరో రెండు గ్రామాల పేర్లను మార్చాలని నిర్ణయించింది. ఇందులో సాంగ్లీ జిల్లాలోని ఇస్లామ్‌పూర్ రాయ్‌గడ్ జిల్లాలోని ఛత్రి నిజామ్‌పూర్ ఉన్నాయి. ఇస్లామ్‌పూర్ గ్రామానికి ఇషావర్‌పూర్‌గా మార్చుచేసింది. అదేవిధంగా ఛత్రి నిజామ్‌పూర్‌ను రాయ్‌గడ్‌వాడీగా పునఃనామకరణం చేయాలని నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు మంత్రి ఛగన్ భుజ్‌బల్ ప్రకటించారు. ఇస్లామ్‌పూర్‌ను ఇషావర్‌పూర్‌గా మారుస్తూ మంత్రిమండలి నిర్ణయం తీసుకున్నది, ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. అదేవిధంగా ఛత్రి నిజామ్‌పూర్‌ను రాయ్‌గడ్‌వాడీ మార్చనున్నట్లు తెలిపారు. ఇస్లామ్‌పూర్ పేరును మార్చాలని హిందూ సంఘాలు 1980 నుంచి డిమాండ్ చేస్తున్నాయి. అదేవిధంగా ఛత్రపతి శివాజీ రాజ్యానికి రాజధానిగా ఉన్న ఛత్రి నిజామ్‌పూర్ పేరును మార్చాలని స్థానిక ఎమ్మెల్యేలు గతకొంతకాలంగా కోరుతున్నారు. ఔరంగాబాద్, ఉస్మానాబాద్ జిల్లాల పేర్లను ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని గత ప్రభుత్వం మార్చిన విషయం తెలిసిందే. ఔరంగాబాద్‌ను ఛత్రపతి శంభాజీ నగర్‌గా, ఉస్మానాబాద్‌ను ధారాశివ్‌గా మార్చుచేసింది. అయితే ఈ జిల్లాల పేర్లను మార్చాలని ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ ప్రభుత్వం 2022 జూన్‌లో నిర్ణయించింది. ఉద్ధవ్ మంత్రివర్గం ఔరంగాబాద్‌ను శంభాజీ నగర్‌గా మార్చాలని నిర్ణయించగా, షిండే ప్రభుత్వం దీనికి ఛత్రపతి శంభాజీ నగర్ అని పేరు పెట్టింది. అదేవిధంగా 2020లో అప్పటి ప్రభుత్వం ముంబై సెంట్రల్ స్టేషన్ పేరును శంకర్‌షేత్ ముర్కుటేగా మార్చింది.

## రాఖీ పండుగ వేళ.. మెట్రోలో 81 లక్షల మంది ప్రయాణం..



న్యూఢిల్లీ-నవభూమి: రాఖీ పండుగ వేళ ఢిల్లీ మెట్రో సరికొత్త చరిత్ర సృష్టించింది. ఒక్క రోజులోనే లక్షల మంది ప్రయాణించారు. ఆగస్టు 8వ తేదీన 81,87,674 మంది ప్రయాణించినట్లు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ శనివారం ప్రకటించింది. ఆగస్టు 8న 92 ట్రిప్పులు అదనంగా నడిపారు. రాఖీ పండుగ రోజు శనివారం నాడు 455 అదనపు ట్రిప్పులు నడిపినట్లు పేర్కొన్నారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని మెట్రో రైళ్లను నడిపినట్లు తెలిపారు. ఇక ఢిల్లీ మెట్రోను ప్రయాణికులు అభినందించారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనంగా సర్వీసులను నడిపినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రద్దీగా ఉన్న స్టేషన్లు, మెట్రో రైళ్ల ఫొటోలను, వీడియోలను ఎక్స్ వేదికగా పంచుకున్నారు ప్రయాణికులు. నిలబడేందుకు ప్లేస్ లేకుండా కిక్కిరిసిగా మారాయి మెట్రో రైళ్లు, స్టేషన్లు. దీంతో ప్రయాణికులకు ఊపిరాడలేదు. ఆ జనాన్ని చూసి మెట్రో సిబ్బంది కూడా షాకయ్యారు. ఢిల్లీ మెట్రోకు పండుగ వేళ భారీగా డిమాండ్ ఉంటుంది. చాలా మంది మెట్రో ప్రయాణాన్ని ఎంచుకుంటున్నారు. ఢిల్లీ మెట్రో మొత్తం 400 కిలోమీటర్ల నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. ఢిల్లీతో పాటు సమీప పట్టణాలు నోయిడా, ఘజియాబాద్, గురుగ్రామ్, ఫరీదాబాద్, బహదూర్‌గర్హ్ వరకు మెట్రో సేవలు కొనసాగుతున్నాయి.

## ఈ ప్రాంతాలకు రెయిన్ అలర్ట్..ప్రమాద స్థాయికి చేరుకున్న నదులు



హైదరాబాద్-నవభూమి: తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తర భారతంలో కూడా వర్షాలు గట్టిగా కురుస్తున్నాయి. ఈ వర్షాలు ఓవైపు చల్లదనం తీసుకొచ్చినా, మరోవైపు జీవనోపాధులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఢిల్లీ-తో పాటు అనేక రాష్ట్రాల్లో ఈ వర్షాలు రచ్చ రచ్చ చేస్తున్నాయి. వానల కారణంగా రోడ్లపై నీళ్లు, ట్రాఫిక్ జామ్‌లు, నదుల్లో వరదలు ఇలా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఢిల్లీ వాళ్లకు ఈ శనివారం ఓ సర్‌ప్రైజ్ ఇచ్చింది. ఎందుకంటే, గత 14 ఏళ్లలో ఆగస్ట్‌లో అత్యంత చల్లని రోజు ఇదే. ఉష్ణోగ్రత 26.% వరకు పడిపోయింది. అది కూడా సాధారణం కంటే 7.8తక్కువ.


2011 నుంచి చూస్తే, 2012లో 27.9 రికార్డ్ అయింది, కానీ ఈసారి అది కూడా బ్రేక్ అయ్యింది. కానీ, ఈ చల్లదనం ఆనందం తెచ్చినా, వర్షం వల్ల రోడ్లపై నీళ్లు నిలిచి ట్రాఫిక్ జామ్‌లు తెగ ఇబ్బంది పెట్టాయి. ఢిల్లీ-%చీజ=%లో శనివారం రోజంతా చిన్న చిన్న వర్షాలు కురిశాయి, దీంతో రోడ్లు జలమయం అయ్యాయి. ప్రకారం ఆదివారం జమ్మూ కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఢిల్లీ- హర్యానా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. సో, ఈ రాష్ట్రాల్లో ఉన్నవాళ్లు కాస్త జాగ్రత్తగా ఉండండి. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నీళ్లు నిలిచే చాన్స్ ఎక్కువ, కాబట్టి అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు వెళ్లండి. పర్వత ప్రాంతాల్లో భారీ వర్షాల వల్ల ఉత్తరప్రదేశ్‌లో నదులు ప్రమాద స్థాయికి చేరాయి. చందౌలీ, మౌ, ఫరూఖాబాద్, కన్నౌజ్, హాపూర్‌లలో నదుల నీటి మట్టం డేంజర్ లెవెల్‌కి వచ్చేసింది. లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవాళ్లను సురక్షిత ప్రదేశాలకు తరలిస్తున్నారు. అధికారులు అలర్ట్ జారీ చేశారు, కాబట్టి నదుల దగ్గర ఉండేవాళ్లు జాగ్రత్తగా ఉండండి. బీహార్‌లో కూడా వర్షాలు, వరదలు గట్టిగా ఇబ్బంది పెడుతున్నాయి. గంగా, బూధి గండక్ నదుల నీరు చాలా ప్రాంతాల్లోకి చొచ్చుకొచ్చింది. ఖగరియా జిల్లాలో గంగా నది ఖరా ధర్ జల్వార్ వద్ద ప్రమాద స్థాయి కంటే 2 మీటర్ల 4 సెంటీమీటర్లు ఎక్కువగా ప్రవహిస్తోంది. అలాగే, బూధి గండక్ నది %చీఎ%-31 బ్రిడ్జ్ (అఘోరి లొకేషన్) వద్ద 1 మీటర్ 73 సెంటీమీటర్లు డేంజర్ మార్క్‌ను దాటింది. దీంతో జిల్లాలో 17 పంచాయతీలు వరదల బారిన పడ్డాయి. ఇక్కడ కూడా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఢిల్లీలో యమునా నది నీటి మట్టం కూడా హఠాత్తుగా పెరిగిపోతోంది. హథినీకుండ్ బ్యారేజ్ నుంచి నీటిని విడుదల చేయడం వల్ల ఈ పరిస్థితి తలెత్తింది. అధికారులు వెంటనే అలర్ట్ అయ్యి, లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవాళ్లను సురక్షిత ప్రదేశాలకు

# లక్షలు కూడబెట్టి గుడికి దానం చేసిన యాచకురాలు



రాయచూరు- నవభూమి:: నేటి స్వార్థపూరిత ప్రపంచంలో కూడా మానవత్వం, దాతృత్వం ఇంకా సజీవంగా ఉన్నాయని నిరూపించే ఓ సంఘటన కర్ణాటకలోని రాయచూర్ జిల్లాలో వెలుగుచూసింది. ఒక వృద్ధ యాచకురాలు తన ఆరేళ్ల కష్టార్జితమైన రూ. 1.83 లక్షలను స్థానిక హనుమాన్ ఆలయం పునరుద్ధరణ కోసం విరాళంగా ఇచ్చి గ్రామస్థులు అందరినీ ఆశ్చర్య పరిచింది. ఆమె చేసిన ఈ మహాదానం గురించి తెలిసిన వారందరూ ఆమె దాతృత్వాన్ని ప్రశంసిస్తున్నారు. రాయచూర్ జిల్లాలోని బిజనగేర గ్రామంలో కొంతమంది దాతల సహకారంతో శిథిలావస్థలో ఉన్న హనుమాన్ ఆలయాన్ని పునరుద్ధరించడానికి గ్రామస్థులు నిధులు సేకరించడం ప్రారంభించారు. ఈ క్రమంలోనే దాదాపు 60 ఏళ్ల వయసున్న ఆ వృద్ధ యాచకురాలు గ్రామ పెద్దలను సంప్రదించి.. గుడి నిర్మాణానికి తాను కూడా సహాయం చేస్తానని చెప్పింది. అందుకు అంగీకరించాలని కోరింది. అయితే ఆమె భిక్షం చేసుకుంటూ జీవించడంతో.. ఆమె వద్ద డబ్బులు ఉండవని భావించిన గ్రామస్థులు ఆమె మాటలను పట్టించుకోలేరు. వద్దమ్మా.. నీ దగ్గర ఎక్కువ ఉండవు, వెళ్లు అని చెప్పారు. కానీ ఆమె మాత్రం లేదు నా దగ్గర పెద్ద మొత్తంలోనే డబ్బులు ఉన్నాయని చెప్పి.. తన సంచిలో ఉన్న డబ్బును బయటకు తీసి.. గుడి కమిటీ సభ్యులకు చూపించింది. చికెన్ లేదా మటన్, షుగర్ ఉన్నవారు ఏది తినాలో చెప్పిన డాక్టర్, అసలు సంగతి తెలిస్తే ఆశ్చర్యపోతారు ఐబ్రోస్ తెల్లగా మారి ఇబ్బందిగా కనిపిస్తున్నాయా, పెన్సిల్ వాడకుండానే వాటిని నల్లగా మార్చేసుకోండి చికెన్, మటన్ లేదా చేపలు తిన్న తర్వాత కొన్ని ఎట్టి పరిస్థితుల్లో తినకూడదు, ఎంత ప్రమాదమో తెలుసా? రైల్వే ప్రయాణికులకు 'రౌండ్ ట్రిప్' ఆఫర్..: రిటర్న్ టికెట్‌పై ఎంత శాతం రాయితీ ఇవ్వబోతున్నారంటే? వారు ఆ డబ్బును చూసి షాక్ అయ్యారు. ఆ డబ్బునంతా లెక్కపెట్టగా.. మొత్తం రూ. 1.83 లక్షలు ఉన్నట్లు తేలింది. వృద్ధురాలు గత ఆరు సంవత్సరాలుగా భిక్షాటన ద్వారా సంపాదించిన ప్రతి పైసాను జాగ్రత్తగా దాచిపెట్టుకుందని తెలిసింది. ఆమె ఆ డబ్బును జాగ్రత్తగా గోనె సంచులలో దాచి పెట్టుకున్నట్లు గ్రామస్థులు గుర్తించారు. తాను జీవితాంతం కూడబెట్టిన ఈ సొమ్మును ఆలయం కోసమే ఉంచానని, భగవంతుడికి సేవ చేయడం తన భాగ్యమని ఆమె చెప్పింది. ఆమె నిస్వార్థ భక్తి, దానగుణం చూసి గ్రామస్థులందరి కళ్లు చెమర్చాయి. భిక్షాటనతో జీవితం గడిపే ఒక వృద్ధురాలు ఇంత పెద్ద మొత్తాన్ని దానం చేయడం సమాజంలో దాతృత్వం ఇంకా బతికే ఉందని రుజువు చేస్తోందని గ్రామస్థులు అంటున్నారు. ముఖ్యంగా ధనవంతులు కూడా పెద్దగా విరాళాలు ఇవ్వడానికి వెనకాడుతున్న ఈ రోజుల్లో.. ఆమె చేసిన పని ఒక స్ఫూర్తిదాయకమైన ఉదాహరణగా నిలుస్తోంది. ఆమె దానం చేసిన డబ్బుతో గుడి పునరుద్ధరణ పనులను మరింత వేగవంతం చేయాలని గ్రామ కమిటీ నిర్ణయించింది. ఆమె పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా గుడిలో ఆమె పేరును కూడా చెక్కుతామని గ్రామస్థులు హామీ ఇచ్చారు. యాచకురాలు చేసిన పని గురించి స్థానిక పత్రికల్లో కూడా ప్రచురితమైంది. ఇది చూసి చాలా మంది ఆమెకు సహాయం చేయడానికి ముందుకు వస్తున్నారు.

## ఐదు కాదు ఒక్క యుద్ధ విమానాన్ని కూడా కూల్చలేదు? భారత్ ప్రకటనపై ఖవాజా ఆసిఫ్ సంచలనం



న్యూఢిల్లీ-నవభూమి: పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన విషయం అందరికీ తెలిసిందే. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలపై దాడులు చేసింది. ఈ సమయంలోనే ఐదు యుద్ధ విమానాలను పేల్చేశామంటూ.. భారత వైమానిక దళ అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ శనివారం రోజు ప్రకటన చేశారు. అయితే తాజాగా ఈయనపై పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వాటిని తీవ్రంగా ఖండించారు. భారత్ ఐదు విమానాలను కాదు.. ఒక్క విమానాన్ని కూడా కూల్చివేయలేదని, ఈ వాదనలన్నీ నిరాధారమైనవని స్పష్టం చేశారు.

ఐదు కాదు ఒక్కటి కూడా పేల్చలేదు..!

పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. భారత వైమానిక దళం చేస్తున్న ఈ వాదనలు నమ్మశక్యం కానివిగా ఉన్నాయని అన్నారు. ఇరు దేశాలు నిజంగానే తమ వాదనలపై నిలబడాలనుకుంటే.. తమ విమానాల జాబితాలను స్వతంత్ర పరిశీలన కోసం అందుబాటులో ఉంచాలని ఆయన సవాలు చేశారు. ఈ వాస్తవాన్ని నిర్ధారించుకోవడానికి అంతర్జాతీయ సంస్థలు, నిపుణులను సంప్రదించవచ్చని ఆయన సూచించారు. ఈ సవాలు ద్వారా తమ వైపు నుంచి ఎలాంటి నష్టం జరగలేదని చెప్పడానికి పాకిస్థాన్ ప్రయత్నిస్తున్నట్లు అర్థం అవుతోంది. ఈ వివాదంపై భారత రాజకీయ వర్గాల్లోనూ తీవ్ర దుమారం రేగింది. భారత వైమానిక దళ అధిపతి చేసిన ప్రకటనపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఈ అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. మే 10వ తేదీన ఆపరేషన్ సిందూర్‌ను ఎందుకు నిలిపివేశారని, మోదీపై ఎవరి ఒత్తిడి వచ్చింది, దేశ ప్రయోజనాల కోసం ఆయన ఎందుకు లొంగిపోయారని ఆయన నిలదీశారు. వాయుసేన చీఫ్ చేసిన ప్రకటనల తర్వాత ఈ ప్రశ్నలు మరింత ఆశ్చర్యం కలిగిస్తున్నాయని అన్నారు. జాతీయ భద్రతకు సంబంధించిన ఇలాంటి కీలక అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఆపరేషన్ సిందూర్‌లో భారతీయ వాయుసేన పాకిస్థాన్‌కు చెందిన 5 యుద్ధ విమానాలను, మరో పెద్ద విమానాన్ని నేల కూల్చిందని ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ శనివారం ప్రకటించారు. ఇది గగనతల యుద్ధంలో భారత్ ఇప్పటి వరకూ సాధించిన అతిపెద్ద విజయం అని పేర్కొన్నారు. అయితే మూడు నెలల తర్వాత దీనిపై భారత్ క్లారిటీ ఇవ్వగా.. పాకిస్థాన్ ఖండించింది. ఇంత ఆలస్యంగా చేస్తున్న ఈ వ్యాఖ్యలన్నీ తప్పుడువేనని స్పష్టం చేసింది.

## 9వ అంతస్తు నుంచి అప్పుడే పుట్టిన బిడ్డను విసిరేసిన తల్లి..



గాంధీనగర్-నవభూమి: అప్పుడే పుట్టిన శిశువును ఓ తల్లి 9వ అంతస్తు నుంచి విసిరివేసిన కేసులో గుజరాత్‌లోని గాంధీనగర్ సెషన్స్ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో 25 ఏళ్ల మహిళకు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ శుక్రవారం తీర్పును వెలువరించింది. శిశువు జననాన్ని దాచేందుకు యత్నించడం సహా మృతదేహాన్ని కనిపించకుండా చేయాలని ప్రయత్నించినందుకు గాంధీనగర్ సెషన్స్ కోర్టు ఈ శిక్ష విధించింది. సదరు మహిళ తాను జన్మనిచ్చిన మగబిడ్డను తొమ్మిదో అంతస్తు నుంచి విసిరి వేశారంటూ కేసు నమోదైంది. అయితే ఆ మహిళపై నమోదు చేసిన హత్య కేసు అభియోగాలకు సరైన సాక్ష్యాధారాలు లభించకపోవటంతో కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. ఈ కేసుకు సంబంధించి పూర్వాపరాల్లోకి వెళ్తే.. 2023 ఏప్రిల్ 19వ తేదీన.. గాంధీనగర్‌లోని చంద్‌ఖేడా ప్రాంతంలో ఉన్న స్కైవాక్ సొసైటీ వద్ద ఓ నవజాత మగ శిశువు మృతదేహం స్థానికులకు కనిపించింది. దీంతో వారు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించిన అనంతరం.. స్కైవాక్ సొసైటీ మొత్తం పది అంతస్తులు ఉండగా.. 9వ అంతస్తు నుంచి శిశువును విసిరేసినట్లు గుర్తించారు. తొమ్మిదో అంతస్తులోని బాత్రూమ్ నుంచి శిశువును విసిరేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఓ మహిళను అదుపులోకి తీసుకున్నారు. శిశువును హత్య చేయటం సహా చిన్నారి మృతదేహాన్ని కనిపించకుండా చేయాలని ప్రయత్నించారనే ఆరోపణలపై ఆ మహిళ మీద ఐపీసీ సెక్షన్ 302, ఐపీసీ సెక్షన్ 318 కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. శుభవార్త చెప్పిన డా.బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ.. ఇక నుంచి వారికి ఉచిత విద్య.. అనంతరం కేసు దర్యాప్తులో భాగంగా ప్రాసిక్యూషన్ 21 మంది సాక్షులను విచారించింది. సదరు మహిళ ఆ చనిపోయిన శిశువు కన్నతల్లిగా నిరూపించే వివిధ మెడికల్, సైంటిఫిక్ ఎవిడెన్స్‌లను సేకరించింది. అలాగే శిశువు తల్లిదండ్రులను గుర్తించారు. అయితే ఇన్ని చేసినప్పటికీ ఆ శిశువును కన్న తల్లే హత్య చేసిందని నిరూపించే సాక్ష్యాధారాలను ప్రాసిక్యూషన్ కోర్టులో నిరూపించలేకపోయింది. దీంతో దర్యాప్తు ముగిసిన అనంతరం.. గాంధీనగర్ సెషన్స్ కోర్టు సదరు మహిళకు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పును ప్రకటించింది. మహిళపై నమోదైన హత్య అభియోగాన్ని కొట్టివేసిన కోర్టు.. పూర్తి సాక్ష్యాధారాలను పరిశీలించిన తర్వాత ఆ మహిళ కావాలనే తన బిడ్డను చంపిందనేదానికి సరైన సాక్ష్యం లేదని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో ఐపీసీ 302 సెక్షన్ వర్తించదని పేర్కొంది. సెక్షన్ 318 కింద ఆ మహిళకు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తున్నట్లు ప్రకటించింది. మరోవైపు ఆ మహిళ 2023 ఏప్రిల్ నుంచి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

## మానవత్వానికి మచ్చ.. కన్న కుమార్తెపై తండ్రి అత్యాచారం.. బిడ్డ పుట్టిన తర్వాత పసికందును ఏం చేశాడంటే?



ఖర్‌గోన్-నవభూమి: మానవత్వం మంటగలిసింది అని చెప్పడానికి ఈ సంఘటనే నిదర్శనం. ఓ కామాంధుడు 16 ఏళ్ల తన కన్న కూతురిపైనే అత్యాచారం చేశాడు. ఆ తర్వాత 9 నెలలకు ఆ బాలికకు ఇంట్లోనే ప్రసవం చేయించాడు. చివరికి ఆ పుట్టిన పసికందును చెట్ల పొదల్లో పడేసి.. పారిపోయాడు. ఆ శిశువును గుర్తించిన స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. రంగంలోకి దిగి తీగ లాగితే డొంకంతా కదిలినట్లు ఒక్కో విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో ఈ ఘటన పెను సంచలనంగా మారింది. కంటి పాపలా చూసుకోవాల్సిన కన్న కూతురుపైనే.. ఓ నరరూప రాక్షసుడు కన్నేశాడు. ఎవరూ లేని సమయంలో.. మైనర్ అయిన కుమార్తెపై అత్యాచారానికి తెగబడ్డాడు. కన్నూ మిన్నూ కానకుండా.. కడుపున పుట్టిన బిడ్డపైనే కామాన్ని చూపించాడు. ఆ తర్వాత ఆ 16 ఏళ్ల బాలిక గర్భం దాల్చింది. అప్పటికీ ఆ విషయం ఎవరికీ చెప్పకుండా దాచిపెట్టారు. చివరికి ఆమెకు నెలలు నిండటంతో పురిటి నొప్పులు వచ్చాయి. దీంతో తన ఇంట్లోనే బిడ్డకు ప్రసవం చేయించాడు. ప్రసవం తర్వాత ఆ బాలిక అపస్మారక స్థితిలోకి వెళ్లగానే.. అప్పుడే పుట్టిన బిడ్డను తీసుకెళ్లి.. దూరంగా విసిరేసి.. అక్కడి నుంచి పరారయ్యాడు. చివరికి రంగంలోకి దిగిన పోలీసులు.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయగా.. విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి.

మధ్యప్రదేశ్ ఖర్‌గోన్ జిల్లాలో జరిగిన ఈ సంఘటన మానవత్వానికే ఒక మచ్చలాగా మారింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. మహేశ్వర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గ్రామంలోని పొదల్లో చీమలు కుట్టిన స్థితిలో ఒక రోజు వయసు ఉన్న పసికందును శనివారం స్థానికులు గుర్తించారు. వెంటనే ఆ శిశువును స్థానిక ఆస్పత్రికి తరలించి.. ప్రథమ చికిత్స చేయించి.. ఖర్‌గోన్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత పోలీసులకు సమాచారం అందించగా.. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి.. సంచలన విషయాలను వెలుగులోకి తీసుకువచ్చారు.

దర్యాప్తులో భాగంగా.. ఆ పసికందు తల్లి 16 ఏళ్ల బాలిక అని గుర్తించారు. ప్రస్తుతం ఆ బాలిక ఒక చిన్న క్లినిక్‌లో చికిత్స పొందుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. దీంతో ఆ బాలికను విచారించగా.. పోలీసులకు షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో కూలీలుగా పనిచేస్తున్న సమయంలో.. ఎవరూ లేని సమయంలో తన తండ్రి తనను రేప్ చేశాడని తెలిపింది. ఆ తర్వాత తాను గర్భం దాల్చినట్లు పోలీసులకు ఆ బాలిక చెప్పుకొచ్చింది. 9 నెలలు నిండిన తర్వాత తమ ఇంట్లోనే తండ్రి ప్రసవం చేయించినట్లు వెల్లడించింది. ఆ తర్వాత తాను అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు పోలీసులకు అన్ని విషయాలు బాలిక చెప్పింది. దీంతో అప్పుడే పుట్టిన బిడ్డను చెట్ల పొదల్లో పడేసి నిందితుడు పారిపోయినట్లు గుర్తించిన పోలీసులు.. బాలిక ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. అతనిపై పోక్సో చట్టంతోపాటు భారతీయ న్యాయ సంహితలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి.. విచారణ జరుపుతున్నారు. ఇక ఆ పసికందు, బాధితురాలు, నిందితుడి డీఎన్ఏ నమూనాలను సేకరించి.. వాటిని ల్యాబ్‌కు పంపించినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం ఆ శిశువును ఖర్‌గోన్‌లో చికిత్స అందించిన తర్వాత మెరుగైన ట్రీట్‌మెంట్ కోసం ఇండోర్‌లోని ఎంటీహెచ్ ఆస్పత్రికి తరలించి వెంటిలేటర్‌పై ఉంచినట్లు డాక్టర్లు చెప్పారు.

## భార్యకు ప్రియుడితో పెళ్లి చేసి.. అతడితో పంపించేసి..



షహనాజ్‌పూర్-నవభూమి: ఈ మధ్యకాలంలో పెళ్లి తర్వాత ప్రేమ వ్యవహారాలు ఎక్కువైపోయా యి. ఈ నేపథ్యంలోనే భర్తలు వినూత్న నిర్ణయం తీసుకుంటున్నా రు. ప్రేమ వ్యవహారాలు నడుపుతున్న భార్యలను ప్రియుళ్లకు ఇచ్చి పెళ్లి చేస్తున్నారు. ఇందుకు ఏ మాత్రం ఆలోచించటం లేదు. ఉత్తర భారత దేశంలో ఇలాంటి సంఘటనలు చాలానే జరిగాయి. తాజాగా, కూడా ఓ సంఘటన వెలుగుచూసింది. ప్రియుడితో ఏకాంతంగా గడుపుతూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయిన భార్యకు ఊహించని బహుమతి ఇచ్చాడు భర్త. ఆమెను ప్రియుడికి ఇచ్చి పెళ్లి చేశాడు. ఈ సంఘటన ఉత్తర ప్రదేశ్‌లోని షహనాజ్‌పూర్‌లో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే.. రామ్‌నగర్ గ్రామానికి చెందిన మనోజ్, రూబీలకు 15 ఏళ్ల క్రితం పెళ్లయింది. వీరికి ఓ కొడుకు కూతురు ఉన్నారు. గత కొన్ని నెలలనుంచి రూబీ పొరుగు గ్రామానికి చెందిన యువకుడితో వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. ఈ విషయం మనోజ్‌కు తెలిసింది. భార్యను మందలించాడు. కుటుంబం మీద ఫోకస్ చేయమని చెప్పాడు. కొన్ని రోజుల పాటు ఆమె మౌనంగా ఉంది. ఓ రోజు మనోజ్ పని మీద వేరే ఊరు వెళ్లాడు. ఈ సమయంలో రూబీ తన ప్రియుడ్ని పిలిచింది. అయితే, మనోజ్ అనుకోని విధంగా ఇంటికి వెంటనే తిరిగి వచ్చాడు. ఇద్దరూ ఏకాంతంగా ఉన్నపుడు చూశాడు. అతడి కోపం కట్టలు తెంచుకుంది. వెంటనే రూబీ తల్లిదండ్రులకు ఫోన్ చేసి రమ్మన్నాడు. వాళ్లు రాగానే.. 'మీ కూతుర్ని ఆమె ప్రియుడికి ఇచ్చి పెళ్లి చేయండి. లేదంటే వారి వల్ల మనందరికీ ప్రమాదం తప్పదు' అని అన్నాడు. మొదట వారు అతడికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అతడు ఒప్పుకున్నాడు. అయితే, రూబీ మాత్రం భర్తతో ఉండటానికి ఒప్పుకోలేదు. దీంతో ఆమెకు ప్రియుడితో పెళ్లి చేశారు. పెళ్లికి ముందు రెండు కుటుంబాలు ఓ అగ్రిమెంట్ రాసుకున్నాయి. తనకు ఇకపై భార్యతో ఎటువంటి సంబంధం లేదని, ఆమె తన ప్రియుడితో సంతోషంగా ఉండొచ్చని భర్త ఆ అగ్రిమెంట్లో పేర్కొన్నాడు.

## డాబాలో దారుణం.. పరోటాలో బయటపడ్డ బల్లి..



కాన్పూర్-నవభూమి: మీరెక్కువగా బయటి ఫుడ్డు తింటూ ఉంటారా? అయితే, ఇది మీకోసమే. బయటి ఫుడ్డు తినే మీరు ఎప్పుడైనా అనారోగ్యం పాలుకావచ్చు. మీ అదృష్టం బాగోలేకపోతే ప్రాణాలు కూడా పోవచ్చు. ఎందుకంటే ఈ మధ్య కాలంలో చోటుచేసుకుంటున్న సంఘటనలు చూస్తుంటే బయటి ఫుడ్డు తినాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. తినే ఆహారంలో పాములు, ఎలుకలు, బల్లులు, క్రిమికీటకాలు బయటపడుతున్నాయి. తాజాగా, పరోటాలో బల్లి బయటపడింది. ఆ పరాటా తిన్న కస్టమర్ ఆస్పత్రిపాలయ్యాడు. ఈ సంఘటన ఉత్తర ప్రదేశ్‌లో ఆలస్యంగా వెలుగుచూసింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. కాన్పూర్, చౌబేపూర్‌లో డాబా రామయ్య హొటల్ ఉంది. ఇక్కడ పరోటాలు చాలా ఫేమస్. నిత్యం పెద్ద సంఖ్యలో జనం పరోటాలు తినడానికి వస్తూ ఉంటారు. అది కూడా ఫ్యామిలీలు ఎక్కువగా డిన్నర్ చేయడానికి వస్తూ ఉంటాయి. రెండు రోజుల క్రితం ఓ వ్యక్తి తన ఫ్యామిలీతో కలిసి ఆ డాబాకు వెళ్లాడు. అందరూ పరోటాలు ఆర్డర్ చేసుకుని తింటూ ఉన్నారు. ఈ నేపథ్యంలో ఓ షాకింగ్ సంఘటన చోటుచేసుకుంది. ఓ పరోటాలో బల్లి కనిపించింది. అది చూసి కస్టమర్ మతిపోయింది. వెంటనే వాంతులు చేసుకోవటం మొదలెట్టాడు. దీంతో ఆగ్రహానికి గురైన కుటుంబసభ్యులు డాబా యజమానితో గొడవకు దిగారు. వాంతులు చేసుకుంటున్న వ్యక్తి పరిస్థితి బాగోలేకపోవటంతో వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోపై స్పందిస్తున్న నెటిజన్లు.. 'ఈ ప్రపంచంలో పరిశుభ్రత, కస్టమర్ల ఆరోగ్యం గురించి ఆలోచించే హొటళ్లు చాలా తక్కువగా ఉంటాయి. నూటికి 90 శాతం మందికి అది కేవలం బిజినెస్ మాత్రమే' అంటూ కామెంట్లు చేస్తున్నారు.

## 400 కోట్లతో పేదలకు 10 వేల ఇళ్లు

బెంగళూరు-నవభూమి: తన తల్లి ఆశయాన్ని నెరవేర్చేందుకు బెంగళూరు నగర పరిధిలో రూ.400 కోట్లతో 10 వేల ఇళ్లను పేదలకోసం నిర్మించనున్నట్లు ప్రముఖ వ్యాపారవేత్త కేజీఎఫ్ బాబు (యూసుఫ్ షరీఫ్) వెల్లడించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విషయంలో ఇప్పటికే బీబీఎంపీ చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు, ఇతర అధికారులకు లేఖలు పంపామని తెలిపారు. గడిచిన శాసనసభ ఎన్నికలలో పోటీ చేసినప్పుడు పేదలకు ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చానని, అందుకు అనుగుణంగానే ప్రాజెక్టును ప్రారంభించదలిచానని పేర్కొన్నారు. ఆ రూ. 400 కోట్లు తమ అనుబంధ సంస్థల నిధులనే ఉపయోగిస్తామని వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తికి బీబీఎంపీ, ఐటీ, నగర పోలీసు శాఖలు సహకరించాలని కోరారు. ఉమ్రా గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌కు అనుబంధంగా ఉమ్రా డెవలపర్స్, అఫ్నాన్ కన్‌స్ట్రక్షన్స్, జామ్ జామ్ బిల్డర్స్, జుమేరా కన్‌స్ట్రక్షన్స్, జై డెవలపర్స్ వంటి కంపెనీలు తమకు అనుబంధంగా ఉన్నాయని తెలిపారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 హైదరాబాద్ సోమవారం 11 । ఆగస్టు । 2025






## 7 ఇంజిన్లు.. 354 వ్యాగన్లు

న్యూఢిల్లీ-నవభూమి: భారతీయ రైల్వే అరుదైన రికార్డు సృష్టించింది. ఏకంగా 7 ఇంజన్లు.. 354 వ్యాగన్లతో దేశ చరిత్రలోనే అత్యంత పొడవైన గూడ్స్ రైలు విజయవంతంగా పట్టాలెక్కింది. 'రుద్రాస్త్ర'గా నామకరణం చేసిన ఈ రైలును తూర్పు మధ్య రైల్వే (ఈసీఆర్) పరిధిలోని గ్రాండ్ కోర్డ్ రైల్ సెక్షన్‌లో ప్రారంభించారు. దీని పొడవు 4.5 కిలోమీటర్ల మేర ఉంటుంది. ఆరు బాక్సన్ ర్యాక్ (వ్యాగన్ల శ్రేణి)లను అనుసంధానించడం ద్వారా దీన్ని రూపొందించారు. ముందు ఒక లోకోమోటివ్.. తర్వాత మధ్యమధ్యలో మరో ఆరు ఇంజన్లు ఏర్పాటు చేసి సమర్థంగా నడిపారు. ఇది ఉత్తరప్రదేశ్‌లోని గంజ్ కవాజా రైల్వే స్టేషన్ నుంచి ఝార?ండ్‌లోని గర్హ్వా రోడ్ స్టేషన్ మధ్య పరుగులు తీసి అందరి దృష్టిని ఆకర్షించింది. గంటకు సగటున 40కిలోమీటర్ల వేగంతో 200 కిలోమీటర్ల దూరాన్ని దాదాపు ఐదు గంటల్లో పూర్తిచేసింది. దీనికి సంబంధించిన వీడియోను రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శుక్రవారం 'ఎక్స్'లో పోస్టు చేశారు. 'రుద్రాస్త్ర.. భారత అతి పొడవైన గూడ్స్ రైలు' అని క్యాప్షన్ ఇచ్చారు. రుద్రాస్త్ర గూడ్స్ రైలు సరుకు రవాణాలో వేగంతో పాటు సామర్థ్యాన్ని పెంచుతుందని రైల్వే అధికారులు చెబుతున్నారు. ఇందులోని ఆరు ర్యాక్‌లను వేర్వేరుగా నడపడం వలన వాటన్నింటికీ వేర్వేరు మార్గాలు, సిబ్బందిని, షెడ్యూల్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అదే రుద్రాస్త్రగా కలిపి నడపడం వలన సమయం ఆదా అవుతుందని, సిబ్బంది అవసరం, నిర్వహణ వ్యయం తగ్గుతుందని తెలిపారు. మొత్తం మీద భారత రవాణా రంగానికి 'రుద్రాస్త్ర' మంచి ఊపునిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'రుద్రాస్త్ర' భారత రైల్వే చరిత్రలోనే అతి పొడవైన గూడ్స్ రైలుగా నిలిచింది. అయితే ఈ విషయంలో ప్రపంచ రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన బీహెచ్‌పీ కంపెనీ చేతుల్లో ఉంది. ఆ సంస్థ రూపొందించిన రైలు 7.3 కిలోమీటర్ల పొడవు ఉంటుంది.

## బలమైన దేశానికి బలహీన నాయకత్వం?

విశ్వగురూ, వింటున్నారా? ఒకప్పుడు దేశవ్యాప్తంగా మీ ప్రతి మాటకు చప్పట్లు కొట్టిన ప్రజలు, ఇప్పుడు ప్రశ్నలు అడుగుతున్నారు. బాలాకోట్ దాడుల తర్వాత సర్జికల్ స్ట్రైక్స్ చేశామని, ఉరి ఘటనకు ప్రతీకారంగా దాడి చేశామని, పుల్వామా విషాదానికి ప్రతిస్పందనగా ఉగ్రవాదుల పీచమణిచామని, పాకిస్థాన్‌లోకి చొచ్చుకెళ్లి ఉగ్రస్థావరాలను భస్మీపటలం చేశామని గొప్పలు చెప్పుకున్న ఈ దేశనాయకత్వం, నేడు పహల్గాం మారణకాండ ముందు ఏ జవాబూ ఇవ్వలేక మూగబోయింది. రక్తంతో నిండిన వీధులు, చచ్చిపోయిన పౌరుల మృతదేహాలు, కన్నీళ్లు కారుస్తున్న కుటుంబాలు ు ఇవన్నీ ప్రశ్నిస్తున్నాయి: మీరు ప్రకటించిన బలమైన భద్రతా వ్యవస్థ ఇదేనా?పదకొండేళ్లుగా మీ పాలనలో విజయాలు మీ ఖాతాలో, వైఫల్యాలు గత ప్రభుత్వాలపై నెట్టడం మీ నైజంగా మారింది. కానీ ఈసారి పరిస్థితి భిన్నంగా ఉంది. పహల్గాంలో చిందిన రక్తం కేవలం ఉగ్రవాదుల దౌర్జన్యాన్ని కాదు, మీ పాలనలోని లోపాలను కూడా ఎర్ర అక్షరాలతో రాసేసింది. మీ భక్తులు సైతం పెదవి విరుస్తున్నారు. పార్లమెంటు సాక్షిగా విపక్షాలు అడుగుతున్న ప్రశ్నలకు మీ వద్ద తార్కిక సమాధానాలు లేవు. ఈ దేశ చరిత్రలో మొదటిసారి, మీను ప్రశంసించేవారి కంటే ప్రశ్నించేవారి సంఖ్య ఎక్కువైంది. గతంలో మీరు చేసిన సర్జికల్ స్ట్రైక్స్ పాకిస్థాన్‌ను భయపెట్టాయని, దేశం సురక్షితమైందని, ఉగ్రవాదులు మూలముట్టారని మీరు ప్రకటించారు. కానీ పహల్గాం దాడి చూపించిన వాస్తవం వేరే. ఉగ్రవాదులు ఆయుధాలతో వచ్చి, అమాయకుల రక్తం పారబోసి, ఎలాంటి అడ్డంకి లేకుండా వెళ్లిపోయారు. ఇది కేవలం భద్రతా లోపం మాత్రమేనా? లేక మన ఇంటెలిజెన్స్ వ్యవస్థకు మూలం పట్టే వైఫల్యమా? పేరు మార్చి "ఆపరేషన్ సిందూర్" పెట్టడమే తప్ప, పాలకుల తీరు మాత్రం మారలేదని ప్రజలు గట్టిగా అంటున్నారు. ప్రపంచ వేదికలపై మీరు పాకిస్థాన్‌ను ఉగ్రవాదానికి ప్రోత్సాహకుడిగా బహిరంగంగా నిలబెట్టలేకపోయారు. జీ8 దేశాలు, కామన్వెల్త్ దేశాలు, పొరుగు చిన్న దేశాలు సైతం మౌనంగా ఉండిపోయాయి. పాకిస్థాన్‌పై అంతర్జాతీయ తీర్మానాలు రప్పించడంలో విఫలమయ్యారు. వందల కోట్ల రూపాయలతో చేసిన ప్రపంచ యాత్రలు, దేశానికి భద్రతా పరంగా ఏం ఇచ్చాయి? పర్యటనలు దౌత్య విజయాలను కాకుండా ఫోటో సెషన్లను మాత్రమే మిగిల్చాయి అన్న విమర్శలూ వినిపిస్తున్నాయి. కాందహార్ నుండి గల్వాన్ వరకు, పఠాన్‌కోట్ నుండి మణిపూర్ వరకు ు వరుస సంఘటనలు భద్రతా వైఫల్యాలనే నిరూపిస్తున్నాయి. ఒకవైపు మీరు "సైన్యానికి సంపూర్ణ స్వేచ్ఛ" ఇచ్చామని చెబుతారు, మరోవైపు పాక్‌తో ఏకపక్ష కాల్పుల విరమణ ప్రకటిస్తారు. ఈ నిర్ణయం సైన్యం అనుమతితోనా, లేక రాజకీయ ఒత్తిడితోనా? అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ విషయానికి ప్రమేయం చూపలేదని మీరు చెప్పలేదే ఎందుకు? ఆయన అబద్ధం చెబుతున్నాడా? లేదా మీరే సత్యం దాచుతున్నారా?రక్షణ శాఖ మంత్రి ఆపరేషన్ సిందూర్ లక్ష్యం పాకిస్థాన్‌లోకి ప్రవేశించడం కాదని, మిలిటరీ స్థావరాలను లక్ష్యంగా చేసుకోవడం కాదని ముందుగానే పాకిస్థాన్‌కు చెప్పారని చెప్పారు. విదేశాంగ శాఖ మంత్రి కూడా ఇదే మాట అన్నారు. అంటే ఇది యుద్ధమా లేక నాటకమా? సైన్యం చెబుతున్నట్టు రాజకీయ నిర్ణయాల వల్లే విమానాలు కోల్పోయి ఉంటే, బలైనవారు ఎవరు? సరిహద్దు గ్రామాల ప్రజలే, వీరజవాన్లే కదా!ఈ దేశంలోకి 200 టన్నుల ఆర్డీఎక్స్ ఎలా చొరబడింది? పహల్గాంలో ముష్కరులు ఎలా చొరబడి, 26 మంది ప్రాణాలు తీశాక మూడు నెలలపాటు దొరక్కుండా తిరిగారు? మీరది అంగీకరించలేరని మేము తెలుసు, కానీ కనీసం ఇంటెలిజెన్స్ లోపాన్ని ఒప్పుకోవడంలోనైనా సిగ్గు పడకూడదు. పహల్గాం దురాగతానికి కారణమైన పాక్ మిలిటరీ జనరల్ మునీర్‌ను మీరు ప్రశ్నించకపోవడమే కాదు, ట్రంప్‌తో విందు ఆరగిస్తూనే కళ్లారా చూశారు. బలమైన దేశం బలహీన నాయకత్వం చేతిలో విలవిలలాడుతున్న వాస్తవాన్ని అంగీకరించాలి. ట్రంప్ మన దేశాన్ని ఆర్థికంగా దెబ్బతీసినా, 50 శాతం అదనపు సుంకాలు విధించినా, మీరు ఆయనను నిలదీయలేక పోయారు. పాకిస్థాన్‌ను ఓడించడం లక్ష్యం కానప్పుడు, ఆపరేషన్ సిందూర్ ఎందుకు చేపట్టారు? పహల్గాం వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికా? ప్రజల దృష్టి మళ్లించడానికా? యుద్ధం పేరుతో మీరు ఆడింది ఉత్త నాటకమా?పీవోకే విషయంపై ఒక్క మాట కూడా లేకపోవడం, పాకిస్థాన్‌పై కరుణ చూపడం ు వీటికి కారణం ఏమిటి? ఇంటెలిజెన్స్ వ్యవస్థ బలోపేతం అయ్యిందని మీరు చెబుతారు. కానీ అది నిజమైతే పుల్వామా, మణిపూర్, పహల్గాం జరిగినివి ఎలా? పహల్గాం నిందితుల్లో ఒక్కరినైనా పట్టుకోకుండానే, పాకిస్థాన్‌ను అంతర్జాతీయంగా ఒత్తిడి లేకుండానే ఆపరేషన్ విజయవంతమైందని సంబరాలు జరపడం మీకే చెల్లింది. ప్రశ్నిస్తే దేశద్రోహి అని ముద్ర వేయడం, పాకిస్థాన్ తొత్తు అని వెక్కిరించడం, గత ప్రభుత్వాలపై నెట్టేయడం ు ఇవి ఇక పనిచేయవు. ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పడం, నైతిక బాధ్యత వహించడం నాయకత్వపు ధర్మం. ఆసేతు హిమాచలం ప్రజల అసంతృప్తి పెరుగుతోంది. మీ భక్తుల గుండెల్లోని భక్తి కూడా ప్రశ్నార్థకమవుతోంది. ఇప్పటివరకు ఈ అసంతృప్తిని దాచిపెట్టిన తెరలు ఒక్కొక్కటిగా తొలగిపోతున్నాయి. నివురుగప్పిన నిప్పు కార్చిచ్చులా రగిలిపోతోంది. జాగ్రత్త, ఈ అగ్నికి రూపం ఇస్తే, అది కేవలం మీకే కాక దేశానికీ భయంకరం.

# చారిత్రక చీకటి వెలుగుల్లో లాహోర్





చాలా సంవత్సరాల క్రితం నా పరిశోధనా వ్యాసంగంలో, యాదృచ్ఛికంగా ఒక టెస్ట్ మ్యాచ్‌కు సంబంధించిన వార్తా కథనాలను చూడడం, చదవడం తటస్థించింది. 1955లో లాహోర్‌లో భారత్-పాకిస్థాన్‌ల మధ్య జరిగిన టెస్ట్ మ్యాచ్ అది. ఆ టెస్ట్ మ్యాచ్ జరిగిన సామాజిక సందర్భం చాలా ఆసక్తికరమైనది. తన బహుళ-సంస్కృతీమయ గతాన్ని పునర్దర్శించడానికి, ఆ స్ఫూర్తిదాయక చరిత్రను ఆవాహన చేసుకోవడానికి లాహోర్‌ను 1947 తరువాత ప్రప్రథమంగా అనుమతించిన సందర్భమది. టెస్ట్ మ్యాచ్‌ను చూసేందుకు వాఘా సరిహద్దుకు ఈవల ఉన్న అమృత్‌సర్ నుంచి రోజూ ఉదయం వచ్చి రాత్రికి తిరిగి వెళ్లిపోయే భారతీయ పౌరులకు పదివేల టిక్కెట్లు ప్రత్యేకంగా విక్రయించారు. 'దేశ విభజన అనంతరం భారత్ నుంచి పాకిస్థాన్‌కు జరిగిన అతిపెద్ద సామూహిక వలస' అని భారతీయ క్రికెట్ అభిమానుల వెల్లువను ప్రత్యక్ష సాక్షి ఒకరు అభివర్ణించారు. 29 జనవరి 1955న ఆ టెస్ట్ మ్యాచ్ ప్రారంభమయింది. మరుసటి రోజు 'డాన్'లో వెలువడిన ఒక వార్తా కథనం టిక్కెట్ల కొనుగోలుకు వాఘా ఆవల నుంచి వచ్చినవారు ఎలా బారులు తీరిందీ పేర్కొంది. 'స్టేడియం వద్ద కోలాహలం షాలిమార్ మేలాను జ్ఞప్తికి తెచ్చింది. కాకపోతే ఈ గుంపుల్లో ఉన్న వారందరూ కులీన వర్గాలకు చెందినవారు. భారతీయ సందర్శకులలో ముఖ్యంగా సిక్కులు అందరినీ ఆకర్షించారు. వారు ఎక్కడకు వెళ్లినా సాదర స్వాగతం లభించింది. పాకిస్థానీయులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. కొందరు అనుకోకుండా తమ పాత స్నేహితులను చూసినప్పుడు ఆనంద బాష్పాలు రాల్చారు' అని 'డాన్' వార్తా కథనం పేర్కొంది. ఈ వార్త రాసిన విలేఖరి లాహోర్‌లోని పాకిస్థానీ ముస్లిం అయి ఉంటాడనేది స్పష్టం. సరిగ్గా ఇటువంటి మనోభావాలనే సుదూర మద్రాసులోని హిందూ పాత్రికేయుడు ఒకరు వ్యక్తం చేశారు. 'ఈ టెస్ట్ మ్యాచ్ రోజుల్లో పాకిస్థానీయులు, భారతీయుల మధ్య సౌభ్రాతృత్వం వెల్లివిరిసింది' అని ఆ పాత్రికేయుడు రాశారు. ఇటీవల ప్రచురితమైన మనాన్ అహ్మద్ అసిఫ్ పుస్తకం »%Disrupted City : Walking the Pathways of Memory and History in Lahore 'ను చదువుతున్నప్పుడు ఎనభై ఏళ్లనాటి ఆ క్రికెట్ టెస్ట్ మ్యాచ్‌కు సంబంధించిన వార్తాకథనాలు జ్ఞప్తికి వచ్చాయి. అసిఫ్ లాహోర్‌లో పెరిగాడు. ముప్ఫై ఏళ్ల క్రితం ఉన్నత విద్యాభ్యాసానికి విదేశాలకు వెళ్లిపోయాడు. తరచు కన్న ఊరుకు వస్తుంటాడు. లాహోర్ కథను పాకిస్థాన్‌కే పరిమితం చేయకుండా ఆ నగర విశాల చరిత్రను చెప్పడమే తన ధ్యేయమని అసిఫ్ తన పుస్తకంలో పేర్కొన్నాడు. నగరానికి సంబంధించి తన వ్యక్తిగత స్మృతులను పర్షియన్, ఉర్దూ, పంజాబీ, అరబిక్ భాషా గ్రంథాలలో విద్వత్ శోధనలతో మేళవించి ఆ పురానవ నగర చరిత్రను అసిఫ్ వెలయించాడు. '1947కు పూర్వం లాహోర్ జన జీవనంలోని భిన్నత్వం, బహుళత్వం, హిందూ, సిక్కు మతస్థుల సామూహిక నిష్క్రమణ, ముస్లిం శరణార్థుల రాకతో అంతరించి పోయాయని'అసిఫ్ పేర్కొన్నాడు. 'దేశ విభజనతో సంభవించిన ఆ విచ్ఛిన్నంతో లాహోర్ తన సొంత గతం నుంచి బలవంతంగా బహిష్కృతమయింది' అని అసిఫ్ నిట్టూర్చాడు. అసిఫ్ పుస్తకంలో క్రికెట్ గురించి సందర్భవశాత్తు ప్రస్తావనలు మినహా ఏమీలేదు. 1955 టెస్ట్ మ్యాచ్ గురించి అసలు ఏమీ లేదు. అయినప్పటికీ ఆ టెస్ట్ మ్యాచ్ జరిగిన రోజుల్లో క్రికెట్ అభిమానుల కోలాహలం గురించి ఆయన ఒక ఆసక్తికరమైన వ్యాఖ్య చేశారు. వారి సందడి షాలిమార్ మేలాను గుర్తుకు తెచ్చిందని ఆయన అభివర్ణించాడు. షాలిమార్ మేలా (మేలా చిరాఘన్‌గా కూడా సుప్రసిద్ధం) ఒకప్పుడు లాహోర్ నగర ప్రధాన పండుగలలో ముఖ్యమైనది. 16వ శతాబ్ది సూఫీ సాధువు షా హుస్సేన్ జీవితం, వారసత్వానికి సంబంధించిన ఉత్సవమది. అసిఫ్ ఇలా రాశాడు: 'ఆచారాలకు ప్రాధాన్యమిచ్చే వారిని ఆయన తీవ్రంగా విమర్శించేవాడు. మద్యపాన ప్రియుడు. మత్తు పదార్థాలను సేవించేవాడు. ఆనంద తాండవం చేసేవాడు, తరచు నగ్నంగా'. షా హుస్సేన్ సన్నిహితుడు, ఆంతరంగికుడు ఒక హిందూ యువకుడు. బహుశా అతడి లైంగిక భాగస్వామి కావచ్చు. ఆ ఇరువురిని ఖననం చేసిన స్థలం హిందువులు, ముస్లింలు, సిక్కులకు పుణ్యక్షేత్రం. ఏటా అక్కడ ఉత్సవాన్ని నిర్వహిస్తుంటారు. దేశ విభజన అనంతరం లాహోర్ జన జీవనంలో ఈ బహుళత్వం అంతరించింది. 1955లో టెస్ట్ మ్యాచ్‌ను చూడడానికి వచ్చిన జనసందోహాన్ని చూసి చాలా మంది ఆ సంప్రదాయ ఉత్సవాన్ని గుర్తు చేసుకున్నారు. లాహోర్ బహుళ స్తరిత, బహుళ మత, బహుళ భాషా గతాన్ని అర్థం చేసుకునేందుకు అసిఫ్ పుస్తకం మనకు విశేషంగా తోడ్పడుతుంది. షా హుస్సేన్ గురించే కాకుండా నర్తకి అనార్కలి, మార్మిక సాధువు గంజ్ బక్ష్, మహారాజా రంజిత్ సింగ్ మొదలైన నగర ప్రముఖుల చరిత్రనుకూడా క్లుప్తంగానే అయినప్పటికీ ఆసక్తికరంగా వివరించాడు. రుడ్యార్డ్ కిప్లింగ్‌ను సామ్రాజ్యవాది అని ఆక్షేపించాడు. అది నిజమేకాని కిప్లింగ్ తన 'కిమ్' నవలలో లాహోర్ నగర సామాన్యుల జీవితాలను ఎంతో సహానుభూతితో వర్ణించాడు. లాహోర్ వాస్తుకళా వైభవాన్ని కూడా అసిఫ్ విపులంగా అభివర్ణించాడు సుప్రసిద్ధ చారిత్రక కట్టడాలనే కాకుండా అనామక మసీదుల గురించి కూడా చెప్పాడు. ఇప్పుడు మసీదులతో పాటు శిథిలమైన దేవాలయాలు, గురుద్వారాలు ఎన్నో కనిపిస్తుంటాయి. సుదూర గతంలో లాహోర్ దిగ్మండలంలో హిందూ, సిక్కు పూజా మందిరాలు ప్రముఖంగా కనిపించేవని ఆయన విపులంగా వివరించాడు. 1947కు పూర్వం లాహోర్ నగర ఆర్థిక జీవనంలో హిందువుల, సిక్కుల కీలక పాత్ర గురించి కూడా అసిఫ్ ప్రముఖంగా వర్ణించాడు. 1970లు, 1980లలో లాహోర్‌లో తన బాల్య, కౌమార దశల గురించి గూడా ఆయన రాశారు. రోజూ సాయంత్రం పాఠశాల నుంచి ఇంటికి తిరిగి వెళుతూ ఒక పాత భవనం ద్వార ఫలకంపై దేవనాగరి లిపిలో రాసి ఉన్న పదాలను చూస్తుండేవాడినని పేర్కొన్నాడు. తాను ఆ అక్షరాలను అలా చూసి ఇలా వెళ్లిపోతుండేవాడినని. ఎప్పుడూ ఆ భవనం ముందు అట్టే తచ్చాడలేదని అసిఫ్ గుర్తుచేసుకున్నాడు. ఆ దేవనాగరి లిపిలోని మాటలను చదవలేకపోయేవాడినని, ఆ లిపి నేర్చుకునే ప్రయత్నం కూడా తాను చేయలేదని అసిఫ్ తెలిపాడు. ఇంకా ఇలా వ్యాఖ్యానించాడు: 'దేవనాగరి లిపి 'హిందూ మతానికి సంబంధించినది అని నాకు తెలుసు. మా సాంఘికశాస్త్ర పాఠ్య పుస్తకాల ప్రకారం హిందువు అంటే ముస్లింను వెన్నుపోటు పొడవడానికి ప్రయత్నించేవాడు మరి'. ఈ వాక్యాలు చదువుతున్నప్పుడు హిందుత్వ వాదుల పాలనలో హిందూ బాలలు వక్రీకరించిన చరిత్రను చదువుతున్న విషయమై ఆలోచనా మగ్నుడినయ్యాను. ఉర్దూ పూర్తిగా ముస్లింల భాష అని దశాబ్దాలుగా తప్పుడు ప్రచారం జరుగుతోంది. ఎంతో మంది గొప్ప గొప్ప హిందూ, సిక్కు రచయితలు ఉర్దూ భాషకు ఎనలేని కీర్తి ప్రతిష్ఠలు సాధించినప్పటికీ ఆ భాష పూర్తిగా ముస్లింలదేనని ప్రచారం చేయడమేమిటి?

ఇండియా ప్రధానంగా 'హిందూ' దేశం అనే వివరణను, బీజేపీ ఆధ్వర్యంలోని ప్రభుత్వాలు నిర్దేశిస్తున్న చరిత్ర, సాంఘిక శాస్త్ర పాఠ్యగ్రంథాలు మరింతగా బలపరుస్తున్నాయి. ఈ మెజారిటీవాద ప్రపంచ దృక్పథాన్ని హిందుత్వ సామాజిక మాధ్యమ శ్రేణులు విపులీకరిస్తున్నాయి. సమస్త హిందువులు, ముస్లింలు అందరినీ ఎటువంటి మినహాయింపు లేకుండా అనుమానించాలని ఆ శ్రేణులు నిత్యం పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాయి. ఒకప్పుడు ప్రజలు అందరూ ఎటువంటి తరతమ భేదాలు లేకుండా పాల్గొన్న మేలా చిరాఘన్, బసంత్ మొదలైన పండుగలు లాహోరీల ఉమ్మడి స్మృతిపథం నుంచి ఎలా బహిష్కృతమయిందీ అసిఫ్ పేర్కొన్నారు. సైనిక పాలకుడు జియా ఉల్ హఖ్ ప్రోత్సహించిన వహాబీ ఇస్లాం సిద్ధాంతాలకు ఆ వేడుకలు విరుద్ధమైనవి కావడంతో లాహోర్ నగర జీవితంలో వాటికి స్థానం లేకుండా పోయిందని అసిఫ్ వివరించారు. 1980ల నాటి నుంచీ పాకిస్థాన్‌లో 'సంతోషం, సద్యోజనిత ప్రేరణలు, సాముదాయికతను అనుమానాస్పద కార్యకలాపాలుగా శంకించడం ఆరంభమయింది. అదే సమయంలో న్యాయమైన, ధర్మబద్ధమైన ఆగ్రహం, మనస్తాపం, విద్వేషం సంస్మరణ కార్యకలాపాలకు ఆధారాలుగా మారాయి'.. హైందవీకరణ అయిన భారత్ పాకిస్థాన్ పోకడలను అనుసరిస్తున్నట్టుగా కనిపించడం లేదూ? సమష్టి సంతోషాలు, సద్యోజనిత ప్రేరణల స్థానంలో మత విద్వేషాలు, ప్రతీకారాత్మక ఆగ్రహావేశాలు విజృంభిస్తున్నాయి. లాహోర్ చారిత్రక గతం నుంచి హిందూ, సిక్కు ప్రభావాలు, ఆనవాళ్లను పూర్తిగా చెరిపివేసేందుకు ఇస్లామిక్ పాకిస్థాన్ నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంది.

పాకిస్థాన్‌ను ద్వేషించమని బాహాటంగా ప్రకటిస్తున్న హిందుత్వ వాదులు చారిత్రక ఆనవాళ్లను రూపుమాపే తమ ఎడతెగని ప్రయత్నాలలో బద్ధశత్రువులనే అనుకరిస్తున్నారు! గత యుగాలలో ఉత్తర భారతావనిలోని ముస్లిమేతరుల రాజకీయ పరాధీనతనే కాకుండా మత విశ్వాసాల రీత్యా ముస్లింలు అయిన రచయితలు, కళాకారులు, సంగీతవేత్తలు భారతీయ సమాజం, సంస్కృతి సమున్నతికి అందించిన అజరామర సేవలను కూడా మనం మరచిపోవాలని కోరుతున్నారు. అయితే అవి మన ఉమ్మడి, సమ్మిళిత, బహుళత్వ భారతీయ సంస్కృతిలో అపరిహార్యమైన భాగం కదా. హిందుత్వను వ్యతిరేకించే వారందరూ ఆ సమున్నత సమ్మిళిత సంస్కృతిని స్వీకరించి, స్థిరపరచాలి.

మనాన్ అహ్మద్ అసిఫ్ పుస్తకాన్ని పాకిస్థాన్‌లో విస్తృతంగా చదువుతారని, ఉర్దూ, పంజాబీ భాషలలో దాని అనువాదాలు వెలువడగలవని ఆశిస్తున్నాను. ఒక గొప్ప, అయితే వ్యాకులతకు గురిచేస్తున్న నగర ప్రశస్త చరిత్ర అది. వాఘాకు ఆవలే కాదు, ఈవల సైతం ఉన్న వారికి కూడా అసిఫ్ పుస్తకంలో విలువైన పాఠాలు ఉన్నాయి.

# 'విద్యార్థి ఎన్నికల'పై నిషేధం ఎత్తివేయాలి



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో విద్యార్థి సంఘం ఎన్నికల నిర్వహణపై నిషేధం విధించి 36 ఏళ్ళు గడుస్తున్నది. ఉమ్మడి రాష్ట్రంలో 1988లో ఉస్మానియా విశ్వవిద్యాలయ అనుబంధ నిజాం కళాశాలలో రెండు విద్యార్థి గ్రూపుల మధ్య ఘర్షణలో దేవేందర్ యాదవ్ అనే విద్యార్థి హత్య జరిగిందనే నెపంతో అప్పటి పాలకులు ఈ ఎన్నికలపై నిషేధం విధించారు. ఎనభయ్యవ దశకంలో విద్యార్థి సంఘం ఎన్నికలు విద్యార్థుల ఆలోచనలను మెరుగుపరిచి, అభివృద్ధి వైపు నడిపించాయి. విద్యాసంస్థల్లో ఈ ఎన్నికల నుంచి ప్రేరణ, చైతన్యం పొంది రాజకీయాలలోకి వచ్చిన అనేక మంది సాధారణ విద్యార్థులు నేడు భారత పార్లమెంటరీ రాజకీయ వ్యవస్థలో తమ ప్రభావాన్ని చూపుతున్నారు. నాడు క్యాంపస్‌లలో స్టూడెంట్ బాడీ ఎన్నికలలో ఎన్నికైన విద్యార్థులు విద్యారంగ సమస్యలను పరిష్కరించడానికి ముందు వరుసలో ఉండేవారు. దాంతో యూనివర్సిటీలు జ్ఞాన కేంద్రాలుగా, ఉద్యమ కేంద్రాలుగా సమాజంపై గొప్ప ప్రభావాన్ని చూపాయి. నేడు విద్యార్థి ఎన్నికలు లేకపోవడంతో విద్యార్థుల డిమాండ్లను లేవనెత్తడం, ఆయా యాజమాన్యాలు, ప్రభుత్వాలను సంప్రదించి, పరిష్కరించడం సవాలుగా మారింది. కొన్నేళ్లుగా తెలంగాణ యూనివర్సిటీలు, కళాశాలలకు సరైన నిధుల కేటాయింపులు లేక మౌలిక సదుపాయాలు అందక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రొఫెసర్ల నియామకం జరగడం లేదు. నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ కూడ జరగడం లేదు. దీంతో యూనివర్సిటీలలో విద్యాబోధన నిలిచిపోయి పరిశోధనలు కుంటుపడ్డాయి. యూనివర్శిటీల ప్రతిష్ఠ మసకబారుతోంది.

ప్రతి ఏడాది జరిగే విద్యార్థి సంఘం ఎన్నికల్లో అనేక సమస్యలు చర్చకు వస్తాయి. వివిధ బావజాలాల మధ్య స్నేహపూర్వక చర్చ%-%ఘర్షణ ఉంటుంది. ఇది గమనిస్తూ ఎన్నికలలో పాల్గొనే సాధారణ విద్యార్థులు కూడా సమాజం పట్ల కొంత జ్ఞానాన్ని పెంపొందించుకొని మార్పు వైపు ప్రయాణించేవారు. విద్యార్థుల హక్కులకై, వారి సమస్యల పరిష్కారానికి యాజమాన్యాలతో, పాలక ప్రభుత్వాలతో నిత్యం సంప్రదింపులు, పోరాటం కొనసాగడం వల్ల విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందేవి. బహుజన సమూహాల విద్యార్థులు నాయకులుగా ఎదిగేవారు. ఇది ఇష్టం లేని పాలకవర్గాలే ఈ మూడున్నర దశాబ్దాలుగా ఎన్నికల వైపు తొంగి చూడటం లేదు. పైగా నిషేధాన్ని కొనసాగిస్తూనే ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాలను, సంఘాలను అణచివేస్తున్నారు.

ఇటీవల కాలంలో తెలంగాణ ముఖ్యమంత్రి విద్యార్థుల పోరాటాలతోనే ప్రత్యేక రాష్ట్రం సాకారమైందని, విద్యార్థులు రాజకీయాలలోకి రావాలని పిలుపునిచ్చారు. ఒకవైపు విద్యార్థి సంఘం ఎన్నికలపై నిషేధాన్ని కొనసాగిస్తూ, మరోవైపు విద్యార్థులు రాజకీయాలలోకి రావాలనడం మోసం చేయడమే. తక్షణమే విద్యార్థి ఎన్నికల నిర్వహణపై ముఖ్యమంత్రి దృష్టి సారించాలి. అందుకు గతంలో భారత మాజీ ఎన్నికల అధికారి జె.యం లింగ్డో కమిటీ సూచనలు పాటిస్తూ, విశ్వవిద్యాలయాల నిధుల సంఘం (యూజీసీ) విడుదల చేసిన మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకోవాలి.

లింగ్డో నివేదికను అమలు చేస్తూ స్టూడెంట్ బాడీ ఎన్నికలు జరపాలని 2006లో సుప్రీంకోర్టు మరో ఆర్డరు జారీచేసింది. తరువాత 2007లో ఎన్నికల నిర్వహణకై యూజీసీ ఆదేశాలు జారీ చేయగా, దేశంలోని అన్ని యూనివర్సిటీలు, కళాశాలల్లో విద్యార్థి సంఘం ఎన్నికలు నిరంతరాయంగా జరుగుతున్నాయి. కానీ నిషేధం కారణంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విద్యార్థి సంఘం ఎన్నికలు జరగడం లేదు. విద్యార్థి సంఘం ఎన్నికల అంశం తెరమీదకు వచ్చినప్పుడల్లా ఈ రాష్ట్రాల పాలక వర్గాలు, ఆయా యూనివర్సిటీల యాజమాన్యాలు శాంతిభద్రతల అంశాన్ని సాకుగా చూపుతున్నాయి. శాంతిభద్రతలే సమస్యైతే సాధారణ ఎన్నికలు ఎలా నిర్వహిస్తున్నారో సమాధానం చెప్పాలి. విద్యార్థి సంఘం ఎన్నికల ప్రాధాన్యం గుర్తిస్తూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లో ఎన్నికలు తక్షణమే జరపాలని డిమాండ్‌తో పోరాడాల్సిన అవసరం వుంది.

## మనసు ఏం చేస్తోందో గమనిస్తున్నారా?





మనస్సుకు మరో ధోరణి కూడా ఉంది. అది: ప్రతికూలతను అంటిపెట్టుకొని ఉండడం. మన జీవితంలో పది సందర్భాలు, సంఘటనల్లో ఒకటి ప్రతికూలంగా జరిగితే... అనుకూలంగా జరిగినవాటిని మరచిపోతాం. ఆ ఒక్క ప్రతికూలమైన దాని గురించే ఆలోచిస్తూ ఉంటాం.

విద్యను, సమాచారాన్ని పొందడానికి మనకు ఎన్నో మార్గాలు ఉన్నాయి. పాఠశాలకు, కళాశాలకు, విశ్వవిద్యాలయానికి వెళ్ళడం ద్వారా, గురువుల ద్వారా విద్యను సంపాదించగలం. వార్తా పత్రికల ద్వారా ఇతర మాధ్యమాల ద్వారా సమాచారం తెలుసుకోగలం. పుస్తకాలను చదవడం ద్వారా విజ్ఞానాన్ని పొందగలం. ఇలా మనకు ఎన్నో మార్గాలు కనిపిస్తాయి. కానీ జ్ఞానం పొందాలంటే ఇలాంటి మార్గాల ద్వారా సాధ్యం కాదు. మన మనసులో ప్రస్తుతం ఏం జరుగుతోందో తెలుసుకోవడమే జ్ఞానం. కానీ మనసు గురించి అవగాహన చేసుకోవడానికి ఇతర మార్గాలేవీ దోహదపడవు.

%ప్రతి క్షణం మీ మనసు ఏం చేస్తోందో, అక్కడ ఏం జరుగుతోందో మీరు గమనించారా? తరువాత జరగబోయేది ఏమిటో అది ఆలోచిస్తూ ఉంటుంది. అది గతానికి, భవిష్యత్తుకు మధ్య ఊగిలాడుతూ ఉంటుంది. గతంలో జరిగిన దాని గురించి విచారంగా, లేదా కోపంగా ఉంటుంది. లేదా భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతుంది. మనస్సుకు మరో ధోరణి కూడా ఉంది. అది: ప్రతికూలతను అంటిపెట్టుకొని ఉండడం. మన జీవితంలో పది సందర్భాలు, సంఘటనల్లో ఒకటి ప్రతికూలంగా జరిగితే... అనుకూలంగా జరిగినవాటిని మరచిపోతాం. ఆ ఒక్క ప్రతికూలమైన దాని గురించే ఆలోచిస్తూ ఉంటాం. ఈ ధోరణిని మార్చుకోవడమే మీకు మీరు చేసుకోగలిగే పెద్ద సహాయం. ఈ ధోరణి గురించి అర్థం చేసుకోవడం వల్ల మీ జీవితం మరింత సహజంగా, మరింత సరళంగా మారుతుంది. అంతర్గతమైన వికాసం కలుగుతుంది. నిజానికి మనం పుట్టినప్పుడు ఎంతో అమాయకంగా ఉంటాం. పరిణతి చెందుతున్నకొద్దీ, తెలివైనవారిగా మారుతున్న కొద్దీ ఆ అమాయకత్వాన్ని కోల్పోతాం. చివరకు కఠినంగా మారుతాం. దానివల్ల జీవితంలో ఆనందం కోల్పోతాం. ఆ కాఠిన్యాన్ని విడిచిపెట్టండి. అందరిపట్ల, అన్నిటిపట్ల దయగా, ప్రేమగా ఉండండి. అప్పుడు జీవితం మరింత ఆనందదాయకంగా, మరింత సంతృప్తికరంగా, ఆసక్తికరంగా మారుతుంది. ఇదంతా మీ మనసును అవగాహన చేసుకున్నప్పుడు, జరుగుతుంది. అందుకోసం మనసు ఏం చేస్తోందో గమనించాలి. ప్రతికూలమైన విషయాల గురించి ఆలోచించడం మానేయాలి. సానుకూలమైన దృక్పథంతో జీవితాన్ని కొనసాగించాలి. అప్పుడు అంతా ఆనందమే!



## జలుబు చేయకుండా ఇలా

మనలో చాలా మందికి వర్షాకాలంలో తరచూ జలుబు చేస్తూ ఉంటుంది. దీంతో జ్వరం, తలనొప్పి, దగ్గు, తుమ్ములు వేధిస్తుంటాయి. అలాకాకుండా ఏ జాగ్రత్తలు పాటించాలో తెలుసుకుందాం... అనుకోకుండా వర్షంలో తడిసినప్పుడు ఇంటికి రాగానే గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి. శరీరాన్ని, శిరోజాలను కాటన్ తువాలుతో తడిలేకుండా తుడుచుకోవాలి. శరీరాన్ని వెచ్చగా ఉంచే దుస్తులు ధరించాలి. అప్పుడే వండిన వేడి ఆహారాన్ని తీసుకోవాలి. ఫ్రిజ్‌లో ఉంచిన చల్లని నీళ్లు తాగకూడదు. మంచినీటిని కొద్దిగా వేడి చేసుకుని తాగడం మంచిది. పలుచగా తయారుచేసిన పప్పు, మిరియాల చారు లాంటివాటిని భోజనంలో చేర్చుకుంటే ప్రయోజనకరంగా ఉంటుంది. రాత్రి పడుకునేముందు కొద్దిగా పసుపు కలిపిన గోరువెచ్చని పాలు లేదా తులసి-అల్లం టీ లాంటి వేడి పానీయాలు తాగితే ఊపిరితిత్తుల్లో శ్లేష్మం చేరదు. వేడి వేడి పాలలో అరచెంచా మిరియాలపొడి కలుపుకుని తాగినా జలుబు దరిచేరదు. వర్షం వల్ల వాతావరణంలో హానికారక బ్యాక్టీరియాలు, వైరస్‌లు త్వరగా వ్యాప్తి చెందుతూ ఉంటాయి. వీటివల్ల రోగనిరోధక శక్తి బలహీనమై పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతుంటాయి. వీటినుంచి బయటపడేందుకు నారింజ, దానిమ్మ, జామ లాంటి సి విటమిన్ అధికంగా ఉన్న పండ్లు తినాలి. బొప్పాయి, కివి పండ్లు కూడా మేలు చేస్తాయి. తరచూ నిమ్మ, ఉసిరిని ఆహారంలో చేర్చుకున్నా మంచి ఫలితం ఉంటుంది. ఉదయం లేవగానే జలుబు చేసిందనిపిస్తే ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో రెండు చెంచాల నిమ్మరసం, రెండు చెంచాల తేనె, చిటికెడు దాల్చిన చెక్క పొడి కలుపుకుని తాగితే ఉపశమనంగా అనిపిస్తుంది.



# కొత్తవాటిలా మెరవాలంటే..!






బాత్‌రూమ్‌లో ఉపయోగించే బకెట్లు, మగ్గులపై తెల్లని నీటి మరకలు ఏర్పడుతుంటాయి. రోజూ ఉపయోగిస్తున్నప్పటికీ వాటిపై మురికి చేరి నల్లగా మారుతుంటాయి. ఇలాంటి మరకలను ఇంటి చిట్కాలతో సులువుగా వదిలించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

ఒక గిన్నెలో మూడు చెంచాల బేకింగ్ సోడా, రెండు చెంచాల నిమ్మరసం, రెండు చెంచాల పాత్రలు శుభ్రం చేసే లిక్విడ్ సోప్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని పాత టూత్ బ్రష్‌తో తీసుకుంటూ బకెట్లు, మగ్గులకు మరకలు ఉన్న చోట పట్టించాలి. అరగంట ఆరిన తరవాత స్టీల్ స్క్రబ్బర్‌తో రుద్ది కడిగితే మరకలన్నీ పోయి కొత్తవాటిలా మెరుస్తాయి.

ఒక గిన్నెలో మూడు చెంచాల బేకింగ్ సోడా లేదా ఉప్పు, నాలుగు చెంచాల వెనిగర్ వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని టూత్ బ్రష్ సహాయంతో మరకలపై రాయాలి. పావుగంట తరవాత మంచినీళ్లతో కడిగితే అన్ని రకాల మరకలు పోతాయి.

ఒక గ్లాసు నీటిలో మూడు చెంచాల బ్లీచింగ్ పౌడర్ వేసి కలపాలి. చేతులకు తొడుగులు వేసుకోవాలి. ఒక పలుచని గుడ్డని గుండ్రంగా మడిచి ఈ నీళ్లలో ముంచి దానితో బకెట్లను మగ్గులను తోమాలి. పావు గంట తరవాత వాటిని మంచి నీళ్లతో శుభ్రం చేస్తే మరకలన్నీ వదిలిపోతాయి.

ఒక గిన్నెలో రెండు ప్యాకెట్ల ఈనో పొడి, నాలుగు చెంచాల నిమ్మరసం వేసి కలపాలి. ఈ మిశ్రమంలో స్క్రబ్బర్‌ని అద్ది దానితో బకెట్లను, మగ్గులను గట్టిగా రుద్దుతూ తోమాలి. అయిదు నిమిషాలు ఆరనివ్వాలి. తరవాత మంచి నీళ్లతో కడిగేస్తే మరకలు పోతాయి.

రసం పిండిన తరవాత నిమ్మచెక్కలను పారేసేముందు వాటితో ఇంట్లోని బకెట్లు, మగ్గులు రుద్ది కడుగుతూ ఉంటే అవి ఎప్పుడూ కొత్తవాటిలాగే ఉంటాయి.

## చూపు లేని వారికి చుక్కానిలా

అంధ విద్యార్థులకు పాఠాలు చెప్పడంతో మొదలై, వారికి అన్నీ తానై నిలిచే వరకూ... మీరా బద్వే సుదీర్ఘమైన ప్రయాణం. దాదాపు ముప్ఫయ్యేళ్లుగా... వేలమంది అంధులకు విద్య, ఆశ్రయం, ఉపాధి కల్పన ద్వారా వారి సర్వతోముఖాభివృద్ధికి ఆమె దోహదం చేస్తున్నారు. "ఎవరో వస్తారని ఎదురుచూడడం కన్నా మనమే ముందడుగు వెయ్యాలి" అంటున్న మీరా బద్వే కథ ఆమె మాటల్లోనే...

"ప్రతి ఒక్కరికీ ఏదో ఒక సమయంలో 'నా జీవితానికి అర్థమేమిటి?' అనే ప్రశ్న ఎదురవుతుంది. జీవితాన్ని అర్థవంతంగా చేసుకోవడానికి మనం చేసే ప్రయత్నాల్లో... ఎంతో ఆలోచించి అమలు చేసినవి విఫలమవుతాయి. కానీ ఎలాంటి ప్రణాళిక లేకుండా చేసిన కొన్ని పనులు మన జీవితానికి వినూత్నమైన నిర్వచనాన్ని ఇస్తాయి. అలాంటి మార్పు తెచ్చిన సంఘటన ముప్ఫయ్యేళ్ళ క్రితం జరిగింది. నేను పుట్టింది మహారాష్ట్రలోని పుణేలో. చదువు పూర్తయ్యాక పాఠశాలలు, కళాశాలల్లో ఆంగ్ల బోధకురాలుగా పని చేశాను. వివాహమై, మా అమ్మాయి ఉమ పుట్టిన తరువాత ఉద్యోగం వదిలి, పూర్తిగా ఇంటి బాధ్యతలకే పరిమితం అయిపోయాను. అయితే ఏదో వెలితిగా ఉండేది. అందుకే మా అమ్మాయి కాస్త పెద్దది కాగానే... ఒక కాలేజీ నుంచి వచ్చిన అవకాశాన్ని అంగీకరించాను. కానీ అక్కడ చేరేలోగా... స్థానికంగా ఉన్న అంధుల పాఠశాల సందర్శన నన్ను కొత్త దారిలో నడిపించింది.

**వారి భరోసాతో కళ్ళలో నీళ్ళు తిరిగాయి...**

నా భర్తకు చాలా సంవత్సరాలుగా ఒక అంధుల పాఠశాలకు విరాళాలు ఇవ్వడం ఆనవాయితీ. ఒకసారి ఆయనతోపాటు ఆ పాఠశాలకు వెళ్ళాను. అప్పుడు అక్కడ అడ్మిషన్లు జరుగుతున్నాయి. ఎంతోమంది పిల్లలు క్యూలో నిలబడి ఉన్నారు. 'అపరిచితమైన కొత్త ప్రదేశంలో ఎలా ఉండాలా?' అనే బాధ, దిగులు వారిలో కనిపిస్తున్నాయి. ఇంతలో ఒక పిల్లాడు ఆ క్యూ మధ్యలోనుంచి పరిగెత్తుతూ వచ్చాడు. దారిలో ఉన్న



నన్ను గట్టిగా పట్టుకున్నాడు. నేను అతని తల్లిని అనుకున్నాడు. ఇంటికి తీసుకువెళ్ళాలంటూ ఏడుస్తున్నాడు. ఈలోగా తల్లితండ్రులు వచ్చి అతన్ని తీసుకుపోయారు. నేను, నా భర్త తిరిగి వెళ్తున్నప్పుడు "ఈ పిల్లల కోసం ఏదైనా చెయ్యాలని ఉంది. ఇక్కడే టీచర్‌గా చేరాలనుకుంటున్నాను" అని చెప్పాను. నాకు గతంలో అనుభవం ఉంది కాబట్టి అక్కడ బోధకురాలుగా చేరడం కష్టం కాలేదు. అయితే చేరిన తరువాత మాత్రం ఎన్నో సవాళ్ళు ఎదురయ్యాయి. అప్పటికి నాకు బ్రెయిలీ రాకపోవడంతో బోధించడానికి తడబడ్డాను. కానీ క్రమంగా పిల్లలతో నాకు మంచి అనుబంధం ఏర్పడింది. నేను ఇబ్బంది పడుతున్నానని గ్రహించిన ఆ పిల్లలు "మీకు బ్రెయిలీ రాదని మమ్మల్ని వదిలేసి వెళ్ళొద్దు టీచర్! మీకు మేము నేర్పిస్తాం" అని భరోసా ఇచ్చినప్పుడు నాకు కళ్ళలో నీళ్ళు తిరిగాయి. ఆ తరువాత బ్రెయిలీ నేర్చుకున్నాను. వారితో మమేకమెన నేను మూడేళ్ళ తరువాత ఆ ఉద్యోగం మానెయ్యాల్సి వచ్చింది.

**ఆ ధోరణి భరించలేక...**

పిల్లలకు వారి వైకల్యాన్ని పదేపదే గుర్తు చేసేలా వ్యవహరించకూడదనేది నా ఉద్దేశం. "వారూ అందరు పిల్లల్లాంటివారే. అల్లరి చేస్తారు. ఆటలు ఆడతారు. కొత్త విషయాలు తెలుసుకోవాలని ఉత్సాహపడతారు. వారికీ ఇష్టాయిష్టాలుంటాయి. ఇవేవీ పట్టించుకోకుండా... వారు కుంగిపోయేలా ప్రవర్తించకూడదు" అని నేను చాలా సందర్భాల్లో స్కూల్ నిర్వాహకులకు చెప్పాను. కానీ పట్టించుకోలేదు. ఆ ధోరణి భరించలేక... రాజీనామా చేశాను. తరువాత ఒక రోజు ఆ స్కూల్ విద్యార్థి నన్ను వెతుక్కుంటూ వచ్చాడు. అతను చదువుతున్నది తొమ్మిదోతరగతి. కానీ వయసు పద్దెనిమిదేళ్ళు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం... అతను వయోజనుడయ్యాడు కాబట్టి బ్లయిండ్ స్కూల్‌లో అతను ఉండడం కుదరదు. అతని చదువు, వసతి, భోజన ఖర్చులను అతనే సంపాదించుకోవాలి. అందుకని అతణ్ణి స్కూల్‌లోంచి బయటకు పంపేశారు. అతణ్ణి తల్లితండ్రులు ఎప్పుడో వదిలేశారు. ఎక్కడికి వెళ్ళాలో తెలియక... మూడు వారాలపాటు సరైన తిండి లేకుండా రోడ్ల మీద తిరిగాడు. చివరకు మా ఇంటికి వచ్చాడు. ఆ పిల్లవాడికి ఆశ్రయం కల్పించి, అతని చదువుకు సాయం చేశాను. ఎంతో కష్టపడి చదివిన అతను పదోతరగతిలో నూరుశాతం మార్కులు తెచ్చుకునప్పుడు... తీవ్రమైన ఉద్వేగానికి గురయ్యాను. మానవీయత కరువైన విధానాల వల్ల ఇలాంటి ఎందరో పిల్లల జీవితాలు నాశనమైపోతున్నాయనే ఆవేదన కలిగింది. సమాజం వారికి సాయం చెయ్యడానికి ముందుకురాదు. ఆర్థిక స్థోమత లేని కుటుంబాలు వారిని భారంగా చూస్తాయి. ఈ పరిస్థితిలో... ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదురుచూడడం కన్నా... నేనే వారికో దారి చూపాలనుకున్నాను. 1996లో... 'నివంత్ అంధ్ ముక్త వికాసాలయ్' పేరుతో ఒక సంస్థను ప్రారంభించాను.

**ఆ నమ్మకం ఉంది...**

ఇరవై తొమ్మిది ఏళ్ళ క్రితం... ఒకే ఒక విద్యార్థితో మొదలైన మా 'నివంత్' ఇప్పుడు విద్య, జీవన నైపుణ్యాలను నేర్పిస్తూ, భావోద్వేగమైన మద్దతును అందించే కేంద్రంగా అభివృద్ధి చెందింది. అప్పట్లో మాకు వనరులు, నిధులు తక్కువగా ఉండేవి. బ్రెయిలీ వచ్చిన విద్యార్థులు తక్కువ. బ్రెయిలీలో పుస్తకాలను చేతుల్తో రాసుకోవలసి వచ్చేది. అలా దాదాపు 300కు పైగా పుస్తకాలను మా విద్యార్థులు ఎంతో శ్రమ పడి రాశారు. 2007లో బ్రెయిలీ ప్రింటర్ సమకూర్చుకోవడంతో.. ఈ పని సులభం అయింది. ఆ తరువాత 'విజన్ అన్‌లిమిటెడ్' అనే లైబ్రరీని ఏర్పాటు చేశాం. మూడువేలకు పైగా పుస్తకాలు అందులో ఉన్నాయి. రోటరీ క్లబ్ లాంటి సంస్థల సహాయంతో.... పాఠ్య, పాఠ్యేతర అంశాలతో మేము ఏడాదికి లక్షన్నర పేజీలకు పైగా బ్రెయిలీ పుస్తకాలను ముద్రిస్తున్నాం. మహారాష్ట్ర వ్యాప్తంగా పదిహేడు కేంద్రాల్లో ఈ లైబ్రరీ అంధులకు సేవలు అందిస్తోంది. మా సంస్థలో ఇప్పటివరకూ 3,500 మందికి పైగా అంధ బాలలు ఆశ్రయం పొందారు. అందరూ స్వతంత్రంగా జీవించే నైపుణ్యాలను సాధించారు. ఈ ప్రయత్నంలో. నా భర్త, కుమార్తె కూడా నాకు పూర్తి మద్దతుగా నిలుస్తున్నారు. వారి సహకారంతోనే 'స్వలేఖన్ టైపింగ్ ట్యూటర్' అనే యాప్‌ను ఆరేళ్ళ కిందట ఆవిష్కరించాం. అనేక భాషల్లో టైపింగ్‌ను నేర్పే ఈ యాప్ ద్వారా... అంధులైన విద్యార్థులు ఎవరి సాయం లేకుండా పరీక్షలు రాయవచ్చు. పుణేలో కొన్ని అంధ బాలల పాఠశాలల్లో పిల్లలకు ఈ యాప్ వినియోగంలో శిక్షణ ఇస్తున్నాం. 2,000 మందికి పైగా పిల్లలు దీన్ని ఉపయోగిస్తున్నారు. అలాగే... మేము సొంతంగా 'టెక్ విజన్' అనే సాఫ్ట్‌వేర్‌ను రూపొందించుకున్నాం. దీనిలో వ్యాపార అవకాశాలు ఉన్నాయనే విషయం గ్రహించి... ఇరవైమంది అంధ విద్యార్థుల బృందంతో ఒక కంపెనీని ఏర్పాటు చేశాం. ఇప్పుడు ఈ కంపెనీ ద్వారా ఏడాదికి నాలుగైదు కోట్ల రూపాయల లాభం వస్తోంది. అలాగే మా విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తోంది. వెనక్కి తిరిగి చూసుకుంటే ఎంతో సంతృప్తిగా అనిపిస్తోంది. ఇంకా చేయాల్సింది ఎంతో ఉందని నాకు తెలుసు. కానీ నా తరువాత ఈ బాధ్యతను మా విద్యార్థులు ఇంకా సమర్థవంతంగా నిర్వర్తిస్తారనే నమ్మకం నాకుంది."



# కరెంట్ బిల్‌ని ఇలా తగ్గించుకోండి..!

వేసవికాలం వస్తోంది అనగానే అందరిలో కరెంట్ బిల్‌కు సంబంధించిన ఆందోళన ప్రారంభమౌతుంది. ఇంట్లో విద్యుత్ వినియోగానికి సంబంధించి చిన్న జాగ్రత్తలు పాటిస్తే... కరెంట్ బిల్ భారీగా పెరగకుండా చేయవచ్చని నిపుణులు చెబుతున్నారు. వాటి గురించి తెలుసుకుందాం.

ఎల్‌ఈడీ బల్బుల వల్ల విద్యుత్ వినియోగం తగ్గుతుంది. ఇంట్లోని ప్రతిగదిలో ట్యూబ్‌లైట్‌తోపాటు ఎల్‌ఈడీ బల్బును కూడా ఏర్పాటు చేసుకోవడం మంచిది. పిల్లలు చదువుకునేటప్పుడు ట్యూబ్‌లైట్‌ను మిగిలిన అన్ని సందర్భాల్లో ఎక్కువగా ఎల్‌ఈడీ బల్బులను ఉపయోగించడం వల్ల కొంతమేర కరెంట్ బిల్లు తగ్గించుకోవచ్చు.

వేసవికాలంలో చాలామంది ఇళ్లలో ఏసీని ఉపయోగిస్తూ ఉంటారు. ఏసీ వేసేముందు కిటికీలు, తలుపులు మూసివేయాలి. ఏసీని 26 డిగ్రీల వద్ద ఉంచి గది మొత్తం చల్లగా అయిన తరవాత ఆపివేయాలి. నాన్ ఇన్వర్టర్ ఏసీకి బదులు ఇన్వర్టర్ ఏసీని ఎంచుకోవడం మంచిది. ఇన్వర్టర్ ఏసీ......అవసరం మేరకు కంప్రెసర్ వేగాన్ని నియంత్రిస్తుంది. దీనివల్ల ఎక్కువగా విద్యుత్ వినియోగం కాదు. కరెంట్ బిల్ కూడా తగ్గుతుంది. సాధ్యమైనంత వరకు ఏసీకి బదులు కూలర్ వాడుకోవడం మేలు.

హాల్, లివింగ్ రూమ్, స్టడీరూమ్ ఇలా ప్రతి గదిలో అవసరమైనప్పుడు మాత్రమే ఫ్యాన్ వేసుకోవాలి. గది నుంచి బయటికి వస్తూ ఫ్యాన్‌ని ఆపివేయడం మర్చిపోవద్దు. ఈ అంశానికి సంబంధించి పిల్లలకు అర్థమయ్యేలా వివరించడం మంచిది. దుమ్ము, ధూళి పేరుకుంటే ఫ్యాన్ ఎక్కువ విద్యుత్‌ని వినియోగించుకుంటుంది. వారానికి ఒకసారి ఇంట్లోని ఫ్యాన్లను తప్పనిసరిగా శుభ్రం చేయాలి.

మైక్రోవేవ్ ఎక్కువగా విద్యుత్‌ను వినియోగించుకుంటుంది. దీనిని ఉపయోగించుకున్న తరవాత వెంటనే పవర్ బటన్‌ను ఆపివేయాలి. అలాగే స్టాండ్‌బై మోడ్‌లో ఉంచకూడదు.

ఫ్రిజ్ వాడకంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలి. ఫ్రీజర్లో ఎక్కువగా ఐస్ గడ్డకడితే విద్యుత్ ఎక్కువగా వినియోగమవుతుంది. మూడు రోజులకు ఒకసారి ఫ్రిజ్‌ను పరిశీలించి డీఫ్రాస్ట్ చేయాలి. ఫ్రిజ్ కొనేటప్పుడు ఎక్కువ స్టార్లు ఉన్నది తీసుకోవాలి. ఐదు స్టార్లు ఉంటే... విద్యుత్ వినియోగం తక్కువగా ఉంటుంది.


గీజర్‌లో నీటిని వేడిచేసిన వెంటనే స్నానాదికాలు ముగించాలి. ఇంట్లో పెద్ద గీజర్ ఉంటే అందులో నీటిని ఒకేసారి వేడిచేసి కుటుంబసభ్యులంతా ఒకరి తరవాత ఒకరు స్నానం ముగించేలా చూసుకోవాలి.

వాషింగ్ మెషిన్‌లో సూచించిన లోడ్‌కు తగ్గట్టు దుస్తులు వేయాలి. అంతకు మించి

# ఆమె లక్ష్యం, గమ్యం... ఏడు ఖండాల్లో ఏడు శిఖరాలు

సామాన్య కుటుంబంలో పుట్టిన ఆమె అసాధారణమైన మార్గాన్ని ఎంచుకున్నారు. ఏడు ఖండా ల్లోని ఏడు పర్వతాల ఆరోహణ లక్ష్యంగా సాగుతున్న ఆమె ప్రయాణం... ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం నాడు అయిదో శిఖరాగ్రాన్ని చేరుకుంది. అర్జెంటీనాలోని అకాంగోవా పర్వతంపై భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసి... 'భారత్‌మాతాకీ జైసామాన్య కుటుంబంలో పుట్టిన ఆమె అసాధారణమైన మార్గాన్ని ఎంచుకున్నారు. ఏడు ఖండాల్లోని ఏడు పర్వతాల ఆరోహణ లక్ష్యంగా సాగుతున్న ఆమె ప్రయాణం... ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం నాడు అయిదో శిఖరాగ్రాన్ని చేరుకుంది. అర్జెంటీనాలోని అకాంగోవా పర్వతంపై భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసి... 'భారత్‌మాతాకీ జై సామాన్య కుటుంబంలో పుట్టిన ఆమె అసాధారణమైన మార్గాన్ని





ఎంచుకున్నారు. ఏడు ఖండాల్లోని ఏడు పర్వతాల ఆరోహణ లక్ష్యంగా సాగుతున్న ఆమె ప్రయాణం... ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం నాడు అయిదో శిఖరాగ్రాన్ని చేరుకుంది. అర్జెంటీనాలోని అకాంగోవా పర్వతంపై భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసి... 'భారత్‌మాతాకీ జై' అంటూ ఆమె చేసిన నినాదం కొండ కోనల్లో ప్రతిధ్వనించింది. రెట్టించిన ఉత్సాహంతో మరో రెండు పర్వతాల అధిరోహణకు సిద్ధమవుతున్న తెలుగు యువతి పడమటి అన్విత సాహసోపేతమైన కథ ఇది..."పర్వతారోహణకు ధైర్య సాహసాలతోపాటు వాతావరణ పరిస్థితులను తట్టుకొనే దారుఢ్యం, ఓర్పు, సమయస్ఫూర్తి ఉండాలి. దాని కోసం నిరంతరమైన సాధన అవసరం అవుతుంది. దక్షిణ అమెరికాలోని అర్జెంటీనాలో ఉన్న అకాంగోవా పర్వతారోహణ కూడా ఎన్నో సవాళ్ళు విసిరింది. ఈ నెల (2025 జనవరి) 10వ తేదీన మన దేశంలో బయలుదేరి... 12వ తేదీన అర్జెంటీనా చేరుకున్నాను. సముద్ర మట్టానికి 6,961 మీటర్ల ఎత్తులో ఉన్న అంకాగోవా పర్వతాన్ని ఎక్కడానికి అవసరమైన డాక్యుమెంటేషన్ పూర్తి చేశాను. మా బృందంలో మొత్తం తొమ్మిదిమంది ఉన్నాం. అయిదుగురు మహిళలం, నలుగురు పురుషులు. మేము 13వ తేదీన బేస్‌క్యాంప్ నుంచి పర్వతారోహణ ప్రారంభించాం. మైనస్ 25 నుంచి మైనస్ 30 డిగ్రీల అతి శీతలమైన వాతావరణంలో, తీవ్రమైన చలిగాలుల మధ్య మా యాత్ర సాగింది. బేస్‌క్యాంపనకు, గమ్యానికి మధ్య 70 శాతం భాగం మంచుతో కప్పేసి ఉంది. మిగిలిన భాగమంతా జారుడుగా ఉన్న రాళ్ళ మార్గం. దాదాపు 6 వేల మీటర్ల ఎత్తుకు చేరుకొనేసరికి... పరిస్థితులను భరించలేక ఆరుగురు వెనుతిరిగారు. ఇద్దరు పురుషులు, నేను మాత్రమే గమ్యాన్ని చేరుకోగలిగాం. 13 రోజులపాటు సాగిన మా ఆరోహణ.... మన గణతంత్ర దినమైన జనవరి 26వ తేదీ ఉదయంఅకాంగోవా శిఖరాగ్రం దగ్గర ముగిసింది. అక్కడ మన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశాను. 'భారత్ మాతాకీ జై' అని నినదిస్తూ మన దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపాను. ఆ క్షణంలో... నాలో ఏదో మహత్తరమైన భావోద్వేగం.

**భువనగిరి ఖిల్లా మీద...**

మాది తెలంగాణలోని యాదాద్రి-భువనగిరి జిల్లా భువనగిరి. నాన్న పడమటి మధుసూదన్‌రెడ్డి వ్యవసాయం చేస్తారు. అమ్మ చంద్రకళ అంగన్వాడీ టీచర్. నాలుగేళ్ళ క్రితం ఎంబీయే పూర్తి చేశాను. పర్వతారోహణ పట్ల నా ఆసక్తిని గమనించిన ట్రాన్సెండ్ అడ్వంచర్ ప్రైవేట్ లిమిటెడ్ ఎం.డి. ఎవరెస్టర్ శేఖర్‌బాబు ఆ దిశగా ప్రోత్సహించారు. ఆయన పర్యవేక్షణలో భువనగిరి ఖిల్లా మీద నా ప్రాథమిక శిక్షణ సాగింది. అప్పుడే ఏడు ఖండాల్లోని ఏడు ఎత్తైన పర్వతాలను అధిరోహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. దేశ, విదేశాల్లోని అనేక పర్వతాల ఆరోహణతో నా సామర్థ్యానికి మెరుగులు దిద్దుకున్నాను. ఆఫ్రికా ఖండంలో... సముద్రమట్టానికి 5,896 మీటర్ల ఎత్తులో ఉన్న ఖిలిమంజారోను 2020 జనవరిలో అధిరోహించడంతో నా సప్త ఖండాల పర్వతారోహణ మొదలయింది. 2021 డిసెంబరు 7న 5,642 మీటర్ల ఎత్తైన ఎల్‌బ్రస్ (యూరప్), 2022 మే 16న ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 8,848.86 మీటర్ల ఎవరెస్ట్ శిఖరం (ఆసియా ఖండం), 2022 డిసెంబరు 17న సముద్రమట్టానికి 4,892 మీటర్ల ఎత్తులో ఉన్న విన్సన్ (అంటార్కిటికా) పర్వతాలను అధిరోహించాను.

అయిదవదిగా... దక్షిణ అమెరికా ఖండంలోని అకాంగోవా కూడా పూర్తయింది. దీనికి హైదరాబాద్‌కు చెందిన అన్విత కన్‌స్ట్రక్షన్స్ ఆర్థిక సాయం చేసింది. ట్రాన్సెండ్ అడ్వెంచర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రమోటర్‌గా వ్యవహరించింది.

ప్రస్తుతం అన్విత ట్రాన్సెండ్ అకాడమీ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్‌గా పని చేస్తున్నాను. ఇంకా... ఉత్తర అమెరికా ఖండంలోని అలస్కాలో... సముద్ర మట్టానికి 6,990 మీటర్ల ఎత్తులో ఉన్న డెనాలీ పర్వతాన్ని, అస్ట్రేలియాలో సముద్రమట్టానికి 2,228 మీటర్ల ఎత్తైన ఖోజిస్కో పర్వతాన్ని అధిరోహించాలి. త్వరలోనే వాటిని కూడా ఎక్కి... నా లక్ష్యాన్ని నెరవేర్చుకుంటాను.'

# నవ బిజినెస్






## టారిఫ్‌ల ప్రభావం స్వల్పమే

**హైదరాబాద్-నవభూమి:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్‌పై రోజుకొక బాంబు పేలుస్తుండటంపై బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి స్పందించారు. ఈ ప్రతీకార సుంకాల విధించడం వల్ల భారత్‌పై స్వల్ప ప్రభావం మాత్రమే చూపనున్నదన్నారు. హైదరాబాద్‌లో బ్యాంక్ అనుబంధ సంస్థ ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ఏర్పాటు చేసిన ప్రత్యేక హెల్త్ ఇన్సూరెన్స్ శాఖను ఆయన శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..టెక్స్‌టైల్స్, జెమ్స్ అండ్ జ్యూవెల్లరీ, సముద్రపు ఉత్పత్తులపై ప్రభావం చూపనున్నప్పటికీ మిగతా రంగాలపై పెద్దగా చూపదన్నారు. టారిఫ్‌లపై రెగ్యులేటరీలతో కలిసి పనిచేస్తున్నట్టు, త్వరలో ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్టు చెప్పారు. ట్రంప్ టారిఫ్‌లతో ఒక భారతేకాదు ఇతర దేశాలు కూడా తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. మరోవైపు, గ్రూపునకు చెందిన ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ అండ్ అసెట్ మేనేజ్‌మెంట్, ఎస్బీఐ మ్యూచువల్ ఫండ్ సంస్థలు ఐపీవోకి వచ్చే అవకాశాలున్నాయని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌లలో భవిష్యత్తులో 30 బీమా శాఖలను నెలకొల్పబోతున్నట్టు ఆయన ప్రకటించారు. వీటిలో తెలంగాణలో 15, ఏపీల్లో మరో 15 శాఖలను ప్రారంభించనున్నది. ఇరు రాష్ట్రాల్లో చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి ఆరోగ్య బీమా పాలసీలు తీసుకోలేదని, వారికి అన్ని రకాలుగా సేవలు అందించాలనే ఉద్దేశంతో 2,100 హాస్పిటల్స్‌తో జట్టుకట్టినట్టు చెప్పారు.

## స్థిరంగా బంగారం ధర.. ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

**న్యూఢిల్లీ-నవభూమి:** అంతర్జాతీయంగా నెలకొన్ని అనిశ్చితుల కారణంగా పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గ చూపుతుండడం బంగారం ధరల పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (ఆగస్టు 10న) ఉదయం 6.30 గంటల సమయానికి పలు నగరాల్లో బంగారం ధర ఎలా ఉందో తెలుసుకుందాం..

భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గ చూపుతుండడంతో బంగారం ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. బంగారం ధర మళ్లీ ఆల్‌టైమ్ గరిష్టానికి చేరువ అవుతోంది. ఈ నేపథ్యంలో 1, 03, 040కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 94, 450కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే బంగారం ధర స్వల్పంగా తగ్గింది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 03, 190కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 94, 600కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 03, 040కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 94, 450కి చేరింది. వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)

హైదరాబాద్‌లో రూ. 1, 03, 040, రూ. 94, 450
విజయవాడలో రూ. 1, 03, 040, రూ. 94, 450
ఢిల్లీలో రూ. 1, 03, 190, రూ. 94, 600
ముంబైలో రూ. 1, 03, 040, రూ. 94, 450
వడోదరలో రూ. 1, 03, 090, రూ. 94, 500
కోల్‌కతాలో రూ. 1, 03, 040, రూ. 94, 450
చెన్నైలో రూ. 1, 03, 040, రూ. 94, 450
బెంగళూరులో రూ. 1, 03, 040, రూ. 94, 450
కేరళలో రూ. 1, 03, 040, రూ. 94, 450
పుణెలో రూ. 1, 03, 040, రూ. 94, 450

ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)

హైదరాబాద్‌లో రూ. 1, 27, 000
విజయవాడలో రూ. 1, 27, 000
ఢిల్లీలో రూ. 1, 17, 000
చెన్నైలో రూ. 1, 27, 000
కోల్‌కతాలో రూ. 1, 17, 000
కేరళలో రూ. 1, 27, 000
ముంబైలో రూ. 1, 17, 000
బెంగళూరులో రూ. 1, 17, 000
వడోదరలో రూ. 1, 17, 000
అహ్మదాబాద్‌లో రూ. 1, 17, 000



## త్వరలో పబ్లిక్ ఇష్యూకి ఎస్‌బీఐ ఎంఎఫ్ జనరల్ ఇన్సూరెన్స్




**హైదరాబాద్-నవభూమి:** దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ).. తన రెండు అనుబంధ సంస్థలను స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ చేసేందుకు సిద్ధమవుతోంది. బ్యాంక్ అనుబంధ సంస్థలైన ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్, అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ సంస్థలను పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ)కి తీసుకువచ్చే విషయాలను పరిశీలిస్తున్నట్లు ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి వెల్లడించారు. శనివారం నాడిక్కడ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లో ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్.. ప్రత్యేక హెల్త్ ఇన్సూరెన్స్ శాఖలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఈ రెండు అనుబంధ సంస్థలను మార్కెట్లో లిస్టింగ్ చేసే విషయాన్ని చురుగ్గా పరిశీలిస్తున్నట్లు ఆయన చెప్పారు. అయితే ఎప్పటిలోగా వీటిని లిస్ట్ చేయాలనే దానిపై ఇంకా ఒక నిర్ణయం తీసుకోలేదన్నారు. ఎస్‌బీఐ కింద మొత్తం 18 నాన్ బ్యాంకింగ్ అనుబంధ సంస్థలున్నాయని, వీటిల్లో జీవిత బీమా, బీమాయేతర, మ్యూచువల్ ఫండ్స్ వంటి సంస్థలు ప్రపంచ స్థాయి ఆర్థిక సర్వీసులు అందిస్తున్నాయని తెలిపారు. ఈ అనుబంధ సంస్థల్లో ఎస్‌బీఐ రూ.6,500 కోట్లు పెట్టుబడిగా పెడితే ప్రస్తుతం వీటి విలువ రూ.4 లక్షల కోట్లకు చేరుకుందని శెట్టి వివరించారు.సుంకాల ప్రభావం పరిమితమే..అమెరికా గరిష్ఠ సుంకాల ప్రభావం భారత్‌పై అంతగా ఉండదని ఎస్‌బీఐ చైర్మన్ శెట్టి తెలిపారు. భారత్ నుంచి అమెరికా సహా వివిధ దేశాలకు పెద్దఎత్తున ఎగుమతులు జరుగుతున్నాయని, దీంతో సుంకాల ప్రభావం తక్కువగా ఉంటుందని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. రసాయనాలు, టెక్స్‌టైల్స్, వజ్రాభరణాలు, ఆక్వా రంగంపై మాత్రమే ఈ సుంకాల ప్రభావం అధికంగా ఉండనుందని, అయితే ఈ రంగాలకు ఎస్‌బీఐ ఇచ్చిన రుణాలు కూడా చాలా పరిమిత స్థాయిలోనే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ ఈ రంగాలకు ప్రభుత్వం ఉపశమనం కల్పించాలని నిర్ణయిస్తే అప్పటి పరిస్థితుల ఆధారంగా తాము ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందని ఆయన వివరించారు.ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో హెల్త్ ఇన్సూరెన్స్ కోసం ప్రత్యేక శాఖలను ప్రారంభించింది. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన పట్టణాల్లో మొత్తం 30 ప్రత్యేక శాఖలను ప్రారంభించినట్లు ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈఓ నవీన్ చంద్ర ఝూ వెల్లడించారు. అందరికీ ఆరోగ్య బీమా అందుబాటులోకి తీసుకురావాలన్న ఉద్దేశంతో వీటిని ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. భవిష్యత్‌లో వీటిని దేశవ్యాప్తంగా విస్తరించనున్నట్లు ఆయన చెప్పారు. సంస్థకు చెందిన అన్ని రకాల బీమా ఉత్పత్తులు ఈ శాఖల్లో అందుబాటులో ఉంటాయని ఝూ తెలిపారు.

## కోటక్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ఫండ్





**హైదరాబాద్-నవభూమి:** కోటక్ మహీంద్రా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ.. నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ఫండ్‌ను ప్రారంభించింది. ఇది ఓపెన్ ఎండెడ్ పథకం. మార్కెట్ క్యాపిటలైజేషన్, గడచిన ఆరు నెలల్లో రోజువారీ టర్నోవర్ టర్నోవర్ ఆధారంగా కంపెనీలను ఎంపిక చేసుకుని ఈ ఫండ్ పెట్టుబడులు పెట్టనుంది. ఈ ఫండ్ కనీస పెట్టుబడి రూ.100. ముగింపు తేదీ ఈ నెల 11.

# మ్యూచువల్ ఫండ్స్‌లో మరో 3 కొత్త పథకాలు..




**హైదరాబాద్-నవభూమి:** మీరు మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తున్నారా? హైరిటర్న్స్ కోసం కొత్త ఫండ్ పథకాల కోసం వేచి చూస్తున్నారా? అయితే ఈ వారం మూడు కొత్త పథకాలు లాంచ్ అవుతున్నాయి. ఈ వారం మూడు పాసివ్ మ్యూచువల్ ఫండ్స్ సబ్‌స్క్రిప్షన్ ఓపెన్ అవుతున్నాయి. కొత్త పథకాల ద్వారా తమ పోర్ట్‌ఫోలియోను వైవిధ్యభరితం చేయాలని ఏఎంసీలు భావిస్తున్నాయి. ఈ మూడు ఫండ్లలో ఒకటి కమోడిటి, ఒక ఈక్విటీ, మరోకటి హైబ్రిడ్ ఆధారిత ఫండ్స్ ఉన్నాయి. ఎడెల్వేయిస్ మ్యూచువల్ ఫండ్ నుంచి ఒక స్కీమ్ లాంచ్ అవుతుండగా మీరే అసెట్ మ్యూచువల్ ఫండ్ నుంచి రెండు పథకాలు వస్తున్నాయి.ఎడెల్వేయిస్ మల్టీ అసెట్ ఓమ్ని ఫండ్ ఎడెల్వేయిస్ మల్టీ అసెట్ ఓమ్నీ ఫండ్ ఆఫ్ ఫండ్ సబ్ స్క్రిప్షన్ ఆగస్టు 12, 2025 తేదీన మొదలవుతోంది. ఆగస్టు 26, 2025 తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ. 100గా నిర్ణయించారు.మీరే అసెట్ గోల్డ్ సిల్వర్ పాసివ్ ఫండ్ ఆఫ్ ఫండ్ తో పాటు మీరే అసెట్ మల్టీ ఫ్యాక్టర్ పాసివ్ ఫండ్ ఆఫ్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఆగస్టు 11, 2025 తేదీన మొదలవుతోంది. యూనిట్ల కొనుగోలు కోసం ఆగస్టు 25వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. ఈ రెండు పథకాల్లో కనీస పెట్టుబడి రూ. 5000 గా నిర్ణయించారు.మ్యూచువల్ ఫండ్స్‌లోనూ హైరిస్క్ ఉంటుంది. ఈక్విటీ ఆధారిత ఫండ్లు మార్కెట్ ఒడుదొడుకులకు లోనవుతుంటాయి. ఇన్వెస్టర్ తన రిస్క్ సామర్థ్యం, పెట్టుబడి లక్ష్యం, భవిష్యత్తు అవసరాల వంటి వివిధ అంశాల ఆధారంగా పోర్ట్ ఫోలియో నిర్మించుకోవాలి. ఎంచుకునే స్కీమ్ తమ లక్ష్యాలను చేరుకోగలదా అనే విషయాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. సరైన ఫండ్ ఎంచుకుని దీర్ఘకాలం పాటు కొనసాగినప్పుడే హైరిటర్న్స్ పొందేందుకు అవకాశం ఉంటుంది.

## ధర రూ.20 మాత్రమే.. 100 షేర్లు కొంటే 50 షేర్లు ఉచితం.. లక్షను రూ.6 లక్షలు చేసిన స్టాక్ ఇదే



**హైదరాబాద్-నవభూమి:** స్మాల్ క్యాప్ కేటగిరి, ట్రేడింగ్ రంగానికి చెందిన చంద్ర ప్రభు ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ తమ షేర్ హోల్డర్లకు అదిరే శుభవార్త అందించింది. కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఇటీవలే సమావేశమై బోనస్ షేర్లు జారీ చేసేందుకు ఆమోదం తెలుపారు. ఈ బోనస్ ఇష్యూ రికార్డ్ తేదీలోపు షేర్లు కొన్న వారికి అర్హత లభిస్తుంది. 2 షేర్లు కొన్న వారికి 1 షేరు ఉచితంగా బోనస్ రూపంలో లభిస్తుంది. మరోవైపు ఈ షేర్ గతవారం రోజుల్లో 10 శాతం లాభాన్ని అందించింది. చంద్ర ప్రభు ఇంటర్నేషనల్ లిమిటెడ్ అనేది ఒక పెన్నీ స్టాక్ .కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. చంద్ర ప్రభు ఇంటర్నేషనల్ కంపెనీ బోర్డు డైరెక్టర్స్ 1:2 రేషియోలో బోనస్ షేర్లు జారీ చేయడానికి ఆమోదం తెలుపారు. అంట రికార్డు తేదీ నాటికి రూ. 2 ఫేస్ వ్యాల్యూ ఉన్న 2 ఈక్విటీ షేర్లను డీమ్యాట్ అకౌంట్లో కలిగి ఉన్న వారికి రూ. 2 ఫేస్ వ్యాల్యూ ఉండే 1 ఈక్విటీ షేరును బోనస్ రూపంలో ఉచితంగా అందించేందుకు కంపెనీ డైరెక్టర్లు ఆమోదం తెలిపారు. ఈ బోనస్ షేర్ల జారీ రికార్డు తేదీని త్వరలోనే ప్రకటించనున్నట్లు కంపెనీ తెలిపింది. రికార్డు డేట్ లోపు ఎవరైతే షేర్లను తమ డీమ్యాట్ ఖాతాలో కలిగి ఉన్నట్లయితే వారికి ఈ బోనస్ షేర్లు అక్టోబర్ 7వ తేదీన పొందుతారని కంపెనీ తెలిపింది.

క్రితం రోజు స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ సెషన్లో చంద్ర ప్రభు ఇంటర్నేషనల్ లిమిటెడ్ షేరు 0.096 శాతం లాభంతో రూ. 20.90 వద్ద ముగిసింది. ఈ షేరు 52 వారాల గరిష్ఠ రేటు రూ. 33.40, కనిష్ఠ ధర రూ. 15.88 వద్ద ఉన్నాయి. గత వారంలో ఈ షేరు ధర 10 శాతం లాభాన్ని అందించింది. గత నెల రోజుల్లో 6 శాతం పెరిగింది. గత ఆరు నెలల్లో 11 శాతం నష్టపోయింది. గత ఏడాదిలో 13 శాతం నష్టపోయింది. గత ఐదేళ్లలో 528 శాతం లాభాన్ని అందించి మల్టీబ్యాగర్ స్టాక్స్‌లో ఒకటిగా నిలిచింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 39 కోట్ల వద్ద ఉంది.ఈ కథనం సమాచారం కోసమే. ఎవరినీ పెట్టుబడులు పెట్టాలని ప్రోత్సహించేందుకు కాదు. స్టాక్ మార్కెట్లో హైరిస్క్ ఉంటుంది. సరైన అవగాహన లేకుండా ఇన్వెస్ట్ చేస్తే మొత్తం కోల్పోయే ప్రమాదం ఉంటుంది. నిపుణుల సలహాలు తీసుకుని ఇన్వెస్ట్ చేయాలి.

## యాక్సిస్ బ్యాంక్ 'లాక్ ఎఫ్డీ' ఫీచర్.. డిజిటల్ మోసాలకు చెక్.. ఇలా యాక్టివేట్ చేసుకోండి!





**హైదరాబాద్-నవభూమి:** దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న క్రమంలో వినియోగదారుల భద్రత కోసం యాక్సిస్ బ్యాంక్ లాక్ ఎఫ్డీ అనే కొత్త ఫీచర్ ప్రవేశపెట్టింది. ఈ కొత్త ఫీచర్ ద్వారా ఫిక్స్‌డ్ డిపాజిట్లను డిజిటల్ మోసాల నుంచి కాపాడుకోవచ్చు. ఈ కొత్త ఫీచర్ అనేది యాక్సిస్ బ్యాంక్ మొబైల్ యాప్, బ్యాంక్ బ్రాంచు ద్వారా అందుబాటులో ఉంది. యాక్సిస్ బ్యాంక్ ఖాతాదారులు తమ డిపాజిట్లను సురక్షితంగా ఉంచుకోవడానికి ఈ ఫీచర్ ఉపయోగపడుతుంది. మరి అది ఎలా యాక్టివేట్ చేసుకోవాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.దేశంలో ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలు పెరిగిపోతున్న క్రమంలో బ్యాంకు కస్టమర్లు ఆందోళన చెందుతున్నారు. ఫిషింగ్, మాల్వేర్ దాడులు, ఖాతా హ్యాకింగ్ వంటి సంఘటనల వల్ల చాలా మంది తమ డబ్బు భద్రత గురించి ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు యాక్సిస్ బ్యాంక్ ఒక కొత్త ఫీచర్ తెచ్చింది. దీని ద్వారా కస్టమర్లు తమ ఫిక్స్‌డ్ డిపాజిట్లను (%ఖీఐ%లు) లాక్ చేసుకోవచ్చు. లాక్ ఎఫ్డీ అనేది డిజిటల్ మోసాల టర్మ్ డిపాజిట్లను రక్షించడానికి అందుబాటులోకి తెచ్చారు. ఈ కొత్త ఫీచర్ ద్వారా డిజిటల్ ఛానెళ్ల ద్వారా ఫిక్స్‌డ్ డిపాజిట్ల అకాల ముగింపును నిరోధించవచ్చు.

'లాక్ ఎఫ్డీ' ఫీచర్ ఎలా పనిచేస్తుంది అంటే.. కస్టమర్ లాక్ ఎఫ్డీని యాక్టివేట్ చేసిన తర్వాత, మొబైల్ బ్యాంకింగ్ లేదా ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా వారి ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను ముందుగా మూసివేసే అవకాశం ఉండదు. లాక్ చేసిన ఎఫ్‌డిని రద్దు చేసేందుకు కస్టమర్ తప్పనిసరిగా యాక్సిస్ బ్యాంక్ శాఖను సందర్శించాలి. అక్కడ వ్యక్తిగత ధ్రువీకరణ, భౌతిక గుర్తింపు తనిఖీలను పూర్తి చేయాలి.శాఖ సందర్శన ద్వారా అదనపు భద్రత లభిస్తుంది. అనధికార ఉపసంహరణల ప్రమాదాన్ని తగ్గించడానికి ఇది సహాయపడుతుంది. ఈ ప్రక్రియలో కఠినమైన గుర్తింపు ధ్రువీకరణ ఉంటుంది. దీని వలన మోసగాళ్లు నకిలీ డిజిటల్ ఆధారాలను ఉపయోగించడం కష్టమవుతుంది.

**లాక్ ఎఫ్డీని ఎలా యాక్టివేట్ చేయాలి?**

కస్టమర్లు ఈ ఫీచర్‌ను రెండు విధాలుగా యాక్టివేట్ చేసుకోవచ్చు. అందులో యాక్సిస్ బ్యాంక్ మొబైల్ యాప్‌లో లాగిన్ అయిన తర్వాత, మీ వివరాలకు వెళ్లి 'లాక్ ఎంచుకోవాలి.'లాక్ ఎఫ్డీ'తో పాటు, యాక్సిస్ బ్యాంక్ ఇటీవల తన మొబైల్ యాప్ కోసం ఇన్-యాప్ మొబైల్ ఓటీపీ ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. ఇది ఓటీపీ అంతరాయాన్ని నివారిస్తుంది, ప్రమాణీకరణను మెరుగుపరుస్తుంది. దీని వలన కస్టమర్‌లకు ఆన్‌లైన్ లావాదేవీలు సురక్షితంగా ఉంటాయి.

## బ్యాంకింగ్ సేవల్లో సమస్యలున్నాయా?



**హైదరాబాద్-నవభూమి:** ప్రస్తుతం రోజువారీ జీవితంలో ఆర్థిక లావాదేవీలు నిత్యకృత్యమై పోయాయి. అవి బ్యాంకుల ద్వారా కావచ్చు లేదా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు (ఎన్‌బీఎఫ్‌సీలు) లేదా డిజిటల్ పేమెంట్స్ కావచ్చు. టెక్నాలజీ పుణ్యమాని వీటి సేవలు ఎంత సులభమయ్యాయో.. అదే సమయంలో సమస్యలూ పెరిగిపోతున్నాయి. ఈ సమస్యలపై సంబంధిత సంస్థలకు ఫిర్యాదు చేసినా సరైన స్పందన ఉండదు. ఉన్నా.. అది మొక్కుబడిగానే ఉంటోంది. అయితే వీటన్నిటికి పరిష్కారం చూపేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) ప్రత్యేకంగా ఒక ఆన్‌లైన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చింది. లావాదేవీలు లేదా ఇతరత్రా బ్యాంకింగ్ సమస్యలు ఏమైనా ఉంటే ఖాతాదారులకు తన కంప్లయెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (సీఎంఎస్) ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఆర్‌బీఐ పరిష్కారం చూపుతోంది. ఆ వివరాలు మీకోసం..

సేవల్లో లోపాలు ఉంటే ముందు సంబంధిత బ్యాంకు, ఎన్‌బీఎఫ్‌సీ లేదా డిజిటల్ పేమెంట్ చానల్ పార్ట్‌నర్ కే ఫిర్యాదు చేయాలి. ఆ ఫిర్యాదును సంబంధిత సంస్థలు నెల రోజుల్లోగా పరిష్కరించాలి. ఈ నెల రోజుల్లో వాటి నుంచి సమాధానం రాకపోయినా, వచ్చినా వారి సమాధానం మీకు సంతృప్తికరంగా లేకపోయినా నేరుగా ఛిఝట.టఛజీ.చిటజ.జీ్న? పోర్టల్ ద్వారా ఆర్‌బీఐ కి ఫిర్యాదు చేయవచ్చు.

మీ ఫిర్యాదు అందిన వెంటనే ఆర్‌బీఐ.. పరిష్కారం కోసం సంబంధిత సంస్థలకు పంపిస్తుంది. సంబంధిత సంస్థలు దీనికి నిర్ణీత గడువులోగా సమాధానం ఇవ్వాలి. సమాధానం రాకుంటే అంబుడ్స్‌మన్ రంగంలోకి దిగుతుంది. ఇందుకు మీ నుంచి మరింత సమాచారం అవసరమైతే అడుగుతుంది. అవసరమనుకుంటే సంబంధిత సంస్థ, ఫిర్యాదు చేసిన ఖాతాదారుడి మ?ధ్య అంబుడ్స్‌మన్ మధ్యవర్తిత్వం వహించి సమస్య పరిష్కరిస్తుంది. సీఎంఎస్ పోర్టల్ ద్వారా అందే ఫిర్యాదుల్లో చాలా వరకు నెల రోజుల్లో పరిష్కారమవుతాయి. మధ్యవర్తిత్వం విఫలమైతే అంబుడ్స్‌మన్ నిర్ణయం తీసుకుంటుంది. ఆ నిర్ణయం మీకు అంగీకారమైతే సంబంధిత సంస్థలు నెల రోజుల్లోగా కచ్చితంగా దాన్ని అమలు చేయాలి.అంబుడ్స్‌మన్ తీర్పు ఫిర్యాదుదారుడికి నచ్చితే సరి. లేకపోతే తీర్పు వెలువడిన నెల రోజుల్లోగా ఆర్‌బీఐకే చెందిన అప్పిలేట్ అథారిటీకి అప్పీల్ చేసుకోవచ్చు. ఈ సంస్థ తీర్పు కూడా నచ్చకపోతే ఫిర్యాదుదారుడు కన్స్యూమర్ కోర్టు లేదా న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చు.ఆర్‌బీఐ సీఎంఎస్ పోర్టల్ సేవలు పూర్తిగా ఉచితం. బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు లేదా పేమెంట్ చానల్స్ ఆఫీసు మెట్లు ఎక్కకుండానే మీ ఫిర్యాదులను ఈ పోర్టల్ ద్వారా ఉచితంగా పరిష్కరించుకోవచ్చు. కాకపోతే అన్ని సాక్ష్యాలు పక్కాగా ఉండాలి.ఫిర్యాదులో మీ పేరు, ఫోన్ నంబరు, చిరునామా, సమస్య ఉన్న బ్యాంకు, ఎన్‌బీఎఫ్‌సీ వివరాలు, సమస్య వివరాలు ఇవ్వాలి. సమస్య పరిష్కారం కోసం ఆయా సంస్థలతో మీరు జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలు, ఫిర్యాదు రిఫరెన్స్ నంబర్లు, స్క్రీన్ షాట్ల వివరాలను కూడా అప్‌లోడ్ చేయాలి. ఈ వివరాల ఆధారంగా మీకు ఒక రిఫరెన్స్ నంబరు జనరేట్ అవుతుంది.

## తాజ్ జీవీకే లాభం రూ.36 కోట్లు



**హైదరాబాద్-నవభూమి:** జూన్ త్రైమాసికంలో తాజ్ జీవీకే హోటల్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ నికర లాభం దాదాపు మూడింతలై రూ.36.22 కోట్లకు పెరిగింది. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి కంపెనీ లాభం రూ.12.71 కోట్లుగా ఉంది. కాగా, ఆదాయం రూ.94.70 కోట్ల నుంచి రూ.128.29 కోట్లకు ఎగబాకింది. తమ సంస్థకిది అత్యుత్తమ తొలి త్రైమాసికమని తాజ్ జీవీకే చైర్మన్ జీవీకే రెడ్డి అన్నారు.

## పడకేసిన ఎంఎస్‌ఎంఈ.. అమలుకాని కేంద్ర సర్కార్ పథకాలు




**హైదరాబాద్-నవభూమి:** రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ(ఎంఎస్‌ఎంఈ)ల రంగం పూర్తిగా పడకేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయలోపంతో నరేంద్ర మోదీ సర్కార్ అమలుచేస్తున్న ఒక్క పథకం కూడా రాష్ట్రంలో అమలుకు నోచుకోవడంలేదు. కేంద్ర పథకాల ద్వారా ఎంతమంది ప్రయోజనం పొందుతు న్నారో.. అనే విషయం అటు ఎంఎస్‌ఎంఈ అధికారులకు, ఇటు రాష్ట్ర పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులకు కూడా తెలియదంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వాల మధ్య సమన్వయ లోపమే కారణం

రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ(ఎంఎస్‌ఎంఈ)ల రంగం పూర్తిగా పడకేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయలోపంతో నరేంద్ర మోదీ సర్కార్ అమలుచేస్తున్న ఒక్క పథకం కూడా రాష్ట్రంలో అమలుకు నోచుకోవడంలేదు. కేంద్ర పథకాల ద్వారా ఎంతమంది ప్రయోజనం పొందుతు న్నారో.. అనే విషయం అటు ఎంఎస్‌ఎంఈ అధికారులకు, ఇటు రాష్ట్ర పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులకు కూడా తెలియదంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పైరవీలు, పలుకుబడి ఉన్నవారికే సెంట్రల్ గవర్నమెంట్ పథకాల ప్రయోజనం అందుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్ఎస్ఎస్‌హెచ్ కింద ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన చిన్న పరిశ్రమలకు యంత్రాల కొనుగోలు చేసేందుకు గరిష్ఠంగా 40 శాతం సబ్సిడీతో రూ.25 లక్షల వరకు, పీఎంఈజీపీ కింద గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు పెట్టుకునే వారికి 25-35 శాతం సబ్సిడీ, పట్టణాల్లో 15-25 శాతం సబ్సిడీ, ఖాదీ గ్రామీణ ఉద్యోగ్ తదితర పథకాలు ఇందులో ముఖ్యమైనవి. అయితే, వివిధ పథకాలకు రాష్ట్రం నుంచి వేల సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ ప్రయోజనాలు అందుతున్నది మాత్రం అరకొర మందికే. సహజంగా కేంద్రం అమలుచేసే పథకాలకు రాష్ట్ర పరిశ్రమల శాఖ నోడల్ ఏజెన్సీగా ఉంటుంది. కానీ, ఈ పథకాల విషయంలో మాత్రం ప్రభుత్వ అధికారులు ఎవరికివారే అనే విధంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక పరిశ్రమలకు సంబంధించిన ఏ పథకమూ సక్రమంగా అమలు కావడంలేదని పరిశ్రమ వర్గాలు ఆందోళనవ్యక్తం చేస్తుండగా.. కనీసం కేంద్ర ప్రభుత్వ పథకాలైనా అమలవుతు న్నాయా.. అంటే వాటి పరిస్థితి కూడా అంతంత మాత్రంగానే ఉంది.

## తెలుగు రాష్ట్రాల్లో రూ.7,657 కోట్ల రుణాలు

**హైదరాబాద్-నవభూమి:** పిరామల్ ఫైనాన్స్ తెలుగు రాష్ట్రాల్లో తన వ్యాపారాన్ని విస్తరిస్తోంది. ప్రస్తుతం రెండు రాష్ట్రాల్లో 55 శాఖల ద్వారా వివిధ వర్గాలకు రూ.7,657 కోట్ల మేరకు రుణాలు మంజూరు చేసినట్టు కంపెనీ మార్కెటింగ్ హెడ్ అరవింద అయ్యర్ తెలిపారు. ఇందులో తెలంగాణ వాటానే రూ.5,000 కోట్ల నుంచి రూ.5,200 కోట్ల వరకు ఉందన్నారు. ఇది తమ మొత్తం రుణ పోర్టుఫోలియోలో పదిశాతమని తెలిపారు. ఎంఎసఎంఈలతో పాటు వ్యక్తిగత, గృహ రుణాలు, ఆస్తులు, మ్యూచువల్ ఫండ్స్ యూనిట్ల హామీపై తమ కంపెనీ రిటైల్ రుణాలు ఇస్తుందన్నారు. ఆదాయానికి సంబంధించి సరైన ధ్రువ పత్రాలు లేని వ్యక్తులకూ, కొన్ని షరతులకు లోబడి తాము రుణాలిస్తామని అయ్యర్ చెప్పారు. తామిచ్చే గృహ రుణాలపై వడ్డీ 9.9 శాతం నుంచి 14 శాతం వరకు ఉంటుందన్నారు.

## ఐసీఐసీఐ బ్యాంక్ షాక్..ఇకపై మినిమం అకౌంట్ బ్యాలెన్స్ రూ.50 వేలకు పెంపు

**హైదరాబాద్-నవభూమి:** మీరు ఐసీఐసీఐ బ్యాంక్ అకౌంట్ వాడుతున్నారా. అయితే ఈ వార్త మీ కోసమే. ఎందుకంటే తాజాగా ఐసీఐసీఐ బ్యాంక్ తన సేవింగ్స్ అకౌంట్ మినిమం బ్యాలెన్స్ విషయంలో కొత్త రూల్ తీసుకొచ్చింది. దీని ప్రకారం ముఖ్యంగా మెట్రో, అర్బన్ ఏరియాల్లో సేవింగ్స్ అకౌంట్‌లకు మినిమం బ్యాలెన్స్ రూ.10,000 నుంచి ఏకంగా రూ.50,000కి పెంచేసింది. ఈ కొత్త రూల్ ఆగస్టు 1, 2025 తర్వాత ఓపెన్ అయ్యే అన్ని కొత్త అకౌంట్‌లకు వర్తిస్తుంది. ఈ విషయం శనివారం బ్యాంక్ విడుదల చేసిన సర్క్యులర్‌లో స్పష్టం చేసింది.దీంతోపాటు సెమీ-అర్బన్, రూరల్ ఏరియాల్లో కూడా మినిమం బ్యాలెన్స్ పెంచారు. సెమీ-అర్బన్ ప్రాంతాల్లో ఇప్పటి వరకు రూ.5,000 మినిమం బ్యాలెన్స్ ఉంటే, ఇప్పుడు అది రూ.25,000కి పెరిగింది. అలాగే గ్రామీణ ప్రాంతాల బ్రాంచ్‌లలో రూ.2,500 నుంచి రూ.10,000కి పెంచారు. అంటే, ఇప్పుడు ఎక్కడైనా సరే, అకౌంట్‌లో ఎక్కువ బ్యాలెన్స్ మెయింటైన్ చేయాల్సి ఉంటుంది.మినిమం బ్యాలెన్స్‌తో పాటు, బ్యాంక్ క్యాష్ ట్రాన్సాక్షన్‌లపై కూడా కొత్త ఛార్జీలు విధించింది. ఇప్పుడు ఒక నెలలో మూడు ఫ్రీ క్యాష్ ట్రాన్సాక్షన్‌ల తర్వాత, అదనపు ట్రాన్సాక్షన్‌లకు (డిపాజిట్ లేదా విత్‌డ్రాయల్) రూ.150 వసూలు చేస్తారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 | హైదరాబాద్ | సోమవారం | 11 । ఆగస్టు ।




# మన్మథుడు అన్ను.. దిమ్మతిరిగే గ్లామర్ ట్రీట్

2002లో నాగార్జున హీరోగా వచ్చిన మన్మథుడు సినిమాతో ఎంట్రీ ఇచ్చి తెలుగు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న బ్యూటీ అన్ను అ ఒక్క సినిమాతో అప్పట్లో తన అందంతో యూత్‌ను కట్టి పడేసింది. ఆపై ఒకటి అరా తప్పితే పెద్దగా సినిమాల్లో కనిపించకపోయినా, సినిమాలకు దూరమై పాతికేళ్లైనా నేటికి ఆమెకి మంచి క్రేజ్ లాలనే ఉంటూ వచ్చిందిఇటీవల మజాకా సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చిన ఈ భామ పెళ్లై ఇద్దరు పిల్లలు ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో వరుసగా గ్లామరస్ ఫోటోషూట్స్ ఫోటోలు వదులుతూ సినిమా లవర్స్ ను కలవర పాటుకు గురి చేస్తోంది ట్రెండీ అవుట్‌ఫిట్స్, ఎలిగెంట్ లుక్స్‌తో పోస్ట్ చేస్తున్న ఫోటోలు నెటిజన్స్‌ను కట్టిపడేస్తున్నాయి. ఒకప్పుడు సిల్వర్ స్క్రీన్‌పై పక్కింటి అమ్మాయిగా మెప్పించిన ఈ బ్యూటీ, ఇప్పుడు సోషల్ మీడియా స్క్రీన్‌పై గ్లామర్ ట్రీట్ ఇస్తోంది.ఆమె తాజా ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్‌లో వైరల్ అవుతున్నాయి. అందం, ఆకర్షణ, క్లాస్ కాంబినేషన్‌గా కనిపిస్తున్న ఈ ఫోటోలు చూసి అభిమానులు ఖంగు తింటున్నారు.ఈ భామ ఏంటి ఈ స్థాయిలో రచ్చ చేస్తుందని కామెంట్లు చేస్తున్నారు. ఫ్యాషన్ సెన్స్, కంఫిడెంట్ లుక్స్‌తో అన్ను రానున్న రోజుల్లో మరిన్ని సర్‌ప్రైజ్ ఫోటోషూట్స్‌తో ఫ్యాన్స్ ను దిమ్మ తిరిగేలా చేసేలా కనిపిస్తోంది.





# నోరా 'ఓ మామా తెతెమా' పక్కా లోకల్ మాస్!



మనోహరిగా తెలుగు యువత మనసులు దోచుకుంది నోరా ఫతేహి. ఉర్రూత లూగించే స్టెప్పులతో, మైమరిపించే బోల్డ్ లుక్స్ తో కట్టిపడేసే ఈ బ్యూటీ, ఓవైపు సినిమాల్లో నటిస్తూనే, మరోవైపు బుల్లితెరపైనా రియాలిటీ షోల జడ్జిగా ఆర్జిస్తోంది. నోరా ఫతేహి నడక, నడత, సొగసు ప్రతిదీ ఒక కవ్వింత తుళ్లింత. అందుకే ఈ బ్యూటీ కెరీర్ ప్రారంభించి దశాబ్దం గడిచినా ఇప్పటికీ ఇండస్ట్రీలో తన హవాను కొనసాగిస్తూనే ఉంది. నోరా కెరీర్ ఆరంభమే ఎన్నో క్లాసిక్స్ అనదగ్గ ప్రత్యేక గీతాల్లో నర్తించింది. డ్యాన్సర్ గా తనను తాను ప్రూవ్ చేయడమే గాక, దేశంలోని ఔత్సాహిక కొరియోగ్రాఫర్స్, డ్యాన్స్ స్టూడెంట్స్ కి రోల్ మోడల్ గా మారింది. ప్రత్యేక గీతాలు దిల్ బర్, సాకి సాకి వంటి పాటలలో అద్భుత నర్తకిగా ప్రజల గుండెల్లో నిలిచింది. నోరా అసాధారణ మూవ్స్, కాస్ట్యూమ్స్ ఎంపికలు, కొరియోగ్రఫీ నైపుణ్యం, ప్రయోగాత్మక ఆలోచనలు.. ప్రతిదీ తనను ప్రత్యేకత ఉన్న సెలబ్రిటీగా నిలబెట్టాయి. నోరా తాజాగా టిసిరీస్ ఆల్బమ్ లో నర్తించింది. ఓ మామా తెతెమాఅంటూ సాగే ఈ ఆల్బమ్ లో అంతర్జాతీయ గాయకుడు రేవన్నీ పెర్ఫామ్ చేయడం ఉత్కంఠను కలిగించింది. ఆసక్తికరంగా నోరా ఫతేహి ఈ పాటతో గాయనిగా, రచయితగాను సత్తా చాటారు. రేవన్నీ- శ్రేయా ఘోషల్ సహా నోరా ఫతేహి స్వయంగా ఈ పాటను ఆలపించారు. అంతర్జాతీయ గాయనీగాయకులతో ఇలాంటి పాటలు ఆర్టిస్టులకు క్రేజ్ ని పెంచుతాయనడంలో సందేహం లేదు. గ్లోబల్ వేదికపై నోరా లాంటి ప్రతిభావనులకు మరిన్ని అవకాశాలు పెరగడానికి ఇవి సహకరిస్తాయి. హరీశ్ శంకర్ రెస్పాన్స్ ఇదే అయితే ఓ మామా తెతెమా..లో అంతటి ప్రత్యేకత ఏం ఉంది? అంటే ఇది కూడా ఓ రెగ్యులర్ పాట. ఇందులో నోరా ఫతేహి తన సిగ్నేచర్ డ్యాన్స్ స్టైల్, స్టెప్పులతో అలరించింది. ఇది పక్కా లోకల్ అన్నట్టుగానే ఉంది కానీ దీనికి అనవసరమైన టెక్నికల్ హంగామా ఏదీ కనిపించలేదు. ఈ ట్రాక్‌కు గాయని కం గీత రచయితగాను నోరా పని చేసింది. ఆల్బమ్‌లో నోరా ఫతేహి రెగ్యులర్ స్టైల్ అయినా అద్భుతమైన కాస్ట్యూమ్స్ లో ఎనర్జిటిక్ స్టెప్పులతో ఆకర్షించింది. గిరిజన వేషధారణ స్టైలింగ్, ఆఫ్రో-బొంగో లయతో బోల్డ్ తెతెమా వర్ణరంజితంగా కనిపిస్తుంది. ఇందులో రేవానీ ఆఫ్రో-బొంగో శైలితో ట్రాక్ లో ప్రత్యేకంగా కనిపించారు. శ్రేయ ఘోషల్ అందమైన శ్రావ్యమైన గాత్రం ప్రధాన ఆకర్షణగా మారింది. నోరా-రేవానీ-శ్రేయా ఘోషల్ త్రయం ఈ పాట కోసం పూర్తి ఎఫర్ట్ పెట్టి పని చేసారు. ఈ పాటను నోరా ఫతేహి, రేవానీ, విశాల్ మిశ్రా , ది ప్లగ్జ్ యూరప్ రాశారు. హిందీ, ఇంగ్లీష్, స్వాహిలి భాషల క్రాస్ కల్చర్ తో పాటను సమకూర్చడం ఆసక్తిని కలిగిస్తోంది.

# ఆనాటి రొమాంటిక్ సీన్స్‌పై తమన్నా ఏమన్నదంటే..!



మిల్కీ బ్యూటీ తమన్నా కెరీర్ ఆరంభం నుంచి స్కిన్ షో చేస్తూ, ఒక మోస్తరు రొమాంటిక్ సీన్స్ చేస్తూ వచ్చింది. చాలా సినిమాల్లో ముద్దు సీన్లు అవసరం ఉన్నా కూడా సున్నితంగా నో చెప్పింది. అలాంటి తమన్నా తన 'జీ కర్దా' వెబ్ సిరీస్‌లో మాత్రం శృతి మించింది. హద్దులు చెరిపేస్తూ తమన్నా అందులో చేసిన సీన్స్ ఆ సమయంలో చర్చనీయాంశం అయ్యాయి. తమన్నా కెరీర్ చివరి దశకు వచ్చింది కనుక, ఇకపై ఆమె ఇండస్ట్రీలో పెద్ద స్టార్స్‌తో సినిమాలు చేసే అవకాశాలు దక్కించుకోవడం సాధ్యం కాదు కనుక ఇలాంటి పాత్రలు, ఇలాంటి సీన్స్ చేస్తుంది అంటూ చాలా మంది చాలా రకాలుగా కామెంట్స్ చేశారు. ముఖ్యంగా అందులోని బోల్డ్ సీన్స్ ను చూసి చాలా మంది షాక్ అయ్యారు. తమన్నా ఇన్నాళ్ల కెరీర్ లో ఇలాంటివి ఎప్పుడూ చేయలేదు అంటూ కొందరు ఆమెను విమర్శించారు. బోల్డ్ సీన్స్‌లో తమన్నా ఇన్నాళ్లుగా ఆమె కాపాడుకుంటూ వచ్చిన ఒక మంచి ఇమేజ్‌ను ఈ ఒక్క వెబ్ సిరీస్‌తో తమన్నా ఎందుకు పోగొట్టుకోవాల్సి వచ్చిందని చాలా మంది ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తమన్నా చేసిన ఆ బోల్డ్ సీన్స్ విషయంలో కొందరి అభిప్రాయం వేరుగా ఉంది. సినిమా లేదా సిరీస్ ఏదైనా ఖచ్చితంగా ప్రేక్షకులను అలరించడం కోసం, తాము చెప్పాలి అనుకున్న కథను సరిగ్గా చెప్పడం కోసం కొన్ని సార్లు బోల్డ్ సీన్స్ ఇతర సీన్స్ ఉంటాయి. కనుక తమన్నా ఆ సీన్స్‌లో నటించడంలో తప్పు లేదని అన్నారు. అయితే ఇన్నాళ్లు ఆ వెబ్ సిరీస్, బోల్డ్ సన్నివేశాలపై స్పందించేందుకు పెద్దగా ఆసక్తి కనబర్చని మిల్కీ బ్యూటీ తమన్నా ఎట్టకేలకు స్పందించింది. తాను చేసిన పనిని కొందరు విమర్శించినా తాను మాత్రం పట్టించుకోలేదు అంది. . ఏం జరిగింది? జీ కర్దా వెబ్ సిరీస్ వివాదంపై స్పందన జీ కర్దా వెబ్ సిరీస్ 2023 లో అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ చేయబడింది. ఆ వెబ్ సిరీస్‌కి పెద్దగా హిట్ టాక్ రాలేదు. కానీ తమన్నా యొక్క బోల్డ్ సీన్స్, కొన్ని ఇతర సన్నివేశాల కారణంగా ఎక్కువ మంది చూసిన వెబ్ సిరీస్‌గా నిలిచింది. జీ కర్దా లో తాను చేసిన బోల్డ్ సీన్స్ గురించి తమన్నా స్పందించింది. ఆమె తాజా చిట్ చాట్‌లో మాట్లాడుతూ... జీ కర్దా లో వచ్చే ఆ సీన్స్ అన్నీ కూడా కథానుసారంగా వస్తూ ఉంటాయి. కొన్ని సీన్స్ యాక్షన్ బ్యాక్ డ్రాప్‌లో వస్తే, కొన్ని డాన్స్ చేస్తున్న సమయంలో వస్తాయి. కనుక అవి ప్రత్యేకంగా బోల్డ్ సీన్స్ అనడానికి ఏమీ లేదు అన్నట్లుగా తమన్నా చెప్పుకొచ్చింది. అంటే కావాలని అవి పెట్టినవి కావు అని, ఆ సీన్స్ యాక్షన్ సన్నివేశాల్లో లేదా పాటల్లో మాత్రమే వచ్చింది అన్నట్లుగా చెప్పుకొచ్చింది. ఐటెం సాంగ్స్ లో తమన్నా తమన్నా ఈ మధ్య కాలంలో ఎక్కువగా సినిమాల్లో కనిపించడం లేదు. హీరోయిన్‌గా కంటే ఐటెం సాంగ్స్ కోసం తమన్నాను ఎక్కువగా సంప్రదించడం విశేషం. ఆమె ఐటెం సాంగ్స్ చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకుంటున్నాయి.

# స్టార్ కపుల్స్ విడిపోయినా పిల్లలు ఎక్కడంటే?



హృతిక్ రోషన్-సుస్సానే ఖాన్ దంపతులు విడాకులతో వేరైన సంగతి తెలిసిందే. ఇప్పటికే వేరై తొమ్మి దేళ్లు గడుస్తోంది. ప్రస్తుతం హృతిక్-సుస్సానే ఖాన్ ఎవరి వ్యక్తిగత జీవితంలో వారు బిజీగా ఉన్నారు. మరి పిల్లల బాధ్యత ఎవరు తీసుకున్నారు? అంటే పిల్లలిద్దరు హ్రేహాన్, హృదాన్ తల్లి వద్దనే ఉన్నట్లు వెలు గులోకి వచ్చింది. ఈ విషయాన్ని హృతిక్ రోషన్ తాజాగా రివీల్ చేసారు. సమయం దొరికినప్పుడు పిల్లల వద్దకు వెళ్లి తండ్రి ప్రేమను పంచుతున్నట్లు తెలిపారు. షూటింగ్ ల తో బిజీగా ఉండటం వల్ల ఈ మధ్య కాలంలో వెళ్లలేదని వార్ 2 రిలీజ్ అనంతరం పిల్లలతోనే ఎక్కువ సమయం గడపాలను కుంటున్నట్లు తెలిపారు. - కూలీ - వార్ 2: ఏపీలో టిక్కెట్ రేట్లు ఎంత పెరగొచ్చు? పెద్ద అబ్బాయి అమెరికాలోని ఓ ప్రఖ్యాత మ్యూజిక్ కాలేజీలో చదువుతున్నాడుట. చిన్నోడు మంచి ఆర్టిస్ట్ అట. పెయింటింగ్స్ వేయడంలో మంచి ప్రావీణ్యం ఉందన్నారు. ప్రస్తుతం పిల్లలు ఇద్దరు చదువుపైనే శ్రద్ధ పెట్టినట్లు తెలిపారు. చదువు అనంతరం వాళ్లు ఇష్టపడిన రంగంలోకి వెళ్లే పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు హృతిక్ పేర్కొన్నారు. తల్లిదండ్రులుగా పిల్లలకు కావాల్సినంత స్వేచ్ఛ కల్పించామని...తమకున్న ఫ్యాష న్ ని పిల్లలపై రుద్దడం కరెక్ట్ కాదని చదువు పూర్తయిన తర్వాత ఇష్టమైన రంగాలను ఎంచుకునే అవకాశం ఉందన్నారు. తాను సినిమాల్లోకి కూడా అలా వచ్చినట్లే హృతిక్ గుర్తు చేసుకున్నారు. పేరున్న కుటుంబంలో పుట్టినా చిన్నతనంలో తాను కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఓ దశలో ఇంటి అద్దె కూడా కట్టలేని పరిస్థితుల్లో ఉండేవాళ్లమన్నారు. నాన్న సినిమాల్లో కుదురుకున్నాకే ఆర్ధికంగా కుటుంబం మెరుగైన పరిస్థి తుల్లోకి వచ్చిందన్నారుకహెూనా ప్యార్ హైకోసం ఇంటిని కూడా తాకట్టు పెట్టినట్లు తెలిపారు. నటిం చాలనే ఆసక్తితో సినిమాల్లోకి రావడం ఇప్పుడు దర్శకత్వం చేయాలనే ఆలోచన అన్నీ తన స్వీయా నిర్ణయాలే అన్నారు. ఉస్తాద్ తర్వాత రవితేజతో సినిమా.. హరీశ్ శంకర్ రెస్పాన్స్ ఇదే క్రిష్ 4 చిత్రాన్ని తానే స్వయంగా డైరెక్ట్ చేయాలని భావిస్తున్నారుట. ఇప్పటికే తండ్రి వద్ద కొన్ని సినిమా లకు అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేసానన్నారు. అదే అనుభవంతో క్రిష్ 4 తో కెప్టెన్ కుర్చీ ఎక్కే ఆలోచన రివీల్ చేసారు.

# మహేష్ రూల్ బ్రేక్ చేసి పాన్ వరల్డ్‌పై గురి?



సూపర్ స్టార్ మహేష్ కెరీర్ ఎంపికలపై ఎప్పుడూ అభిమానులు క్యూరియస్ గా ఉంటారు. ఆయన రీమేక్ లలో నటించరు... పాన్ ఇండియాలో వెలిగిపోవాలని కలలు కనరు. ముఖ్యంగా హిందీ మార్కెట్లో సత్తా చాటాలనే ఆలోచన ఆయన ఇంతకాలం చేయకపోవడం ఆశ్చర్యకరం. ఓవైపు అగ్ర హీరోల్లో ప్రభాస్, ఎన్టీఆర్, చరణ్ లాంటి స్టార్లు పాన్ ఇండియాలో దూసుకెళు తున్నారు. మరోవైపు టూటైర్ లో నాని, నిఖిల్, నాగచైతన్య, అడివి శేష్ వంటి స్టార్లు అగ్రహీరోలను అనుకరిస్తున్నారు. వీరంతా చేస్తున్న ప్రయత్నాలను మహేష్ ఎప్పుడూ చేయలేదు. తన సినిమాలు పాన్ ఇండియా మార్కెట్ ని ఢీకొట్టాలని 500 కోట్లు, 1000 కోట్లు వసూలు చేయాలని కూడా అతడు భావించినట్టు అనిపించదు. బాలీవుడ్ లాంటి విస్తారమైన మార్కెట్ ఉన్న చోట నటించాలని కూడా ఆయన ఏనాడూ ప్రయత్నించలేదు. పైగా హిందీ పరిశ్రమ తనను భరించలేదని సూటిగా వ్యాఖ్యానించి దుమారం రేపాడు. మూడు దశాబ్దాల కెరీర్ లో మహేష్ పూర్తిగా తనను ఆదరించిన అభిమానులు, తెలుగు ప్రేక్షకులను మాత్రమే అలరిస్తే సరిపోతుందని భావించాడు. దానికి తగ్గట్టే స్థానికంగా ఒరిజినల్ కథలు రాసుకునే దర్శకులకు మాత్రమే అవకాశాల్ని కల్పించాడు. కె.రాఘవేంద్రరావు, త్రివిక్రమ్, పూరి జగన్నాథ్, శ్రీనువైట్ల, సుకుమార్, అనీల్ రావిపూడి .. ఇలా వెర్సటైలిటీ ఉన్న దర్శకులతో అతడు ప్రయత్నించాడు. జయంత్ సి ఫరాన్జీతో టక్కరి దొంగ తన కెరీర్ లోనే పూర్తి ప్రయోగాత్మక చిత్రం. అయితే ఎంతమంది పెద్ద దర్శకులతో పని చేసినా కానీ మహేష్ ఇన్నేళ్ల కెరీర్‌లో దర్శకధీరుడు రాజమౌళితో పని చేయకపోవడం ఎప్పటికీ ఒక లోటు. కానీ దానికి సమయం ఇప్పటికి వచ్చింది. 2025-26 సీజన్ మోస్ట్ అవైటెడ్ మూవీలో మహేష్ ప్రస్తుతం నటిస్తున్నాడు. రాజమౌళితో తన మొదటి సినిమా భారీ అంచనాల నడుమ తెరకెక్కుతోంది. దీని కోసం మహేష్ మేకోవర్ చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతోంది. అతడు ఈ భారీ ఫారెస్ట్ అడ్వెంచర్ కోసం చాలా హార్డ్ వర్క్ చేస్తున్నాడు. అయితే తన కెరీర్ లో మొదటిసారి యాధృచ్ఛికంగానే అతడు ఒక పాన్ ఇండియా డైరెక్టర్ తో పని చేస్తున్నాడు. పర్యవసానంగా ఇప్పుడు అతడికి హిందీలో భారీ మార్కెట్ ఏర్పడనుంది. ఇది ఒక రకంగా బాలీవుడ్ లో డెబ్యూ లాంటిది. మరోవైపు పరిమితంగానే ఉన్న ఇరుగు పొరుగు దక్షిణాది మార్కెట్లలోను తన స్థాయిని పెంచుకోవడానికి తాజా చిత్రం సహకరిస్తుంది. ఎస్.ఎస్.ఎం.బి 29 చిత్రాన్ని రాజమౌళి బృందాలు అంతర్జాతీయంగా మార్కెటింగ్ చేయాలనే ఎత్తుగడను అనుసరిస్తున్నట్టు కథనాలొస్తున్నాయి. అందుకే రాజమౌళితో సినిమా పూర్తయిన తర్వాత మహేష్ కేవలం లోకల్ సినిమాలో మాత్రమే నటిస్తాను! అంటే కుదరదు. ఇకపై అతడు నటించే ప్రతి సినిమా పాన్ ఇండియా లేదా పాన్ వరల్డ్ మార్కెట్ ని దృష్టిలో పెట్టుకుని చేయాల్సి ఉంటుంది. అందువల్ల అతడు పాత రూల్స్ ని పక్కన పెట్టి పెద్ద ప్రణాళికలతో దూసుకెళ్లాల్సి ఉంటుంది. ఎప్పుడొచ్చామన్నది కాదు అన్నయ్యా.. బుల్లెట్ దిగిందా లేదా? పాన్ ఇండియా (వరల్డ్) మార్కెట్లో ఆలస్యంగా ప్రవేశించినా కానీ మహేష్ ఇతరులను పక్కకు నెట్టి ముందుకు దూసుకెళ్లాల్సిన తరుణం రానే వచ్చింది.

# రిలీజ్‌కు ముందే 2 సార్లు.. వార్-2 మేకర్స్ ఎందుకిలా?




బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్, టాలీవుడ్ ప్రముఖ కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ వార్-2. స్పై యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందుతున్న ఆ సినిమాతోనే తారక్.. బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తున్నారు. స్పై యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఆ చిత్రంలో హృతిక్ ను ఢీకొట్టే పాత్రలో కనిపించనున్నారు. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ లో భాగంగా రూపుదిద్దుకుంటున్న వార్-2 మూవీని ప్రముఖ దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్నారు. ఆదిత్య చోప్రా భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకున్న ఆ సినిమా.. ఆగస్టు 14వ తేదీన గ్రాండ్ గా విడుదల కానుంది. తెలుగు, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఇప్పుడు ఆ సినిమా ట్రిమ్మింగ్స్ కోసం సోషల్ మీడియాతో సినీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. తప్పనిసరి పరిస్థితుల మధ్య సెన్సార్ల మీద సెన్సార్లు చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. అసలు వార్-2 మేకర్స్ ఎందుకు అలా చేస్తున్నారోనని డిస్కస్ చేసుకుంటున్నారు. ఇంతకీ ఏం జరుగుతుందోనని అంటున్నారు. నిజానికి ఆ సినిమా రన్ టైమ్ ను 182 నిమిషాల 49 సెకన్లుగా మేకర్స్ లాక్ చేసినట్లు తెలిసింది. సెన్సార్ కూడా పూర్తి చేశారు. కానీ ఆ తర్వాత ఎందుకో తొలిసారి ట్రిమ్ చేశారు. దాదాపు తొమ్మిది నిమిషాల ఫుటేజ్ ను తొలగించారని సమాచారం. అనంతరం మరోసారి సెన్సార్ బోర్డు అధికారులకు సమర్పించారు.అప్పుడు మూవీ రన్ టైమ్ 173 నిమిషాల 24 సెకన్లుగా ఫిక్స్ అయింది. సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్ అందించింది. దీంతో అంతా ఓకే అయిపోయిందని అనుకున్నారు. కానీ ఇప్పుడు మరోసారి ట్రిమ్ చేసినట్లు తెలుస్తోంది. రెండు నిమిషాల సీన్స్ ను తొలగించినట్లు సమాచారం.

# బాలీవుడ్‌లో నలుపు హీరోయిన్ల పై వివక్ష.. ప్రియమణి మరో బాంబ్



దక్షిణాదిలో తన కంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించు కున్న నటి ప్రియమణి, తాజాగా బాలీవుడ్‌లో ఇంకా కొనసాగుతున్న 'రంగు పక్షపాతం' (కలర్ బైయాస్)పై ధైర్యంగా గళమెత్తారు. తన సుదీర్ఘ సినీ ప్రయాణంలో ఎదురైన చేదు అనుభవాలను ఆమె తాజాగా ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆమె వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. చర్మ రంగు, ప్రాంతం పేరుతో వివక్ష ప్రియమణి తన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, "కొంతమంది దర్శకులు నన్ను చూసి 'సౌత్ ఇండియన్ క్యారెక్టర్ ఉంది కాబట్టి మిమ్మల్ని తీసుకున్నాం' అని చెప్పారు. అది విన్నప్పుడు చాలా బాధ అనిపించింది. నటనకు, ప్రతిభకు చర్మ రంగుతో, ప్రాంతంతో సంబంధం లేదు" అని అన్నారు.ఆమె ఇంకా మాట్లాడుతూ "మేము నిజంగానే దక్షిణాది వాళ్లం, కానీ అన్ని భాషలు అనర్గళంగా మాట్లాడగలం. ఉత్తరాది నటీమణుల మాదిరిగా తెల్లగా ఉండకపోవచ్చు, కానీ అందంగా ఉంటామని ధైర్యంగా చెప్పగలం. చర్మ రంగు ముఖ్యం కాదు, ప్రతిభే ప్రధానం. కానీ దురదృష్టవశాత్తు, బాలీవుడ్‌లో ఇప్పటికీ పాత్రలు ఇస్తూ నటీనటుల చర్మ రంగు, ప్రాంతం వంటి విషయాలను పరిగణలోకి తీసుకుంటున్నారు" అని స్పష్టం చేశారు. ప్రతిభకు ప్రాధాన్యత కరువు నటుడి ప్రతిభకు ప్రాధాన్యత ఇవ్వకుండా, కేవలం వారి రూపం, చర్మ రంగు ఆధారంగా అవకాశాలు ఇవ్వడం సరైంది కాదనే అభిప్రాయాన్ని ప్రియమణి బలంగా వ్యక్తం చేశారు. ఆమె వ్యాఖ్యలు చాలా మందికి ఆమోదయోగ్యంగా అనిపించాయి, ఎందుకంటే చాలా కాలంగా ఈ సమస్య సినీ పరిశ్రమలో చర్చనీయాంశంగా ఉంది. 'జవాన్', 'మైదాన్' వంటి పెద్ద హిందీ సినిమాల్లో కీలక పాత్రలు పోషించిన ప్రియమణి, ఆమె వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో భారీ మద్దతు లభించింది.

# ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత రోహిత్, కోహ్లీ మరో షాకింగ్ డెసిషన్..?



**న్యూఢిల్లీ-నవభూమి:** టీమిండియా స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ రోహిత్ శర్మ మరో షాకింగ్ డెసిషన్ తీసుకోబోతున్నారా? ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత తమ నిర్ణయాన్ని వెల్లడించనున్నారా? అవుననే అంటున్నాయి బీసీసీఐ వర్గాలు. గతేడాది టీ-20 ప్రపంచకప్ తర్వాత ఇద్దరూ ఒకేసారి అంతర్జాతీయ టీ-20లకు వీడ్కోలు పలికారు. ఇక, ఈ ఏడాది ఐపీఎల్ తర్వాత ఇద్దరూ ఒకేసారి టెస్ట్ ఫార్మాట్ నుంచి వైదొలిగారు. ప్రస్తుతం వీరిద్దరూ వన్డేల్లో మాత్రం టీమిండియాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.వైట్ బాల్ క్రికెట్‌లో గొప్ప ఆటగాళ్లుగా పేరు తెచ్చుకున్న కోహ్లీ, రోహిత్ త్వరలోనే వన్డే క్రికెట్ నుంచి కూడా వైదొలగబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ ఏడాది అక్టోబర్‌లో ఆస్ట్రేలియాలో టీమిండియా వన్డే సిరీస్ ఆడబోతోంది. ఆ సిరీస్ తర్వాత రోహిత్, కోహ్లీ ఒకేసారి వన్డేలకు కూడా రిటైర్మెంట్ ప్రకటించవచ్చని తెలుస్తోంది. నిజానికి వీరిద్దరూ 2027 వన్డే ప్రపంచకప్ వరకు కొనసాగాలని భావిస్తున్నట్టు ఆ మధ్య వార్తలు వచ్చాయి. అయితే ఆ ప్రపంచకప్ ఆడాలంటే బీసీసీఐ నిబంధనల ప్రకారం వీరిద్దరూ ఈ ఏడాది డిసెంబర్‌లో జరిగే దేశీయ వన్డే సిరీస్ అయిన విజయ్ హజారే ట్రోఫీ ఆడవలసి ఉంటుంది.ఈ నేపథ్యంలో విజయ్ హజారే ట్రోఫీ కీలకం కాబోతోంది. ఈ ట్రోఫీలో ఆడితేనే రోహిత్, కోహ్లీ పేర్లను ప్రపంచకప్ కోసం పరిశీలిస్తారు. ఆ ట్రోఫీలో మెరుగ్గా రాణించిన యువ ఆటగాళ్ల వైపే సెలెక్టర్లు మొగ్గుచూపుతారనడంలో సందేహం లేదు. ఈ నేపథ్యంలో యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వాలనే ఉద్దేశంతో వీరిద్దరూ ఆస్ట్రేలియాలోనే తమ రిటైర్మెంట్ ప్రకటిస్తారని ఊహాగానాలు వినబడుతున్నాయి.

# ఖరీదైన కారు కొన్న రోహిత్ శర్మ.. ధర ఎంతో తెలిస్తే షాకవ్వాల్సిందే..



**న్యూఢిల్లీ-నవభూమి:** టీమిండియా వన్డే కెప్టెన్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ తాజాగా ఓ లగ్జరీ కారును కొనుగోలు చేశాడు. దాదాపు రెండు నెలలుగా క్రికెట్‌కు దూరంగా ఉన్న రోహిత్ ప్రస్తుతం కుటుంబంతో కలిసి వ్యక్తిగత జీవితాన్ని ఆస్వాదిస్తున్నాడు. కుటుంబంతో కలిసి యూరప్ ట్రిప్‌నకు వెళ్లి తాజాగా స్వదేశానికి తిరిగి వచ్చాడు. తాజాగా ఓ విలాసవంతమైన కారును కొనుగోలు చేశాడు. ఆ కారు తాజాగా ముంబైలోని రోహిత్ ఇంటికి డెలివరీ అయింది. ఆ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గామారింది.ప్రముఖ ఇటాలియన్ కార్ల తయారీ సంస్థ లంబోర్గిని నుంచి ఒక సూపర్ కారును రోహిత్ కొనుగోలు చేశాడు. ఆరెంజ్ కలర్ లంబోర్గిని ఉరుస్ ఎస్ఈకారును కొనుగోలు చేశాడు. భారతదేశంలో ఈ కారు ఎక్స్-షోరూమ్ ధర రూ.4.57 కోట్లు. ముంబైలో దీని ఆన్-రోడ్ ధర దాదాపు రూ.5.25 కోట్లు. అలాగే ఈ కారుకు ఉన్న నెంబర్ ప్లేట్ విషయంలో కూడా రోహిత్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాడు. తన కొత్త కారుకు రోహిత్ 3015 నెంబర్ తీసుకున్నాడు. ఆ నెంబర్‌కు ఓ ప్రత్యేకత ఉంది.

# భారత్ ఆతిథ్యం



**భువనేశ్వర్-నవభూమి:** భారత్ తొలిసారి ఆతిథ్యమిస్తున్న వరల్డ్ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్ బ్రాంజ్ లెవెల్ ఈవెంట్‌కు ఇక్కడి కళింగ స్టేడియం గ్రాండ్‌గా ముస్తాబైంది. ఆదివారం జరిగే ఈ పోటీల్లో ఆతిథ్య భారత్ సహా 15 దేశాల నుంచి 150 మందికిపైగా అథ్లెట్లు బరిలోకి దిగుతున్నారు. త్వరలో జరిగే టోక్యో ప్రపంచ చాంపియన్‌షిపనకు అర్హతే లక్ష్యంగా అనేకమంది అథ్లెట్లు టోర్నీలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. స్టార్ జావెలిన్ త్రోయర్, ఒలింపిక్ మాజీ విజేత నీరజ్ చోప్రాతో పాటు తెలుగమ్మాయి, స్ప్రింటర్ జ్యోతి యర్రాజీ, స్టీపుల్ చేజర్ అవినాశ్ సబ్లేలాంటి స్టార్లు గైర్హాజరవుతున్నా.. మిగతా టాప్ అథ్లెట్లు అన్నూ రాణి, మురళీ శ్రీశంకర్ భారత్ నుంచి ఫేవరెట్లుగా పోటీపడుతున్నారు. మహిళల జావెలిన్ త్రోయర్ అన్నూ రాణి ఈనెల ఆరంభంలో పోలెండ్ మీట్‌లో విజేతగా నిలిచి జోరు మీదున్నది. ఇక, శ్రీశంకర్ ఇటీవల వరుసగా మూడు అంతర్జాతీయ టైటిళ్లు నెగ్గి పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉన్నాడు. 200 మీటర్లలో జాతీయ రికార్డు గ్రహీత అనిమేశ్ కుజుర్, లాంగ్ జంప్‌లో షైలీ సింగ్, అన్సీ షోజన్, పురుషుల జావెలిన్ త్రోలో సచిన్ యాదవ్, 800 మీటర్లలో మహ్మద్ అఫ్జల్ సత్తా చాటేందుకు సిద్ధంగా ఉన్నారు. పురుషులు, మహిళల విభాగాల్లో 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, జావెలిన్ త్రో, 4.400 మీటర్ల రిలే మిక్స్‌డ్ ఈవెంట్లలో పోటీలుంటాయి.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**